ninadam.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
7.10.2025
సంపుటి : 22
సంచిక : 17
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధరలు



24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420

కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలకు చేరిక

2

## వైద్యశాస్త్రంలో విశేష కృషి

ముగ్గురికి నోబెల్ బహుమతి ప్రకటన



న్యూఢిల్లీ, (నినాదం) : వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకుగాను మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీలకు ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది. స్వీడన్‌లోని స్టాక్‌హోంలో నోబెల్ బృందం ఈ ప్రకటన చేసింది. మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్ అమెరికాకు 2వ పేజిలో..

## మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ
# జస్టిస్ గోపాలగౌడ

- వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం
- ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం
- చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్

*సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు.*





బెంగళూరు, (నినాదం): పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... 2వ పేజిలో..

## కురుపాం ఘటన
# ప్రభుత్వం నిర్లక్ష్యమే

- కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి
- ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి
- పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్



విజయవాడ, (నినాదం): కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో 2వ పేజిలో..

## ముంబై పర్యటనలో
# మంత్రి లోకేశ్

- టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో భేటీ
- టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ ఆహ్వానం
- మరిన్ని పెట్టుబడులు పెట్టాలని వినతి



మిగతా 2వ పేజిలో..

## నేను దేవుడునని చెప్పినా
# అమ్మ నమ్మలేదు

అందుకే అమ్మను దేవుడి వద్దకు పంపించా

ప్రొద్దుటూరు హత్యపై పోలీసుల విచారణలో వెల్లడి

పోస్టుమార్టమ్ అనంతరం తల్లి అంత్యక్రియలు పూర్తి



కడప, (నినాదం): మానసిక స్థితి సరిగా లేని కొడుకు చేతిలో కన్నతల్లిని దారుణ హత్య చేసిన ఘటన ప్రొద్దుటూరులో కలకలం రేపింది. ప్రొద్దుటూరు శ్రీరామ్ నగర్ కు చెందిన లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి దంపతులకు యశ్వంత్ కుమార్ రెడ్డి ఒక్కడే కుమారుడు. 2వ పేజిలో..

## జగన్ హయాంలో కల్తీమద్యంతో
# ప్రాణాలు హరీ

జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం ఘటన మరిచారా

కెజిహెచ్‌లో గిరిజన విద్యార్థులకు హోంమంత్రి పరామర్శ



2

## వర్షాల వల్లనే టమోటా
# ధరలపై ప్రభావం

రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్న



మిగతా 2వ పేజిలో..

# మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది ఓటర్లు
- 3.92 కోట్ల పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం



మిగతా 2వ పేజిలో..

## కడప జిల్లాలో
# భారీ వర్షం

మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు

పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన



2

## సుప్రీంకోర్టులో తెలంగాణ
# ప్రభుత్వానికి ఊరట

- బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం
- సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ



న్యూఢిల్లీ, (నినాదం) : సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే 2వ పేజిలో..

## పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు

స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులే

ఆ కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు

స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలోచంద్రబాబు




2

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు
# కటింగ్ మాస్టర్

రిబ్బన్ కట్ చేయడం లేదంటే...పథకాలు కట్ చేయడం

మల్లన్న సాగర్ నుంచి నీళ్లు ఎలా తరలిస్తారు

సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



2

## సుప్రీం కోర్టు తీర్పు
# శుభ పరిణామం

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం
- ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం



2

## 42శాతం రిజర్వేషన్లకు ధోకా లేదు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



బీసీ రిజర్వేషన్ల పిటిషన్‌కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు.

2వ పేజిలో..

## కార్యరూపం దాల్చేలా
# పోలవరం పనుల నిర్వహణ

- రూ. 900 కోట్లతో నిర్వాసితులకు పునరావాసం
- వచ్చే మే నెల చివర వరకు 28,946 మందికి లబ్ధి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో మంత్రి నిమ్మల చర్చలు



2

## మోగిన బీహార్ ఎన్నికల నగారా

న్యూఢిల్లీ, (నినాదం) :బీహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహిస్తారు. నవంబర్ 6, నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్ట నున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ఈ మేరకు షెడ్యూల్ ఖరారు చేసింది. పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ సోమవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బీహార్ లో మొత్తం 243 శాసనసభ స్థానాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. బీహార్లో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ పై జ్ఞానేశ్ కుమార్ స్పందించారు ఎస్ఐఆర్ ముసాయిదాను ఆగస్టు ఒకటిన విడుదల చేశాం. దానిని అన్ని రాజకీయ పార్టీలకు అందజేశాం. అభ్యంతరాలు ఉంటే వ్యక్తం చేసే అవకాశం ఇచ్చాం. తుది జాబితాను సెప్టెంబర్ 30న ప్రకటించాం. ఇప్పటికీ అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తాం అని తెలిపారు. ఈ ఎన్నికలను ప్రజలు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని జ్ఞానేశ్ చెప్పారు. 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామన్నారు. 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని, వారిలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. రద్దీ నిర్వహణ కోసం ఒక్కో బూత్లో 1200 మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వేసే ప్రక్రియను ఈ ఎన్నికలతోనే ప్రారంభిస్తున్నామని తెలిపారు. రెండు దశల్లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. నవంబర్ 22లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తామని సీఈసీ చెప్పింది.

## నేను దేవుడునని చెప్పినా అమ్మ నమ్మలేదు

ఒక్కడే కుమారుడు కావడంతో చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచుకున్న దంపతులు యశ్వంత్ కుమార్ ను బీటెక్ వరకు చదివించారు. బీటెక్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇంతవరకు యశ్వంత్ కుమార్ కు ఉద్యోగం రాలేదు. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా నాలుగు సంవత్సరాలుగా హైదరాబాద్లోనే ఒక్కడే రూమ్ లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు యశ్వంత్ కుమార్. యశ్వంత్ కుమార్ నెల ఖర్చులకు తల్లిదండ్రులు డబ్బు పంపించేవారు. అయితే, ఇటీవల యశ్వంత్ కుమార్ మానసిక స్థితిలో మార్పు గమనించిన తల్లిదండ్రులు యశ్వంత్ కుమార్ ను పలుమార్లు ఇంటికి రమ్మని పిలిచినా రాలేదు. కేవలం డబ్బులు పంపించమని మాత్రమే యశ్వంత్ కుమార్ తల్లిదండ్రులకు ఫోన్ చేసేవాడని పోలీస్ విచారణలో చెప్పినట్లు సమాచారం...తాజాగా ఆదివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఇంటికి చేరుకున్న యశ్వంత్ వచ్చిన వెంటనే తాను అడిగిన డబ్బు ఎందుకు పంపించలేదని, తాను ఒక దేవుడునని తాను అడిగినప్పుడు డబ్బు పంపించాలంటూ తల్లితో గొడవపడినట్లు సమాచారం. ఇంట్లోనే పక్క గదిలో స్నానం చేస్తున్న తండ్రి భాస్కర్ ఎందుకు గొడవ పడుతున్నావు అంటూ పక్క గదిలో నుండి బయటకు వస్తున్న క్రమంలో తండ్రిని లోపలికి నెట్టి బయట గడియ పెట్టేశాడు.. ఆ తర్వాత తల్లి లక్ష్మీదేవిని కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని వంట రూమ్ నుంచి ఈడ్చుకుంటూ బయట వరండాలో పడేసి తన గదిలోకి వెళ్లి యశ్వంత్ తలుపులు వేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఇంటి వద్దకు వచ్చి తలుపులు పగలగొట్టి యశ్వంత్ను అదుపులోకి తీసుకున్నారు.అయితే, తాను ఒక దేవుడిని.. ఈ విషయం తన తల్లికి చెప్తే నమ్మడం లేదని, అందుకే దేవుడు వద్దకే పంపించానని అంటూ యశ్వంత్ కుమార్ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. యశ్వంత్ మానసిక స్థితిపై పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్లో యశ్వంత్ పెరిగిన పరిస్థితులు.. గతంలో ఇతని మానసిక స్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. లక్ష్మీదేవి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పజెప్పడంతో సోమవారం ఉదయం లక్ష్మీదేవి మృతదేహానికి బంధువులు అంత్యక్రియలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హంతకుడైన కొడుకును తలకొరివి పెట్టడానికి పంపించాలంటూ పోలీసులను తండ్రి భాస్కర్ కోరారు.

### రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...

## కటింగ్ మాస్టర్

హైదరాబాద్, (నినాదం):రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు అని, కటింగ్ మాస్టర్ అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సీఎం తీరుపై ఎద్దేవా చేశారు. రేవంత్ జేబులో కత్తెర పెట్టుకొని మాజీ సీఎం కేసీఆర్ చేసిన పనులకు రిబ్బన్ కట్ చేస్తున్నాడని విమర్శించారు. రిబ్బన్ కత్తిరించడం లేదంటే కేసీఆర్ ఇచ్చిన పథకాలు కట్ చేయడమే రేవంత్ పని అని పేర్కొన్నారు. కాళేశ్వరం కూలిందని చెబుతున్న సీఎం రేవంత్.. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నాడని ప్రశ్నించారు. కేసీఆర్ చెమటోడ్చి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు సీఎం రేవంత్ నాన్న కట్టలేదని నీళ్లు ఎలా తీసుకువెళ్తున్నావ్? అని మండిపడ్డారు. తలకిందులుగా తపస్సు చేసినా ఇక సీఎం రేవంత్ మాటలను ఇక ప్రజలు నమ్మరు అని హరీష్ రావు అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు హరీష్ రావు సవాల్ విసిరారు. వడ్లకో నీతి, గోధుమలకో నీతా అని అడిగే దమ్ముందా? బీజేపీ ఎంపీలకు అని అడిగారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని.. బీజేపీది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ కాదు, పూర్ బక్వాస్ అని ఎద్దేవా చేశారు. బీజేపీ అంటే తెలంగాణను మోసం చేసిన పార్టీ అని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీ బలంగా ఉంటే కేంద్రం మెడలు వంచి పనులు చేసుకోవచ్చు. ఏపీలో టీడీపీ ఇప్పుడు అదే చేస్తుంది.

### జగన్ హయాంలో

## కల్తీమద్యంతో ప్రాణాలు హరీ

విశాఖపట్నం:జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని.... కానీ కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా..? అని ప్రశ్నించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. సోమవారం కేజీహెచ్లో చికిత్స పొందుతున్న మన్యం జిల్లా గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులను అనిత పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు హోంమంత్రి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. వైద్యుల నిపుణులతో ఒక కమిటీ వేశామని.. సమగ్రమైన విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సంధ్యారాణి ఆదివారం పరామర్శించారని తెలిపారు హోంమంత్రి అనిత.కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని వ్యాఖ్యానించారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టారని చెప్పుకొచ్చారు. ఎప్పటికప్పుడు అధికారులు కూడా అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పరిశీలిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# కార్యరూపం దాల్చేలా పోలవరం పనుల నిర్వహణ

న్యూఢిల్లీ:పడకేసిన పోలవరం పనులను కార్యరూపం దాల్చేలా పనిచేస్తున్నా మని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుఅన్నారు. 2026 మే నెల చివరి వరకు 28,946 మందికి రూ. 900 కోట్లతో పునరావాసం కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 2027 మార్చి వరకు పోలవరం నిర్వాసితులను పునరావాసం పూర్తి చేస్తామని తెలిపారు. తాజాగా ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్తో భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ డిజైన్స్ అనుమతులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. పోలవరం పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కేంద్రం పోలవరం నిర్మాణానికి ఇచ్చే ప్రతి రూపాయిను సద్వినియోగం చేస్తున్నామని తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి ప్రధాని చేతుల మీదుగా పోలవరాన్ని జాతికి అంకితం చేసేందుకు ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను ఆహ్వానించినట్లు చెప్పారు. బీహార్ ఎన్నికల తర్వాత ఆయన వస్తానని చెప్పారన్నారు. 7.2లక్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించే ప్రాజెక్టు పోలవరం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 25.03 లక్షల ఎకరాలకు స్థిరీకరణ అందించే ప్రాజెక్టు పోలవరం అన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ అందించే ప్రాజెక్టు పోలవరంను గత ప్రభుత్వం హయాంలో అనిశ్చితిలోకి నెట్టివేసింది. కూటమి ప్రభుత్వం లో పోలవరానికి అమితమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఏపి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ వల్ల పనులు తిరిగి వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఏపి సీఎం నిర్దేశిరచిన 2027 లక్ష్యానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో కూడా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. చిత్తశుద్ధి తో పనులు పూర్తి చేస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం 2019లో కూడా కొనసాగినట్లయితే ఇప్పటికే పోలవరం పనులు పూర్తయ్యేయి. గత ప్రభుత్వ హయాంలో 17 నెలల పాటు పోలవరం పనులు జరగలేదు. డయాఫ్రం వాల్ దెబ్బ తినడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణం. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేశారు. కేంద్రం హెచ్చరికలను పట్టించుకోకుండా జగన్ సర్కార్ పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో అడ్డుకుంది. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు గుర్తించాలి. 900 కోట్ల వ్యయంతో డయాఫ్రం వాల్ నిర్మాణం కొత్తగా చేపట్టాల్సిరావడానికి కారణం జగన్ సర్కార్ నిర్వాకం! గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని మంత్రి వ్యాఖ్యానించారు.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

**బెంగళూరు, (నినాదం):** ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్ను తట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి -సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.

# పారిశుధ్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు

**విజయవాడ:**స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్న చూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ ఏ విధంగా ఉండాలనే దానిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కమిటీ ఏర్పాటు చేశారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు, మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించారు.

# వర్షాల వల్లనే టమోటా ధరలపై ప్రభావం

**అమరావతి:** టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ.18, కనిష్ఠంగా రూ.9, మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్కు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామన్నారు. పత్తికొండ మార్కెట్లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాప్తాడు మార్కెట్లో నిన్న టమాటా ధరలు గరిష్ఠం రూ.18 కాగా.. కనిష్ఠం రూ.9గా ఉందన్నారు. 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్కు సరకు రాదన్నారు. దసరా సెలవుల దృష్ట్యా మరో 10 టన్నుల టమాటా అదనంగా చేరిందని తెలిపారు. రోడ్లపై రెండో గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు వర్షాల వల్ల ఎగుమతి తగ్గిందన్న ఆయన.. ఎడతెరిపిలేని వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని తెలిపారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్ను జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

**సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం**

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చున్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు.

**42శాతం రిజర్వేషన్లకు ఢోకా లేదు**

బీసీ రిజర్వేషన్ల పిటిషన్కు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల కాంగ్రెస్ నేతలు స్పందించారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందిస్తూ.. సుప్రీం తీర్పు శుభ పరిణామమన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తామని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసిందని తెలిపారు. 8వ తేదీన హైకోర్టులో కూడా ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తుందని ఆశిస్తున్నామన్నారు. బీసీలకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అన్ని వర్గాలు సహకరించాలని మహేష్ గౌడ్ కోరారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగాల మహేష్ అన్నారు. బీసీ బిడ్డలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇస్తే కొందరు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పెంపు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధిగా ఉందన్నారు. బీజేపీ బీఆర్ఎస్లు చేస్తున్న కుట్రలను బీసీలు అర్థం చేసుకోవాలని అన్నారు. బీసీ బిడ్డల నోటి దగ్గర ముద్దను లాక్కోవద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు కుల సంఘ నాయకుని ముద్ర వేసుకుని కోర్టుకు వెళ్తున్నారని తెలిపారు. బీసీల రిజర్వేషన్ల పెంపును అడ్డుకునే ఉత్సాహాన్ని బీసీలు గమనిస్తున్నారని మహేష్ పేర్కొన్నారు.

## తారా జువ్వలా దూసుకెళ్తున్న బంగారం ధరలు

**న్యూఢిల్లీ, (నినాదం) :** బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపు తున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.

## కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పు కొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

## కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

**కడప, (నినాదం):** మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గత వారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం ,జడ్జిగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## వైద్యశాస్త్రంలో విశేష కృషి

చెందినవారు కాగా సకగుచీ జపాన్కు చెందిన పరిశోధకుడు. వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగనుంది. శరీరంలో శక్తిమంతమైన రోగనిరోధక వ్యవస్థకు నియంత్రణ తప్పనిసరి. లేకపోతే.. సొంత అవయవాలపై దాడి చేసే అవకాశం ఉంది. దీన్ని నిరోధించే 'పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్'కు సంబంధించిన ఆవిష్కరణలకుగానూ ఈ ముగ్గురికి నోబెల్ లభించింది. రోగనిరోధక కణాలు సొంత శరీరంపై దాడి చేయకుండా అడ్డుకునే 'రెగ్యులేటరీ టీ సెల్స్'ను వీరు గుర్తించారు. రోగనిరోధక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, అందరికీ ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎందుకు రావో అర్థం చేసుకునేందుకు వారి ఆవిష్కరణలు దోహదపడతాయని నోబెల్ కమిటీ ఛైర్మన్ ఓలె కాంపే తెలిపారు.

## ముంబై పర్యటనలో మంత్రి లోకేశ్

**ముంబయి:** విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్శించే లక్ష్యంతో ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్యటించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతినిధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగుతోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, రూఫ్టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచేయాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్ఫ్రాస్టక్చర్ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు. శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోల్హాట్కర్, టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ..
# బిటి రోడ్డు పనులు పూర్తి చేయాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎల్ విస్టాస్ లో బిటి రోడ్డు పూర్తిగా పాడవటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. కాలనీవాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెలలో కాలనీవాసులు కలిసి సమస్యను కొలను హనుమంత రెడ్డికి వివరించారు. ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించిన కొలను హనుమంతరెడ్డి మున్సిపల్ ఫండ్స్ ద్వారా బిటి రోడ్డు నిర్మాణానికి కొరకు రూ.40 లక్షల రూపాయలు మంజూరు చేయించి సోమవారం పనులు ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు కృతజ్ఞతాపూర్వంగా కొలను హనుమంత రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , ఎక్స్ వార్డు మెంబర్ కాజాలి గోపాల్ ముదిరాజ్, ఎక్స్ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, జైహరి గోపాల్ రెడ్డి, అంజి ముదిరాజ్, నాగరాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్ధార్థ్ సంజీవ రెడ్డి కాలనీ అధ్యక్షులు అధ్యక్షులు భాగ్యరెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎలా ముందుకెళ్తాం?!

## పార్టీల్లో ఎన్నికలపై చర్చోపచర్చలు
## రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థుల ఎంపికకు సన్నాహాలు



**కోదాడ,(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల వేడి ఇప్పుడిప్పుడే రాజుకుంటోంది. రిజర్వేషన్లు ఖరారు కావడంతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపిక కోసం కసరత్తు మొదలైంది. ఇప్పటికే పలువురు ఆశావాహులు తమ పేర్లను పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీ ఎన్నికల గుర్తుతో ఎన్నికలు జరుగనుండగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. కోదాడ నియోజకవర్గంలో ఐదు జెడ్పీటీసీ, ఎంపీటీసీ పదవులు రిజర్వ్ కావడంతో బలమైన సామాజికవర్గ నేతల్లో అసంతృప్తి ఉన్నా రాజకీయ అధికారం చేజారకుండా తమకు అనుకూలమైన అభ్యర్థులకు టికెట్ దక్కేలా నాయకత్వం వద్ద పావులు కదుపుతున్నారు. ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ తో పాటు బీజేపీ కూడా పార్టీ అభ్యర్థులను నిలబెట్టేందుకు కసరత్తు చేస్తోంది. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తుండడంతో ఎన్నికలపై ఆసక్తి నెలకొంది.

**బీఆర్ఎస్ లోనూ హడావుడి**

ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అధికార కాంగ్రెస్ పార్టీలో లోసుగులను తమకు అనుకూలంగా మార్చుకునే లా పూర్తిగా, ప్రతిపక్షాలుగా సిద్ధం చేసుకుంటు న్నట్టు సమాచారం. ఈవిషయమై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీలోని ముఖ్య నేతలతో సమాలోచనలు చేస్తూ ఇప్పటికే ఐదు మండల ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. ప్రజల్లో ప్రభుత్వం వ్యతిరేకత ఉందని చెబుతూ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేయాలని దిశానిర్దేశం చేస్తున్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ దెబ్బతిన్న గ్రామాలు పోలింగ్ బూత్ వారీగా విశ్లేషించి.. పార్టీ కష్టకాలంలో నిలబడిన నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్తులో మం చి అవకాశాలు వస్తాయని చెబుతున్నారు.

**వేచి చూసే ధోరణిలో..**

ఓ పక్క వరుస సమావేశాలు నిర్వహిస్తున్నా ఎన్నిక లపై అధికార, ప్రతిపక్ష పార్టీల్లో కొందరు నేతలు వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారు. ఈనెల 8నరిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు ఉన్నందున ఆ తర్వాత నిర్ణయం తీసుకుందామని ఆలోచన చేస్తు న్నారు. ఎన్నికల్లో పోటీ ఖర్చుతో కూడుకున్న వ్యవ హారం కావడంతో ఆచితూచి వ్యవహరించకపోతే ఆర్థికంగా నష్టపోయే ప్రమాదమున్నది భావనలో ఉన్నందునే గ్రామాల్లో ఇంకా పూర్తిస్థాయి రాజకీయ సందడి మొదలుకాలేదని తెలుస్తోంది. పాత రిజర్వేషన్లపైనే హైకోర్టు మొగ్గు చూపితే మళ్లీ అభ్యర్థుల ఎంపిక మొదటికి వస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఏమైనా ఎన్నికలు మాత్రం జరుగుతాయని దీనికి పార్టీలు సిద్ధంగా ఉండాలని ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం

**అధికార పార్టీలో సందడి**

అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం గట్టి పోటీ నెలకొంది. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే గ్రామాలు, మండలాల వారీగా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీలతో పాటు సర్పంచ్ అభ్యర్థుల జాబితాపై ఆవగాహనకు వస్తున్నట్టు సమాచారం. ఇందుకు మొదట్లో ప్రభుత్వం ఉంటుందని.. మరిన్ని అవకాశాలు వస్తాయని చెబుతూ ఆశావహులకు హామీ ఇస్తున్నట్టు తెలిసింది. పార్టీ అభ్యర్థుల విజయావకాశాలపై కూలంకుషంగా చర్చించి అవగాహనకు వచ్చినట్లు సమాచారం. బీసీలకు రిజర్వ్ అయినా చోట్ల బీసీలలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వచ్చేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది.

# బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు..
# ‘పింక్ విక్టరీ రన్ 2025’

## కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహణ




**హైదరాబాద్, అక్టోబర్ 6(నినాదం):** రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు, ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతను తెలియజేయడానికి కేర్ హాస్పిటల్స్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్‌తో కలిసి నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్‌లో ‘పింక్ విక్టరీ రన్ 2025’ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య నిపుణులు, ఫిట్‌నెస్ ప్రియులు, రొమ్ము క్యాన్సర్ నుండి కోలుకున్న మహిళలు, అలాగే ఈ సందేశాన్ని మరింత ఉధృతానికి వచ్చిన వందలాది మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ అండ్ అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ గీతా నాగశ్రీ, జూబ్లీ హిల్స్ రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటేరియన్ రామ్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి రోటేరియన్ శ్రీనివాస్, నిమ్స్ కార్డియాలజీ హెడ్ డాక్టర్ అమరేశ్ రావు, కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నీలేష్ గుప్తా, సేవా ఫౌండేషన్ డాక్టర్ మమత త్రివేది మరియు రన్నర్, ఫిట్‌నెస్ కోచ్ జగన్ కలిసి ప్రారంభించారు. వీరు అందరూ పాల్గొనేవారిని ఉత్సాహపరుస్తూ, బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, నిరంతర స్క్రీనింగ్ చేయించుకోవడం మరియు ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాలను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ అండ్ అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ గీతా నాగశ్రీ మాట్లాడుతూ, “రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే చికిత్స చాలా సులభం అవుతుంది. మహిళలు అవగాహన పెంచుకోవడం, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం వలన అధునాతన దశలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. పింక్ విక్టరీ రన్ వంటి కార్యక్రమాలు ద్వారా మహిళల్లో అవగాహన పెంచి, వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించడమే మా ఉద్దేశ్యం” అని తెలిపారు. ఈ కార్యక్రమం బలం, ఆశ మరియు స్ఫూర్తికి ప్రతిబింబించింది. రొమ్ము క్యాన్సర్‌ను జయించిన అనేక మంది మహిళలు ఈ పరుగులో పాల్గొన్నారు. కోలుకున్న ప్రయాణంలో వారి ధైర్యం, దృఢ సంకల్పం అందరికీ ప్రేరణగా నిలిచింది. పింక్ విక్టరీ రన్ 2025 కార్యక్రమం ద్వారా కేర్ హాస్పిటల్స్, రోటరీ క్లబ్, సేవా ఫౌండేషన్ కలిసి మహిళల ఆరోగ్యం, క్యాన్సర్ అవగాహన, నివారణ ఆరోగ్య సంరక్షణపై తమ ఉమ్మడి నిబద్ధతను చూపించాయి.

# క్రైస్తవ సమస్యలపై ఎంపీ రఘురాం రెడ్డికి వినతి

## జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక నేతల భేటీ



**దమ్మపేట, అక్టోబర్ 6(నినాదం):** జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక ప్రతినిధులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పాంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. క్రైస్తవ సమాజం, సేవకులు మరియు విశ్వాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎంపీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యలపై పరిష్కారానికి కృషి చేయాలని వారు ఎంపీని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక సెక్రెటరీ మడివి ఎలీషా, జాతీయ కమిటీ సలహాదారులు బిజ్జా రవిబాబు, పీటర్ సింగయ్య, జాన్ మార్క్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కుర్సం దైవ ప్రసాద్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు దేవీద్రన్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు వల్ల పూర్ణచందర్ రావు, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమరం యేసురత్నం, దమ్మపేట అధ్యక్షులు తామ జోసెఫ్, సెక్రెటరీ కాక రమేష్ జాషువా, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ గుండెపోటుతో మృతి



**మిర్యాలగూడ అక్టోబర్ 6 (నినాదం) :** మిర్యాలగూడ మునిసిపల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు గంధం రామకృష్ణ (50)సోమవారం గుండెపోటుతో మరణించారు. మధ్యాహ్నం సుమారు ఒంటి గంటకు గుండెపోటు రాగా వెంటనే మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకు రాగా వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు తెలిపారు. ఆయన నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా నేత్రనిధి ఆధ్వర్యంలో సేకరించారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, 14వ వార్డ్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ ఇంటికి చేరుకొని పార్థివదేహానికి శాసనసభ్యులు బీఎల్ఆర్, సతీమణి బత్తుల మాధవి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, నూకల వేణుగోపాల్ రెడ్డి, తలకొప్పుల సైదులు, మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బెజ్జం సాయి, షేక్ రెడ్డి, ఎండి.జానీ, పాతూరి ప్రసాద్, రవినాయక్, యాదగిరి, ఎండి.మొయిజ్, పాతూరి శరత్, ఎండి.సలీం, సిద్దూనాయక్, అఫ్ఫు, ఎండి.ఖలీల్, ఉబ్బపల్లి కాశయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు


Altum Credo Home Finance

**ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: అంతస్తు నెం. 7, కల్పతరు ఇన్నినియా, వాక్డేవాడి, శివాజీనగర్, పూణే - 411005. మహారాష్ట్ర (ఇండియా).

**స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా క్రింద తెలిపిన స్థిరాస్తులను **ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఇంతకుముందు **ACHFL**గా పిలువబడును, తనఖా/కుదవ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తి(లు)లను సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ACHFL, అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) & హామీదారు(లు)ల నుండి ACHFLకు దిగువ తెలిపిన బకాయి మొత్తం, తదుపరి వడ్డీ మరియు చార్జీలతో వసూలు చేసుకొనుటకు “ఎక్కడ ఎలా ఉందో”, “ఏది ఎలా ఉందో” మరియు “ఏదైతే ఎలా ఉందో” అది అలానే ప్రాతిపదికన **07 నవంబర్ 2025 (శుక్రవారం) ఉ. 11.30 గం॥ల నుండి సా. 04.30 గం॥ల** మధ్య అమ్మబడును.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు) పేరు/రుణ ఖాతా నెం. (LAN) | | | | |
|---|---|---|---|---|
| 1. బసరోల ఓబులేష్, 2. కుర్వ భాగ్యమ్మ/LAN: S154202000083 | | | | |
| స్వాధీనత తేది | వసూలు చేయవలసిన బకాయిలు (సెక్యూర్డ్ డెట్) | రిజర్వు ధర | కనీస ఇఎండి | టెండరు(లు) తెరచు తేది(లు) & సమయం |
| 07.05.2025 | 08.02.2025 నాటికి రూ. 8,79,634/- ఎన్‌పిఎ తేది: 29.01.2025 | రూ. 9,57,807/- క్రింద తెలిపిన స్థిరాస్తిని రిజర్వు ధర కంటే తక్కువకు అమ్మబడదు. | రూ. 95,781/- | 07 నవంబర్, 2025న ఉ. 11.30 గం॥ల నుండి సా. 04.30 గం॥ల వరకు |

**సెక్యూర్డ్ ఆస్తి వివరణ**

జోగులాంబ గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్ నగర్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా జోగులాంబ గద్వాల్, రాజోలి మం॥, తుమ్మిళ్ళ గ్రా॥ మరియు పంచాయతీ వద్ద 158.65 చ॥గ॥ల విస్తీర్ణములో 704 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కలుపుకొని మొత్తం స్థలం ఏరియా 158.6 చ॥గ॥లు గల ఆర్‌సిసి రూఫ్ నివాస భవనము ఇంటి డోర్ నెం. 4-54, పిటిఐ/అసెస్‌మెంట్ నెం. 363 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఓబులేష్‌కు చెందిన స్థలం మరియు రోడ్డు, **పడమర:** రోడ్డు, **దక్షిణం:** కుర్వ పెద్దయ్య కు చెందిన ఖాళీ స్థలం, **ఉత్తరం:** సురేష్ కు చెందిన ఇల్లు.

**నియమనిబంధనలు:**
1. ఆస్తి తనిఖీ తేది: **17.10.2025న మ. 12.30 గం॥ల నుండి సా. 04.30 గం॥ల వరకు.**
2. ఇఎండిగా పిలువబడే ధరావత్తు దాఖలు కొరకు ఆఖరి తేది మరియు సమయం: **07 నవంబర్, 2025న ఉ. 11.30 గం॥లలోగా**
3. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి మా వెబ్‌సైట్ **https://altumcredo.co.in/SARFAESI** ను సందర్శించండి.
4. అధీకృత అధికారి: చైతన్య పగ్డాల -9849884445

ప్రదేశం: మహబూబ్‌నగర్, తెలంగాణ
తేది: 07.10.2025
సం/- అధీకృత అధికారి
ఆల్టమ్ క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **06 అక్టోబర్, 2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) **రమేష్ గుడ్ల తండ్రి గుడ్ల లేట్ బల్లయ్య,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం: 3-1-12, అంగడిపేట, జీడిమెట్ల, ప్రభుత్వ పాఠశాల దగ్గర, కె వి రంగారెడ్డి, హైదరాబాద్-500067, నివాసం: “తెలంగాణ ఫుడ్ కోర్ట్” యొక్క యజమాని, నెం. సర్వే నెం: 874, మేడ్చల్ చెక్ పోస్ట్, చివాస్ వైన్ మార్ట్ దగ్గర, మేడ్చల్ (మల్కాజ్‌గిరి), 9603163373. 2) **గుడ్ల రాజ లక్ష్మి భర్త గుడ్ల రమేష్,** వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం: 3-1-12, అంగడిపేట, జీడిమెట్ల, ప్రభుత్వ పాఠశాల దగ్గర, కె వి రంగారెడ్డి, హైదరాబాద్-500067, 9701710530. 3) **అన్నారపు సందీప్ రెడ్డి తండ్రి అన్నారపు గంగా రెడ్డి,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం.: ఫ్లాట్ నెం. 201, సంకల్ప్ రెసిడెన్సీ, బొమ్మరిల్లు ఫంక్షన్ హాల్ దగ్గర, మేడ్చల్ (మం॥), మల్కాజ్‌గిరి జిల్లా-501401, చిరునామా-2: 3-1-9, సరోజినిదేవి రోడ్, కామారెడ్డి, నిజామాబాద్- 503111, 9573048303. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 29,66,692/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల తొంభై రెండు మాత్రమే) |

**SANNGTF2306280003 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి హోల్డర్ పేరు **శ్రీమతి గుడ్ల రాజ లక్ష్మి,** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: **28.06.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **7149/2023,** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయము **గజ్వేల్** వద్ద రిజిస్టర్డ్ చేయబడినది. సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా గజ్వేల్, కొత్తూర్ గ్రామపంచాయతీ క్రింద, సిద్దిపేట జిల్లా, ములుగు రెవెన్యూ మం॥, కొత్తూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 96/ఎ4/2లో 363 చ॥గ॥లు లేదా 303.50 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ స్థలం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** బంగ్లా తిరుపతి ఖాళీ స్థలం, **పడమర వైపు:** బయ్యగారి యాదయ్య ఖాళీ స్థలం, **ఉత్తరం వైపు:** 100'-0' రోడ్డు, **దక్షిణం వైపు:** దోనీ ఖాళీ స్థలం (శ్రీమతి గుడ్ల రాజ లక్ష్మి).

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్‌ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్‌ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 06.10.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానే, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నావి ముంబయి-400710.
జోనల్ కార్యాలయం చిరునామా, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయము, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001.

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6) ప్రకారం 30 రోజుల తర్వాత అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు ఉద్దేశించిన అమ్మకపు నోటీసు**

దిగువవారికి: 1) **సమీన్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్ సయ్యద్ తస్నీమ్ గుల్జార్ భర్త సయ్యద్ మహబూబ్ పాషా,** వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: 3-174, పుల్లయ్య బంజార రోడ్డు, కల్లూరు, ఖమ్మం (జిల్లా), పిన్‌కోడ్: 507209. 2) **సయ్యద్ తస్నీమ్ గుల్జార్ భర్త సయ్యద్ మహబూబ్ పాషా,** వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: 3-174, పుల్లయ్య బంజార రోడ్డు, కల్లూరు, ఖమ్మం (జిల్లా), పిన్‌కోడ్: 507209. 3) **సయ్యద్ మహబూబ్ పాషా కేరాఫ్ సయ్యద్ ఆదమ్,** వయస్సు: 50 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 9-9-68, రామాలయం స్ట్రీట్, చాకలి బజార్, ఖమ్మం (జిల్లా), పిన్‌కోడ్: 507001, సెల్ నెం. 9989264934. 4) **కొడుమూరి వెంకన్న తండ్రి కనకయ్య,** వయస్సు: 55 సంవత్సరాలు, నివాసం: ఇంటి నెం. 3-8-240, స్ట్రీట్ రోడ్, జహీర్‌పుర (గ్రా॥), ఖమ్మం (జిల్లా), పిన్‌కోడ్: 507003.

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధనలతో చదవబడు ప్రకారం బకాయి ఉన్న మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు వీలుగా **డాక్యుమెంట్ నెం. 4927/2022తో సయ్యద్ తస్నీమ్ గుల్జార్** కు చెందిన **ఆస్తుల అమ్మకానికి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు.**
**రిఫరెన్స్: రుణ ఒప్పంద నెం. STPLITF2203310009.**

1) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా మేము అనగా **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్) వారు “శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్”తో వీలనమై, తదనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారు సి.పి. నెం. 69-76 ఆఫ్ 2022, తేది: 09.11.2022న జారీ చేసిన ఆదేశాల ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చడం జరిగింది. దీని యొక్క వ్యవస్థాపన తేది: 30.11.2022 ప్రకారం “కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ క్రింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ప్రకారం. **రిజిస్టర్డ్ కార్యాలయం:** శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, **అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం:** 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరం క్యూ పార్క్, జెన్. 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 మరియు **జోనల్/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, వైరా రోడ్డు, ఎస్‌బిఐ బిల్డింగ్స్, ఖమ్మం-507001** వారు దిగువ నోటీసు జారీ చేయుచున్నారు.
2) సెక్యూర్డ్ క్రెడిటార్ - **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **25.01.2025** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడింది, **25.01.2025** నాటికి బకాయి మొత్తం **రూ. 40,17,924/- (రూపాయలు నలభై లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు మాత్రమే)** బకాయిలను, తదుపరి వడ్డీ/ఖర్చులను అందులో నిర్దేశించిన గడువులోపు తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతున్నాము. నిర్దేశించిన గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించకపోయిన కారణంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 (4) క్రింద **15.04.2025న** లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు మరియు తదనంతరం సదరు అధీకృత అధికారి **గౌరవనీయ సిజెఎం ఖమ్మం వారి ఎదుట సెక్షన్ 14(1)** క్రింద **రూ. 40,63,855/- (రూపాయలు నలభై లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల ఏబై ఐదు మాత్రమే)**కు **Crl.mp దాఖలు** చేయడంపై తదుపరి వడ్డీ పిటిషన్ దాఖలు చేశారు మరియు సదరు చట్టములోని సెక్షన్ 14 ప్రకారం కార్యనిర్వాహక సహాయంతో **తేది: 16.09.2025న** ఆస్తులను భౌతికముగా స్వాధీనం చేసుకోవడమైనది.
3) సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత, మీరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు, దీని ఫలితంగా దిగువ పేర్కొన్న ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా 30 రోజుల తర్వాత ఈ నోటీసు అందుకున్న తర్వాత/ఈ ప్రకటన ప్రచురణ తర్వాత, ఇ-వేలం అమ్మకం ప్రకటన ద్వారా విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు దీనితో పాటుగా ఆస్తి యొక్క రిజర్వు ధర, సర్వీస్ ప్రొవైడర్ వివరాలు, ఇ-వేలం నిర్వహణకు సంబంధించిన వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
4) ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించవలసిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేసిన ఖర్చులతో సహా, అమ్మకంపు నోటీసు ప్రచురించే తేదీకి ముందే చెల్లించమని మేము మిమ్మల్ని కోరుతున్నాము, అట్టి చెల్లించిన యెడల ఆస్తి అమ్మకంపై తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు చట్టములోని సెక్షన్ 13(8) ప్రకారం నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చును. **నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజుల ముందు మీరు చెల్లించవలసిన మొత్తం బకాయిలను చెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేసినట్లయితే,** పైన పేర్కొన్న రుణ సౌకర్యానికి సంబంధించి చెల్లించవలసిన **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించడం తప్ప క్రింది సంతకందారుకు వేరే మార్గం ఉండదని దయచేసి గమనించగలరు.

**అమ్మకమునకు ఉద్దేశించిన ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధన 8(6)కి అనుగుణంగా జారీ చేయడమైనది.**
మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు ఎటువంటి భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**

**ఆస్తి హోల్డర్ పేరు: డాక్యుమెంట్ నెం. 4927/2022తో సయ్యద్ తస్నీమ్ గుల్జార్.**

ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ రెవెన్యూ మం॥, ఖమ్మం వద్ద సర్వే నెం. 475 లో 220.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 183.94 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 29లోని ఇంటి నెం. 5-2-246/బి/6/9/ఎ/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ప్లాట్ నెం. 30లోని కొత్త శంకర్ రావ్ యొక్క గృహము ఇంటి నెం. 5-2-246/బి/6/1, **పడమర వైపు:** 30.0 అడుగుల వెడల్పు ప్రతిపాదిత రోడ్డు, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 34లోని అలిమ్ యొక్క గృహము ఇంటి నెం. 5-2-246/బి/6/9, **దక్షిణం:** ప్లాట్ నెం. 24.

తేది: 01.10.2025
ప్రదేశం: ఖమ్మం
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. 1. శ్రీ అశోక్ సింగ్ ఠాకూర్, (రుణగ్రహీత), 2. శ్రీమతి షీలా దేవి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 7-77, సాయిప్రభు హోమ్స్, బడంగ్‌పేట్, రంగారెడ్డి, హైదరాబాద్- 500058. రుణ ఖాతా నెం.లు AP/HDB/SCDB/A000000127. | 20/06/2025 Rs.13,43,587/- | 01-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, బడంగ్‌పేట్ గ్రామం, సాయి ప్రభు హోమ్స్ వద్ద ఉన్న సర్వే నెం.లు 40, 48 & 49 లలోని ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్ 528 చ.అ.లు మరియు మొదటి అంతస్తు 169 చ.అ.లు మొత్తం 697 చ.అ.లు ప్లింత్ ఏరియా కలిగిన 83.61 చ.మీ.లకు సమానమైన 100 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.77లోని నెం. 7-77 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.76, దక్షిణం: ప్లాట్ నెం.78, తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం: ప్లాట్ నెం.66 గమనిక: “ఈ నోటీసు ద్వారా, ఈ LANలో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా రీకాల్ చేస్తున్నాము” | | |
| 2 | 1. శ్రీ సంతోష్ కుమార్ అలిగండ్ల, (రుణగ్రహీత), 2. శ్రీమతి పద్మ అలిగండ్ల (సహ-రుణగ్రహీత). 3. శ్రీమతి తేజస్విని అలిగండ్ల (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం. 104, సాయి హర్ష టవర్స్, న్యూ గాయత్రి నగర్, కర్మన్‌ఘాట్, తెలంగాణ- 500097. రుణ ఖాతా నెం.లు AP/HDB/SCDB/A000000132. | 20/06/2025 Rs.24,54,488/- | 01-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా, ఉప జిల్లా వనపర్తి, మండలం వనపర్తి, మున్సిపాలిటీ వనపర్తి, సర్వే నంబర్ 1155లోని సాయి నగర్ కాలనీలోని ప్లాట్ నెం. 18 మరియు 17/భాగం గల బిల్డింగ్ ఏరియా 728.50 చ.అ.ల ఆర్‌సిసి కలిగిన ఇంటి నం. 42-104 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇతర ప్లాట్, దక్షిణం: షేక్ బలే ప్లాట్, తూర్పు: నర్సింహా స్వామి ప్లాట్, పశ్చిమం: 33 అడుగుల రోడ్డు. గమనిక: “ఈ నోటీసు ద్వారా, ఈ LANలో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా రీకాల్ చేస్తున్నాము” | | |
| 3 | 1. శ్రీ అరుపుల బాలరాజు, (రుణగ్రహీత), 2. శ్రీమతి జ్యోతి అరుపుల, బాలరాజు, (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 2-83, చిత్తాపూర్, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ- 501508. రుణ ఖాతా నెం.లు AP/VNS/VNSM/A000000010. | 17/06/2025 Rs.8,99,157/- | 01-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: భారతదేశం- 501510, తెలంగాణ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మండలం, తొర్రూర్ గ్రామ శివారులోని బ్రహ్మణపల్లి వద్ద ఉన్న ఎసిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లో 431 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 84 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 1-6, పిటిఐఎన్ (1200100009) గల యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 10 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి ఇల్లు. గమనిక: “ఈ నోటీసు ద్వారా, ఈ LANలో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా రీకాల్ చేస్తున్నాము” | | |
| 4 | 1. శ్రీమతి నిర్మల కాంపల్లి భర్త ప్రేమ్ కుమార్, (రుణగ్రహీత), 2. శ్రీ ప్రేమ్ కుమార్ నేరటి (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: సర్వే నెం. 733, ప్లాట్ నెం:277, గ్రీన్ పార్క్ కాలనీ, కల్వకుర్తి టౌన్ మరియు మండలం, నాగర్ కర్నూల్ జిల్లా, తెలంగాణ. రుణ ఖాతా నెం.లు AP/HDB/KWKT/A000000002. | 17/06/2025 Rs.12,04,222/- | 30-09-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: నాగర్‌కర్నూల్ జిల్లా, కల్వకుర్తి టౌన్ మున్సిపాలిటీ, గ్రీన్ పార్క్ కాలనీ, బలరాం నగర్ వద్ద ఉన్న 165 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం.లు 733/A, 733/E, 752/A2, 753/A2, 733/E/A1, 752/E/A1, 753/U/A1, 733/E/A2, 752/E/A2, 753/U/A2, 733/E/A3, 752/E/A3, 753/U/A3, 733/E/A4, 752/E/A4, 753/A1, & 753/U/A4, ప్లాట్ నెం. 277లోని ఇంటి నెం. 3-141/ఎ/ఎ/1 గల యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.276 దక్షిణం: ప్లాట్ నెం.278, తూర్పు: ప్లాట్ నెం.282, పడమర: 40 అడుగుల రోడ్డు. గమనిక: “ఈ నోటీసు ద్వారా, ఈ LANలో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా రీకాల్ చేస్తున్నాము” | | |
| 5 | 1. శ్రీ అనురాధ గోగుల, (రుణగ్రహీత), 2. శ్రీ గోవింద్ గోగుల, 3. శ్రీమతి సూర్యకళ కురా (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-2-1103/40/ఎ, గోల్నాక, అంబర్‌పేట్ బిటిసి, హైదరాబాద్, తెలంగాణ- 500013. రుణ ఖాతా నెం.లు AP/HDB/JDMT/A000000071. | 20/06/2025 Rs.29,93,893/- | 01-10-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, అంబర్‌పేట్, గోల్నాక వద్ద ఉన్న 114.00 చ.గ.లు లేదా 95.31 చ.మీ.ల విస్తీర్ణము గల మున్సిపల్ నెం. 2-2-1103/40/ఎ/బి (గతంలో సర్వే నెం. 459 & 466లోని ప్లాట్ నెం.8లో ఇం.నెం. 2-2-1103/40/ఎ యొక్క ఉత్తర భాగం) గల ఇంటి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 9లో పొరుగువారి ఇల్లు: 2-2-1103/10/ఎ, దక్షిణం: ఇంటి నెం. 2-2-1103/40/ఎ, తూర్పు: నెం. 2-2-1090/ఎ/42 గల ప్లాట్ నెం.15లోని పొరుగువారి ఇల్లు, పడమర: 40 అ.ల రోడ్. గమనిక: “ఈ నోటీసు ద్వారా, ఈ LANలో జారీ చేయబడిన మునుపటి నోటీసులన్నింటినీ ఇందుమూలంగా రీకాల్ చేస్తున్నాము” | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 07-10-2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



HDB FINANCIAL SERVICES

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా : శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016.

**వేలం అమ్మకం నోటీసు సహిత ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, దిగువ తెలిపిన రుణ ఖాతాలలో బకాయిలను రాబట్టుకొనుటకు “ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా” ప్రాతిపదికన దిగువ ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

**దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1. గడ్డం వినోద్ రెడ్డి,** ఫ్లాట్ నెం. సి/6, ట్రెండ్‌సెట్ విల్లే, రోడ్ నెం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500034. **2. గడ్డం మేఘ్న రెడ్డి,** ఫ్లాట్ నెం. సి/6, ట్రెండ్‌సెట్ విల్లే, రోడ్ నెం. 3, బంజారా హిల్స్, హైదరాబాద్-500034. **3. గడ్డం వినోద్ రెడ్డి,** ఇ.నెం. 4-1-327 నుండి 337/బిలో రెండవ అంతస్తు, సాగర్ ప్లాజా, ట్రూప్ బజార్, అబిడ్స్ రోడ్, హైదరాబాద్-500055.
**రుణ ఖాతా నెం. 4124164, రావలసిన బకాయి మొత్తం: 21 ఏప్రిల్, 2023 నాటికి రూ. 10,55,71,697.67** (రూపాయలు పది కోట్ల యాభై ఐదు లక్షల డెబ్బై ఒక్క వేల ఆరు వందల తొంభై ఏడు మరియు పైసలు అరవై ఏడు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేది వరకు తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/ వ్యయాలు.
**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారములు ఏవైనా ఉంటే వాటి వివరాలు: లేవు.**
**స్థిరాస్తుల వివరాలు:** సెక్యూరిటీల షెడ్యూల్ సం. 1: టిఎస్, హైదరాబాద్-500055, అబిడ్స్ రోడ్ ట్రూప్ బజార్ వద్ద **“సాగర్ ప్లాజా”** అని ప్రముఖంగా పిలువబడే ఇం.నెం. 4-1-327, 4-1-335/1, 4-1-335/2, 3-1-336, 4-1-337 కలిగిన ఆస్తిలో 4440.64 చ.గ.ల కామన్ ఏరియా మరియు 13877 చ.అ.ల మొత్తం ప్లింత్ ఏరియాలో 32%లో కామన్ ఏరియా మరియు 7007 చ.అ.లు లేదా 631.26 చ.మీ.లకు సమానమైన ప్లింత్ ఏరియా కలిగిన అన్ని కట్టడాలతో పాటు జిహెచ్ఎంసి ఇ.నెం. 4-1-331/ఎ గల రెండవ అంతస్తులోని పోర్షన్ యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** పొరుగువారి/అమ్మకందారుల పోర్షన్, **పడమర:** ఖాళీ ప్రదేశం.

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేది & సమయం | బయానాకు ఆఖరి తేది & సమయం |
|---|---|---|---|---|
| రూ.4,11,85,066/- | రూ. 41,18,506/- | రూ. 1,00,000/- | 24.10.2025న ఉ. 11 గం.ల నుండి మ. 12.00 గం.ల వరకు | 23.10.2025న సా. 06.00 గం.ల వరకు |

**టెండర్-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు:**

1) 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న విధంగా ఆయా తేదీలలో వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా “ఆన్‌లైన్ ఇ-వేలం” బిడ్డింగ్‌లో వేలం అమ్మకం ఉంటుంది. 2) ఆసక్తిగల బిడ్డర్లు వెబ్ పోర్టల్: https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా https://www.bankeauctions.com తో పేరు నమోదు చేసుకోవడం ద్వారా పొందవచ్చును) తమ బయానాను లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా దాఖలు చేయవచ్చును. బయానాను హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ పేరున తీసిన రిజర్వు ధరలోని 10% బయానాను ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించవలెను. వెబ్‌పోర్టల్‌లో బిడ్డరు రిజిస్ట్రేషన్ (ఒకసారి) తరువాత కాగోరు బిడ్డరు/కొనుగోలుదారు బిడ్ డాక్యుమెంట్లు దాఖలుకు ఆఖరి తేది & సమయంలోగా వెబ్‌పోర్టల్ నందు దిగువ డాక్యుమెంట్ల యొక్క కాపీలను అప్‌లోడ్ చేయవల్సిందిగా కోరబడుతున్నారు. అనగా 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) ధృవీకరణ రుజువు/ చిరునామా రుజువు (కెవైసీ) అనగా ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొదలుగునవి. ఇవి లేని బిడ్డు తిరస్కరించబడును. అనుబంధం-2 & 3 యొక్క స్కాన్ చేసిన కాపీ అప్‌లోడింగ్ (వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com నుండి ఉచితముగా డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును). తగువిధముగా పూర్తి చేసిన తరువాత సంతకం చేయవలెను. 3) ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ రూపొందించడంలో, బిడ్ డాక్యుమెంట్ల దాఖలులో ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/డిమాన్‌స్ట్రేషన్‌లో సహాయం అవసరం అయితే మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెం బిల్డింగ్ నెం. 301, గుర్‌గావ్, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, సపోర్ట్ హెల్ప్‌లైన్ నెంబర్లు: 124-4302020/21/22/23, 7291981124 / 1125 / 1126, సేల్స్ ఎంక్వయిరీస్: sales@bankeauctions.com, 7291981129 వారిని సంప్రదించవచ్చును. 4) వేలం కొరకు కాగోరు బిడ్డర్లు వ్యక్తిగతంగా హాజరు కావాలి మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అతను/ఆమె కొరకు అతను/ఆమె వేసిన బిడ్డింగ్‌ను ప్రభావితం చేస్తూ వ్రాతపూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు. 5) కాగోరు బిడ్డర్లు మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1 వ అంతస్తు ఇ.నెం.: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ 500016 నుండి టెండర్ ఫారమ్‌లను పొందవచ్చును. వేలం ప్రదేశం: హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్. చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1 వ అంతస్తు ఇం.నెం.: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ 500016. 6) కాగోరు బిడ్డర్లు ప్రకటించబడిన టెండరు సహిత వేలం అమ్మకం యొక్క 23.10.2025న సా.6.00 గం.ల వరకు లేదా ఆలోగా “హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్” పేరున తీసిన రిజర్వు ధరలోని 10% బయానాను పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, అధీకృత అధికారికి సీలు వేసిన ఎన్వలప్‌లో సూచించిన టెండర్ ఫారమ్‌లో మాత్రమే తమ బిడ్డను దాఖలు చేయవలెను. 7) ఆస్తి మరియు ఇతర వివరాల తనిఖీ కొరకు కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1 వ అంతస్తు ఇం.నెం.: 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ 500016 అధీకృత అధికారి ఎ. నర్సింగ్‌రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515) వారిని సంప్రదించవచ్చును. ఆస్తి/లు “ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా” ప్రాతిపదికన విక్రయించబడతాయి. 8) ప్రకటించబడిన టెండరు-సహిత-వేలం అమ్మకం యొక్క 24.10.2025న ఉదయం 11:00 గంటలలోగా కాగోరు బిడ్డర్‌ల సమక్షంలో సీలు చేయబడిన టెండర్లు తెరవబడతాయి. సాధారణంగా ఇది సీలు వేసిన టెండర్ల ద్వారా జరిగినప్పటికీ, ముగిసిన టెండరు ప్రక్రియలో అత్యధిక బిడ్ కంటే ఎక్కువ కోట్ వేయాలనుకునే ఆసక్తి గల బిడ్డర్ల మధ్య అధీకృత అధికారి తన ఏకైక విచక్షణ మేరకు బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు ఇట్టి పరిస్థితులలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి అమ్మకం సంక్రమించబడును. అయినప్పటికీ అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క నిర్ధారణకు లోబడి ఉంటుంది. 9) విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో సహా) అమ్మకం పూర్తి అయిన మరుసటి పని దినము దాటకుండా లేదా అదే రోజున వెంటనే చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం నిర్ధారించబడిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించవలెను. విఫలమైతే మొదటి 25% డిపాజిట్‌ను జప్తు చేసుకోబడును. ఎట్టి పరిస్థితుల్లోనూ అది తిరిగి చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ పైన తెలిపిన విధముగా పూర్తి బిడ్ మొత్తంలోని 25%ను చెల్లింపు చేయడంలో విఫలమైనట్లయితే, తరువాత విజయవంతమైన బిడ్డర్ అమ్మకమును పూర్తి చేయబడానికి పరిగణించబడతారు. 10) నిర్దేశించిన సమయంలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలము పొందిన తర్వాత మాత్రమే విజయవంతమైన కొనుగోలుదారు పేరున అధీకృత అధికారి ద్వారా అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడును. 11) విజయవంతమైన కొనుగోలుదారు చట్టం ప్రకారం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన కన్వెయన్స్ కోసం చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులను భరించాలి. 12) విజయవంతమైన బిడ్డర్ ప్రభుత్వ రంగ సంస్థ మరియు స్థానిక సంస్థలు, ప్రభుత్వానికి చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి ఏదైనా ఉంటే వాటిని కూడా చెల్లించవలెను. 13) ఎటువంటి ముందస్తు నోటీస్ లేకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలో దేనినైనా మార్చుటకు మరియు ఎటువంటి కారణము తెలుపకుండా అమ్మకం యొక్క నియమ నిబంధనలలో దేనినైనా మార్చుటకు మరియు ఎటువంటి కారణము తెలుపకనే వేలమును నిలిపివేయు/వాయిదా వేయు/రద్దుచేయు మరియు టెండరు లేదా ఏదేని బిడ్ లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధీకృత అధికారి పూర్తి హక్కులు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 06.10.2025
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



HDB FINANCIAL SERVICES

**హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీసు చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇం.నెం. 1-8-616 ,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

**వేలం అమ్మకం ప్రకటన మరియు ఇ-వేలం అమ్మకం ప్రకటన**
**(రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి) (SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదవబడే రూల్ 8(6) క్రింద)**

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద దిగువ తెలిపిన రుణ ఖాతాలో బకాయిలను రాబట్టుకొనుటకు “ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా” మరియు “ఏది ఎలా ఉన్నది అది అలా” ప్రాతిపదికన దిగువ తెలిపిన ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: **1) 24 బై 7 కార్పొరేట్ సర్వీసెస్,** ఎఫ్. నెం. 303, 3వ అంతస్తు, ది కాన్కోర్స్ బిల్డింగ్, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, తెలంగాణ, **2) ప్రతిమా సింగ్,** జి1, ఇంటి నెం. 6-1-339/4, పద్మారావు నగర్, హైదరాబాద్-500025, తెలంగాణ, **3) సతీష్ సింగ్,** జి1, ఇంటి నెం. 6-1-339/4, పద్మారావు నగర్, హైదరాబాద్-500025, తెలంగాణ, **ఖాతా నెం. 1368524, మొత్తం రావలసిన బకాయి: 23.06.2023 నాటికి రూ. 21,76,803.93** (రూపాయలు ఇరవై ఒక్క లక్ష డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల మూడు మరియు పైసలు తొంభై మూడు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ/అనుషంగిక ఖర్చులు/పూర్తి చెల్లింపు తేదీ వరకు వ్యయాలతో కలిపి. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు ఏవైన ఉంటే వాటి వివరాలు: --- లేవు.
స్థిరాస్తుల వివరాలు: పద్మారావ్ నగర్ వద్ద 488.27 చ॥గ॥లలో 49 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 1450 చ॥అ॥ల (కామన్ ఏరియా మరియు బాల్కనీలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన మున్సిపల్ నెం. 6-1-339/4 గల “ఇంపీరియల్ రెసిడెన్స్”గా పిలువబడే భవనములోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎంసిహెచ్ నెం. 6-1-339/4/జి-1 గల ఫ్లాట్ నెం. జి-1 యావదాస్తి. సరిహద్దులు: (ఉత్తరం: ఖాళీ ప్రదేశం రోడ్డు), (దక్షిణం: ఖాళీ ప్రదేశం), (తూర్పు: పార్కింగ్ స్థలం), (పడమర: ఫ్లాట్ నెం. జి-2).

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేది & సమయం | బయానా ఆఖరి తేది & సమయం |
|---|---|---|---|---|
| రూ. 49,91,625/- | రూ. 4,99,162/- | రూ. 1,00,000/- | 28/10/2025న 11 AM to 12 Noon | 27/10/2025 up to 06:00 p.m |

**టెండరు-కమ్-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:**

1. వేలం అమ్మకం వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా పైన తెలిపిన తేదీలలో 5 ని॥ల అపరిమిత పొడిగింపుతో “ఆన్‌లైన్” ఇ-వేలం బిడ్డింగ్ ఉంటుంది. 2. ఆసక్తి గల బిడ్డర్లు వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా (యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను https://www. bankeauctions.com వద్ద పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చును) లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా తమ బయానాను దాఖలు చేయాలి. బయానాను రిజర్వు ధరలో 10% పాటదారు పైన తెలిపిన “హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్” పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించాలి. వెబ్‌పోర్టల్‌లో పాటదారుచే రిజిస్ట్రేషన్ (వన్ టైమ్) తరువాత కాగోరు పాటదారు/కొనుగోలుదారు వెబ్‌పోర్టల్‌లో అప్‌లోడ్ చేయబడిన దిగువ డాక్యుమెంట్ల కాపీలను బిడ్డు డాక్యుమెంట్లు ఆఖరి తేది మరియు సమయములోగా పొందవలసి ఉంటుంది. 1) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ కాపీ, 2) పాన్ కార్డ్ కాపీ, 3) గుర్తింపు రుజువు/చిరునామా రుజువు (కెవైసి) అంటే ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైనవాటి సొంతంగా అటెస్ట్ చేసిన కాపీ అది లేనిచో బిడ్డు తిరస్కరించబడుతుంది. అనుబంధము-II & III (వెబ్‌పోర్టల్ https//www.bankeauctions.com నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) అప్‌లోడ్ స్కాన్ కాపీ నింపిన తరువాత మరియు సంతకము చేసిన తరువాత అవసరం. 3) ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ లాగిన్ కల్పించడములో, డేటా అప్‌లోడింగ్‌లో, బిడ్డు డాక్యుమెంట్ దాఖలు చేయడంలో, ఆన్‌లైన్ ఇంటర్‌సే బిడ్డింగ్ మొదలైన వాటిపై శిక్షణ/ప్రదర్శన చేయడంలో సహకారం అవసరమయ్యే ఆసక్తి గల పాటదారులు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, బిల్డింగ్ నెం. 301, గుర్‌గాం, హర్యానా, పిన్: 122015, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions. com, సపోర్టు హెల్ప్‌లైన్ నెం.లు: 124-4302020/21/22/23, 7291981124/ 1125/1126, సేల్స్ ఎంక్వైరీలు: sales@bankeauctions.com, 7291981129ను సంప్రదించవచ్చును. 4. కాగోరు బిడ్డర్లు వేలం కోసం స్వయంగా హాజరై, స్వయంగా పాల్గొని అతను/ఆమె తానకు తానే/ఆమెకు ఆమె బిడ్డింగ్ చేస్తామని వ్రాత పూర్వకంగా డిక్లరేషన్ ఇవ్వాలి. అధీకృత వ్యక్తి అనుమతించబడరు. 5. కాగోరు బిడ్డర్లు టెండరు ఫారాలను మేనేజర్, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, 6. కాగోరు బిడ్డర్లు తమ బిడ్డను సీల్డ్ ఎన్వలప్‌లో నిర్దేశిత టెండరు ఫారంలో మాత్రమే అథరైజ్ ఆఫీసర్, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు రిజర్వు ధరలో 10% బయానా మొత్తానికి “హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్” పేరున తీసిన పే ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్‌తో కలిపి టెండరు-కమ్ -వేలం అమ్మకం ప్రకటించిన 27.10.2025న లేదా ఆలోగా సా. 06.00 గం॥ల వరకు దాఖలు చేయాలి. 7. ఆస్తి తనిఖీ కోసం మరియు ఇతర వివరాల కోసం కాగోరు కొనుగోలుదారు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇంటి నెం. 1-8-616, 1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016, అధీకృత అధికారి, ఎ. నర్సింగ్ రావు (9703554646) & పి. కృష్ణ ప్రదీప్ (9059000515)ను సంప్రదించవచ్చును. 7. ఆస్తి/లు “ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే” మరియు “అక్కడ ఏమందో అదే” పద్ధతి మీద విక్రయించబడుతుంది. 8. సీల్డు టెండర్లు కాగోరు పాటదారుల సమక్షంలో టెండరు-కమ్-వేలం అమ్మకం ప్రకటించిన 28.10.2025న ఉ. 11.00 గం॥లకు తెరవబడతాయి. సాధారణంగా అది క్లోజ్డ్ టెండర్ల రూపములో ఉంటున్నప్పటికీ అధీకృత అధికారి క్లోజ్డ్ టెండరు ప్రక్రియలో అందిన ఒకటికన్న ఎక్కువ అధిక బిడ్డును కోట్ చేయకోరే ఆసక్తి గల బిడ్డర్ల నుంచి బహిరంగ వేలం నిర్వహించే ఏకైక విచక్షణ అధికారం కలిగి ఉండవచ్చు. అట్టి సందర్భములో అమ్మకం హెచ్చుపాట పాడే వ్యక్తికి ఇవ్వబడుతుంది. అమ్మకం హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ధృవీకరణకు లోబడి ఉంటుంది. 9. విజయవంతమైన బిడ్డరు అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానాతో కలిపి) అదే రోజున వెంటనే లేదా అమ్మకం పూర్తి అయిన మీదట మరుసటి పనిరోజుకు మించి కాకుండా చెల్లించాలి. మిగిలిన 75% మొత్తాన్ని అమ్మకం ధృవీకరించిన తేదీ నుంచి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో 25% ప్రారంభ డిపాజిట్ స్వాధీనము చేసుకోబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోను అది తిరిగి ఇవ్వబడదు. కృతార్థుడైన పాటదారు పైన తెలిపిన యావత్తు బిడ్డు మొత్తములో 25% చెల్లించడములో విఫలమైతే తదుపరి కృతార్థుడైన పాటదారు పరిశీలించబడి అమ్మకం పూర్తి చేయుటకు అర్హత కల్పించబడతారు. 10. అమ్మకం సర్టిఫికెట్ నిర్దేశిత సమయములోపల యావత్తు అమ్మకము మొత్తం స్వీకరించబడిన తరువాత మాత్రమే కొనుగోలుదారు పేరున అధీకృత అధికారిచే జారీ చేయబడుతుంది. 11. విజయవంతమైన కొనుగోలుదారు చట్టము క్రింద వర్తించు విధంగా కన్వెయన్స్ అంటే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము మొదలైన వాటి కోసం చెల్లించదగు చార్జీలను/రుసుమును భరించాలి. 12. విజయవంతమైన బిడ్డరు ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) టిడిఎస్, జిఎస్‌టి ఏవైనా ఉంటే వాటి బకాయిలు చెల్లించాలి. 13. అధీకృత అధికారి ఏ కారణము చూపకుండా టెండర్ లేదా బిడ్డును ఏదేని ఆఫర్లను లేదా అన్ని ఆఫర్లను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు వేలాన్ని వాయిదా వేయుటకు/పోస్ట్‌పోన్ చేయుటకు/రద్దు చేయుటకు మరియు ఎటువంటి కారణము చూపకుండా అమ్మకం యొక్క ఏదేని నియమ నిబంధనలను మార్చుటకు కూడా మరియు ముందసు నోటీసు లేకుండా అమ్మకం యొక్క ఏదేని నియమనిబంధనలను మార్చుటకు కూడా హక్కు కలిగి ఉన్నారు.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 06.10.2025.
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

# 7 కిలోల ఎండు గంజాయి పట్టివేత

## ముగ్గురిని అదుపులోకి తీసుకుని ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం):** నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ సభ్యులు నగరంలో ఎండుగంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్నట్లు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విలాస్,ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ వెంకటేశ్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రంకు చెందిన ఓ మైనర్ బాలుడితో కలిసి సిరికొండకు చెందిన వంశీ, తొర్రి తరుణ్ లు తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి నిజామాబాద్ నగరంలో ఎక్కువ ధరకు అమ్ముతుండా పక్కా సమాచారం మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ ఎండుగంజాయి అమ్మడానికి వచ్చిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి వారి వద్ద నుంచి వారి వద్ద నుంచి 7కిలోల 700 గ్రాముల ఎండుగంజాయి,2సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్సై రాంకుమార్, హెడ్ కానిస్టేబుళ్లు నారాయణరెడ్డి, రాజన్న, భూమన్న, హెడ్ కానిస్టేబుల్ భోజన్న, విష్ణు, అవినాష్, శ్యాం, సాయి, ఉత్తమ్, రాంబచ్చన్, ఆశన్న, లక్ష్మణ్, గంగారాం, మంజుల, సుకన్యలు పాల్గొన్నారు. ఎవరికైనా గంజాయి గురించి సమాచారం తెలిస్తే 8712658971కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

## ఫిర్యాదుదారుల అర్జీలను

# తక్షణమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో 18 ఫిర్యాదులను స్వకరించిన సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం) :** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్.ఐ,సి.ఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో వివిధ ఫిర్యాదులకు సంబందించిన బాధితుల వద్ద నుండి 18 ఫిర్యాదులను స్వికరించినట్లు సీపీ తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించా ల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు.

## ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించిన వినయ్ రెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం) :** నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయం లో సోమవారం పరామర్శించారు. గత నెల 29 న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తల్లి లక్ష్మి నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సోమవారం నగరంలోని బైపాస్ రోడ్డులో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేకుల పల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఆర్మూర్ ఎ ఎం సీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, అశోక్ భూపేందర్,నటరాజ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

# లెక్క పక్కాగా ఉండాలి..

### పరిమితి మించితే అనర్హత తప్పదు

## పార్టీ ప్రచార ఖర్చులు సైతం అభ్యర్థి లెక్కలోనే..

### అభ్యర్థుల ఖర్చలపై కఠిన పర్యవేక్షణ

### ఎన్నికలు ముగిసిన 45 రోజుల్లో తుది లెక్క అందజేయాలి

### జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల ఖర్చు పరిమితులు

### గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో అధికారుల సమీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్6(నినాదం):** జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి, డీపిఒ రాంబాబు సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు, వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్థులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్థులు గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.50,000ల వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.30,000ల వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు. డీపిఒ రాంబాబు మాట్లాడుతూ.. అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని తెలిపారు. ప్రచారంలో వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులు కూడా లెక్కలో చూపించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఖర్చు పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరపనున్నాయని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ (ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ(ఎంసి) గౌని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### పాత స్నేహ బంధాలు

# మరింత బలపడేలా...

## ఘనంగా గెట్ టుగెదర్ వేడుకలు



**ఖమ్మం, అక్టోబర్ 06(నినాదం):** ఖమ్మం జిల్లా బల్లేపల్లి నిర్మల హై స్కూల్ 2006-2007 బ్యాచ్ విద్యార్థుల గెట్ టుగెదర్ కార్యక్రమం ఖమ్మం నగరంలోని గొరిల్లా ఫంక్షన్ హాల్ లో ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు వంద మందికి పైగా పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ పాత మిత్రులను, గురువులను కలుసుకోవడంతో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్ననాటి స్కూల్ జ్ఞాపకాలను స్మరించుకుంటూ పం`స్వరం సంతోషంగా మాట్లాడుకున్నారు. కార్యక్రమం ఆరంభంలో పూర్వ విద్యార్థులు స్కూల్ గురువులను సన్మానించారు. అనంతరం అందరూ కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కొంతమంది విద్యార్థులు తమ విద్యా, వృత్తి అనుభవాలను పంచుకున్నారు. పాత స్నేహ బంధాలు మరింత బలపడేలా ఈ గెట్ టుగెదర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాల్గొన్న వారు భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం ఇలాంటి సమావేశాలను నిర్వహిస్తూ, పాత స్నేహ బంధాలను కొనసాగించాలని నిర్ణయించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహక కమిటీ సభ్యులు, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# నోడల్ అధికారుల నియామకం: కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్6(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను నిష్పాక్షికంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు వివిధ విభాగాల నోడల్ అధికారులను నియమించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రతీ దశలో సమన్వయంతో పనిచేసి, విధి నిర్వహణలో ఏ లోపం చోటు చేసుకోకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**జిల్లా స్థాయిలో వివిధ కార్యకలాపాలకు క్రింది అధికారులు నోడల్ అధికారులుగా నియమితులయ్యారు..**

1. మానవ వనరుల నిర్వహణ – బి. నాగలక్ష్మి, జిల్లా విద్యా అధికారి.
2. బ్యాలెట్ బాక్స్‌ల నిర్వహణ – జె. నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి.
3. రవాణా నిర్వహణ – వెంకటరమణ, జిల్లా రవాణా అధికారి.
4. శిక్షణ కార్యక్రమాల నిర్వహణ – కె.శ్రీరామ్, జిల్లా ఉపాధి అధికారి, సాయి కృష్ణ, సబ్జెక్ట్ అసిస్టెంట్, విద్యా శాఖ.
5. సామగ్రి నిర్వహణ– జి. దినేశ్ కుమార్, సహాయ సంచాలకుడు (మైన్స్ అండ్ జియాలజీ), వై.టి.టి.వి. రమణ రావు, అకౌంట్స్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం.
6. ఎంసీసీ , ఎన్నికల వ్యయ పర్యవేక్షణ – ఎం. విద్యా చందన, (ఎల్.బీ.) జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డీఆర్‌డీఏ).

6(1). వ్యయ గణాంకాల సేకరణ – కె. సంజీవరావు, జిల్లా ప్రణాళిక అధికారి.

6(2). అభ్యర్థుల ఖర్చు లెక్కల పర్యవేక్షణ – జి. శ్రీనివాస్, జిల్లా ఆడిట్ అధికారి.

6(3). ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, డేటా పర్యవేక్షణ – మధుసూదన్ రెడ్డి, పరిశ్రమల జనరల్ మేనేజర్.

6(4). మోడల్ కోడ్ ఉల్లంఘన కేసుల పరిశీలనకు – ఎం. శ్రీనివాస్ చౌదరి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్.

6(5)చట్టపరమైన కేసుల నమోదు , చర్యలకు –చి. శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్.

7. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి– ఎ. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి.
8. ఆబ్జర్వర్ల సమన్వయం – ఎస్. త్రినాథ్ బాబు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లైస్.
9. బ్యాలెట్ పేపర్ ముద్రణ , పోస్టల్ బ్యాలెట్ పంపిణీ – వి. బాబు రావు, జిల్లా వ్యవసాయ అధికారి.
10. మీడియా కమ్యూనికేషన్ , సమాచార ప్రసారానికి – మొహమ్మద్ అజ్గర్ హుస్సేన్, జిల్లా పౌర సంబంధాల అధికారి.
11. హెల్ప్‌లైన్ , ఫిర్యాదుల పరిష్కారం– శ్రీరామ్ సుశీల్ కుమార్, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి.
12. రిపోర్టులు , నివేదికల సమర్పణ – బి. నాగలక్ష్మి, సీఈఓ, జిల్లా పరిషత్‌బీ కె. చంద్రశేఖర్,ఉప సీఈఓ, జిల్లా పరిషత్.
13. వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణ– జె. సైదేశ్వర రావు , ఈ–డీఎం, భద్రాద్రి కొత్తగూడెం. హెచ్. వెంకటేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి.

నోడల్ అధికారులు అందరు ఎన్నికల నిర్వహణలో క్రమశిక్షణతో, సమయపాలనతో పనిచేసి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

# నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు..

### జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ

### పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఘనసన్మానం

**ఖమ్మం ప్రతినిధి,అక్టోబర్6 (నినాదం):** ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన సిబ్బందికి జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ పొందిన సిబ్బంది కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసి అభివృద్ధి శాఖ పరిధిలో సహాయ బీసి అభివృద్ధి అధికారిగా పనిచేసిన ఎం. ఈదయ్య, వెటర్నరీశాఖలో ఆఫీస్ సబార్డినేట్ జి. సావిత్రి పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీమాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని, మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, ప్రజలకు వివిధ రంగాలలో దశాబ్దాల కాలంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు





కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన సహాయ బిసి అభివృద్ధి అధికారి ఎం.ఈదయ్య మాట్లాడుతూ బీసీ అభివృద్ధి శాఖలో హాస్టల్ సంక్షేమ అధికారిగా విధులలో చేరి నేడు సహాయ బిసి అభివృద్ధి అధికారిగా 5 సంవత్సరాల నుంచి పని చేస్తూ నేడు పదవి విరమణ పొందడం సంతోషంగా ఉందనిఅన్నారు. హాస్టల్స్ నిర్వహణ, తనిఖీ, వివిధ సంక్షేమ పథకాల అమలులో బీసీ అభివృద్ధి అధికారి సూచనలు మేరకు పనిచేయడం జరిగిందని అన్నారు. విధినిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు,తోటిసిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ గా పదవీ విరమణ పొందిన జి. సావిత్రి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా తాను వెటర్నరీ శాఖలో పని చేస్తున్నానని, తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డిఆర్ఓ పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, వెటర్నరీ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో దారా రమేష్



**కొత్తగూడెం, అక్టోబర్6 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల ప్రెసిడెంట్ పసుమర్తి రామ భద్రం కుమార్తె నిశ్చితార్థ వేడుకలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా రమేష్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పెండ్యాల విజయ భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, వైస్ ప్రెసిడెంట్ దారా ధీరజ్, చంద్రుగొండ మండల ప్రెసిడెంట్ పసుమర్తి శేషగిరిరావు, చంద్రుగొండ ఆర్యవైశ్య ప్రముఖులు, దమ్మపేట పెట్రోల్ బంక్ అధినేత సంకా కృపాకర్, అశ్వారావుపేట కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రెసిడెంట్ ముక్తా సుమాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగుపై అవగాహన



**ఖమ్మం, అక్టోబర్ 6(నినాదం):** ఖమ్మం నియోజకవర్గ పరిధిలోనిరఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామ పరిధిలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. వరి పంట ప్రస్తుతం దుబ్బు కట్టే దశలో ఉందని ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రాత్రి తక్కువ ఉష్ణోగ్రతలు పగలు ఎక్కువ ఉష్ణోగ్రత నమోదవడం వలన అగ్గి తెగులు ఉధృతి గమనించడం జరిగింది. అగ్గితెగులు సోకునటువంటి పైరు ఆకుల మీద నూలకండె ఆకారంలో ఎర్రటి మచ్చలు వచ్చి ఆకులన్నీ కాలిపోయినట్లు అవుతాయని,ఈఅగ్గితెగులు నివారణకు 1.ఐసోప్రోతయోనిల్ ఎకరానికి 400మిల్లీ లీటర్లు. లేదా 2. ట్రై సైకలాజోల్ 200 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలుపుకొని పదిరోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకున్నట్లయితే అగ్గి తెగులు సమర్థవంతంగా నివారించుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది.

# మాజీ ఎంపీ నామ ఆశీర్వాదాలు, పరామర్శలు

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6(నినాదం):** ఆర్ఎస్ మాజీలోక్ సభపక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమ వారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలుకుటుంబాలను పరామర్శించారు. అలాగే కాబోయే వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఖమ్మం పట్టణం, టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో రిటైర్డ్ టీచర్ నాగబత్తిన భాస్కర్ కుమారుడు వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవ రులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రముఖ వ్యాపారవేత్త, మార్కెట్ దిగుమతి శాఖ సీనియర్ సభ్యులు గొడవర్తి రామారావు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా సోమవారం వీడియోస్ కాలనీలోని వారి కుమారుడు స్వగృహంకు వెళ్లి రామారావు చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుమారులు గొడవర్తి శ్రీనివాస రావు, నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సం తాపం, సానుభూతి తెలిపారు. తర్వాత ప్రముఖ ఛాతి వైద్యనిపుణులు డాక్టర్ కిషోర్ బాబు తండ్రి సాతంబేడు ముని రామయ్య ఇటీవల మృతి చెందగా నెహ్రూనగర్‌లోని వారి స్వగృహానికి నామ వెళ్లి రామయ్య చిత్రప టానికి పూలువేసి నివాళులర్పించి, కిషోర్ బాబు కుటుంబ సభ్యులను పరామర్శిం చినారు. కార్యక్రమాల్లో నామతో పాటు కనక`మేడల సత్యనారాయణ, బాణాల వెంకటే శ్వర్లు, గోడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, చావా రాము, చిగురు ప్రభాకర్, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వంరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య కార్యవర్గ సభ్యుల సమావేశం

## రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు



**హైదరాబాద్, అక్టోబర్ 6 (నినాదం):** తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యదర్శి ఖానాలశ్యాంసుందర్‌రావు నివాసంలో జరిగింది. కార్యక్రమంలో నూతనంగా బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘ విధి విధానాలు సమీక్షించారు. జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు లక్ష్మీనరసింహారావు, రాష్ట్ర ఉపకోశాధికారి గూడ రాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి గూడ జయరాం, ఆర్థిక సలహాదారుగా దేసీతారామచంద్ర రావు, మీడియా ఇంచార్జ్ మంత్రిప్రగడ శ్రీకాంత్, మాల్యాల వెంకటేశ్వరరావు, సంఘ సభ్యులు హాజరై సంఘం విధి విధానాలను చర్చించారు. భవిష్యత్ కార్యాచర ణలను మరొక రానున్న సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన వివరాలు రాష్ట్ర మీడియా సమన్వయకర్త మంత్రిప్రగడ శ్రీకాంత్ వెల్లడించారు.

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ఠ



**గుండాల అక్టోబర్ 6 (నినాదం):** మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో కొలువైన 80 సంవత్సరాల చరిత్రగల శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణ పునః ప్రతిష్ఠ సుమారు 15 లక్షల రూపాయలు ఆలయ నిర్మాణ ధర్మకర్తలు పోలు కనకయ్య-రాజేశ్వరి పోలు రమేష్- రేణుక దంపతుల ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ మహోత్సవంలో మహిళలు చిన్నారులు పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ధ్వజారోహణ కార్యక్రమంలో నవధాన్యాలు వేసి శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ధర్మకర్తలు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దీంతోమండల కేంద్రంలో 3రోజులపాటు పండగ వాతావరణం నెలకొంది.



### 8లోపు బ్యాలెట్ పేపర్ల

## ముద్రణకు టెండర్లు దాఖలు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 6(నినాదం):** అక్టోబర్ 8 లోపు స్థానిక సంస్థల (ఎంపీటీసీ, జెడ్పిటిసి) బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఆర్డర్ ఇచ్చిన 4రోజుల లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేయాలని,బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన సింబల్ బ్లాక్స్, పింక్, వైట్ పేపర్ మొదలైనవి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తిగల వారు జెడ్పి సీఈఓ వద్ద 5000 రూపాయల డిడి చెల్లించి టెండర్ ఫారం తీసుకోవాలని, ఆసక్తి గలవారు 50 వేల రూపాయల డిడితో కలిపి టెండర్ ఫారం అక్టోబర్ 8లోపు సమర్పించాలని, అక్టోబర్ 8 సాయంత్రం 4 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో టెండర్ ఓపెన్‌చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కూటమి బహురాజకీయం

### ఏకాకిగా మిగిలిన బిఆర్ఎస్

### బీసీ రిజర్వేషన్‌ని నమ్ముకున్న కాంగ్రెస్

### ఉభయ కమ్యూనిస్టులు చరోదారి

**మణుగూరు ఆగస్టు 6 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో రాజకీయ పార్టీల భవిష్యత్తు, ప్రణాళిక విచిత్రంగా మారింది. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి పార్టీలైన బిజెపి, సిపిఐ, జనసేన పార్టీలు కూటమి రాజకీయం బహు రసవత్రంగామారింది. రాజకీయ స్వలాభం కోసం కొన్ని పార్టీలుబహు రాజకీయాన్ని చేస్తున్నాయి. మరికొన్ని అగ్రపార్టీలకు అడుగుల్లో మడుగులో తుతూ మేకపోతు దాంబీర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. పినపాక నియోజకవర్గంలో ఏడు మండలాల్లో జరిగిన రిజర్వేషన్లతో మింగుడు పడని నేతలకు బీసీ రిజర్వేషన్లు కత్తి మీద స్వాముల తయారైంది. కానీ కాంగ్రెస్ పార్టీ మటుకు బీసీ రిజర్వేషన్‌పై అపార నమ్మకం పెట్టుకొని ఎన్నికల బరిలో దిగింది. స్థానిక పోరులో బిఆర్ఎస్ పార్టీ ఏకాకిగా మిగిలి ఒంటరి పోరుకు సిద్ధమైంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నమ్మక ద్రోహంపై ఎన్నికల జెండాను ఖరారు చేసుకుని ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైంది. ఇదిఇలా ఉంటే ఉభయ కమ్యూనిస్టుల పార్టీల భవిష్య విధానం విచిత్రంగా మారింది. పేరుకే ఉభయ కమ్యూనిస్టులు అయిన పార్టీ ఆశయాలు ఒకటైన సిద్ధాంత పరంగా విడిపోయి చెరోదారి ఎంచుకున్నాయి. సిపిఐ పార్టీ మటుకు కూటమి పార్టీ వైపు మంతనాలు చేస్తూ పొత్తులను కుదుర్చుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తుంది. మిగిలిన సిపిఎం పార్టీ మటుకు కూటమి పార్టీలవైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఒక్కొక్క పార్టీ లావైఖరి ఇలా ఉంటే, ఇక పొత్తుల ఖరారు విషయంలో అన్ని పార్టీలు కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. కాగా పొత్తుల విషయంలో కూడా పార్టీల మధ్య విభేదాలు వచ్చే అవకాశం మెండుగా కనబడుతున్నాయి.

**కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తుల గోల సద్దు మణిగేనా..**

పినపాక నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుండి పార్టీలో అసంతృప్తుల గోల ముదిరిపాకనబడింది. ఇప్పటివరకు అసంతృప్తుల గోలని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ స్థానికుల ఎన్నికల సమరంలో ఒక అడుగు వెనక్కి తగ్గి అసంతృప్తులను బుజ్జగించే ప్రయత్నం ముమ్మరంగా చేసినట్లు తెలుస్తుంది. ఇప్పటికే స్థానిక పోరులో రిజర్వేషన్లపై గుర్రుగా ఉన్న అసంతృప్తినేతలు ఇందులో పెద్ద కుట్ర జరిగినట్లు బహిరంగానే చర్చించుకుంటున్నారు.

కాగా జడ్పీ చైర్మన్ సీటుపై కన్నేసిన అగ్రకులాలకు చెందిన నేతలు గిరిజన ప్రాంతాలకు వెళ్లి పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తీవ్ర అసంతృప్తి గా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా పార్టీలో ఉన్న అసంతృప్తుల గోల ఇప్పట్లో సద్దుమణిగే పరిస్థితి కనుచూపుమేరలో కనపడటం లేదు. ఇదే పరిస్థితి కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే స్ స్థానిక పోరులోసొంతనేతలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

# తిరుగులేని శక్తిగా గెలిచి తీరుతాం..

## జిల్లా కాంగ్రెస్ నేతల ఐక్యతారాగం



**మణుగూరు అక్టోబర్ 6 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని శక్తిగా గెలిచి తీరుతామని జిల్లా కాంగ్రెస్ నేతలు శబ్దం చేశారు. సోమవారం మణుగూరులో హనుమాన్ ఫంక్షన్ హాల లో జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న జిల్లా డీసీసీ అధ్యక్షులు పొదెంవీరయ్య మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని స్థానా లను తిరుగులేని శక్తిగా గెలిపించి తీరుతామని ఆయన పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని మండలాల్లో కార్యకర్తలు ఒకే తాటి పైకి రావాలని పార్టీలో వచ్చే చిన్న చిన్న విభేదాలు టీ కప్పులో తుఫాన్ లాంటివని వాటిని ఇంటి సమస్యగా భావించి పరిష్కరించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం డిసిసి బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్నికలు ఆలస్యం కావడానికి కారణం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కొన్ని డిక్లరేషన్ ఇవ్వడం మేకారణమని ఆయన అన్నారు. దానిలో భాగంగా బీసీలకు 42% డిక్లరేషన్ ఇచ్చిందని, ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్దామని ఉద్దేశంతో ఎన్నికల ఆలస్యం జరిగిందే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశం లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ డిక్లరేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశ పెట్టి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రపతికి గవర్నర్ కి పంపించిన ఇంతవరకు స్పష్టత లేదని ఆయన అన్నారు. బీసీ బిల్లుపై స్పష్టత ఇవ్వని కేంద్రం ప్రభుత్వం ఆ బిల్లును అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని విడుదల చేసింది, అది గిట్టని వారు హైకోర్టుకి, సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగింది ని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వము ఎన్నికల నిర్వహించేందుకే ఎన్నికలకు వెళ్తూ ముందడుగు వేసిందని ఆయన స్పష్టం చేశారు. జరగబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో జడ్పిటీసీ ఎంపిటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ మొత్తం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పినపాక నియో జకవర్గం అంటేనే కాంగ్రెస్ అడ్డా అని కాంగ్రెస్ అడ్డా అంటేనే కాంగ్రెస్ బిడ్డలని ఆయన స్పష్టం చేశారు. పార్టీకి గౌరవం దక్కాలంటే ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీలో చిన్న చిన్నవి విభేదాలు ఉన్న పక్కనపెట్టి అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయాలు వేరు అప్పుడు పరిస్థితులు వేరు నాటి రాజకీయ సమీకరణలు వేరుగా ఉంటాయని ఇప్పుడు ప్రభుత్వాలు సమీకరణాలు పదవులు మారాయి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గౌరవం రావాలన్న గ్రామ స్థాయిలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కష్టపడితేనే పార్టీకి గౌరవం దక్కు తుందని ఆయన అన్నారు. అనంతరం పోటీల్లో నిలబడ్డ అభ్యర్థులు ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచి వార్డ్ మెంబర్ అభ్యర్థుల నుంచి దరఖా స్తులు స్వీకరించారు. సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ చందా లింగయ్య దొర, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ జస్టిస్ గోపాలగౌడ

**వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం**

**ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**

**చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్**





**బెంగళూరు,అక్టోబర్ 6(నినాదం):** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గోపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశం చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించ దానికి ఏపీ మంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి పవన్ కల్యాణ్ ఈ సమస్య పరిష్కరించాలని కోరారు .న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి -సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. చంద్రబాబుతో మాట్లాడి నీటి సమస్యని పరిష్కరిస్తామన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
BADVEL
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 07.01.2026 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Elevated First Floor, D/No 8-1-79 To 79/3,
S.N. Complex, Opp APSRTC Bus stand,
Siddavatam Road, Badvel, Kadapa District,
Andhra Pradesh State, Pin – 516227.
Phone No - 09188903961,
08138909970.
Email id : mgbad2911@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
RAJAMPET
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి 07.01.2026 నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Ground Floor, D/No 2/574,
Sivalayam Veedhi, Near Gandhi Statue,
Rajampet, Annamayya District,
Andhra Pradesh State,
Pin – 516115.
Phone No - 09188903936, 08138909755.
Email id : mgraj1663@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# తిరుపతి ఎస్వీ వర్సిటీకి బాంబు బెదిరింపు

**చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పోలీసుల అప్రమత్తం**

**డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర గాలింపు...తనిఖీలు**



**తిరుపతి,అక్టోబర్ 6(నినాదం):** తిరుపతి నగరంలో మరోసారి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపింది. సిఎం చంద్రబాబు మంగళవారం తిరుపతి పర్యటన నేపథ్యంలో బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. తిరుపతి ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలోనూ తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితోపాటు తిరుమలనూ అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు ..ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా..? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను మరింత పెంచారు.

# నేను దేవుడునని చెప్పినా అమ్మ నమ్మలేదు

**అందుకే అమ్మను దేవుడి వద్దకు పంపించా**

**ప్రొద్దుటూరు హత్యపై పోలీసుల విచారణలో వెల్లడి**

**పోస్ట్‌మార్టమ్ అనంతరం తల్లి అంత్యక్రియలు పూర్తి**




**కడప,అక్టోబర్ 6(నినాదం):** మానసిక స్థితి సరిగా లేని కొడుకు చేతిలో కన్నతల్లిని దారుణ హత్య చేసిన ఘటన ప్రొద్దుటూరులో కలకలం రేపింది. ప్రొద్దుటూరు శ్రీరామ్‌నగర్ కు చెందిన లక్ష్మీదేవి, భాస్కర్ రెడ్డి దంపతులకు యశ్వంత్ కుమార్ రెడ్డి ఒక్కడే కుమారుడు. ఒక్కడే కుమారుడు కావడంతో చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచుకున్న దంపతులు యశ్వంత్ కుమార్ ను బీటెక్ వరకు చదివించారు. బీటెక్ పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఇంతవరకు యశ్వంత్ కుమార్ కు ఉద్యోగం రాలేదు. ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా నాలుగు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోనే ఒక్కడే రూమ్‌లో ఉంటూ ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్నాడు యశ్వంత్ కుమార్. యశ్వంత్ కుమార్ నెల ఖర్చులకు తల్లిదండ్రులు డబ్బు పంపించేవారు. అయితే, ఇటీవల యశ్వంత్ కుమార్ మానసిక స్థితిలో మార్పు గమనించిన తల్లిదండ్రులు యశ్వంత్ కుమార్ ను పలుమార్లు ఇంటికి రమ్మని పిలిచినా రాలేదు. కేవలం డబ్బులు పంపించమని మాత్రమే యశ్వంత్ కుమార్ తల్లిదండ్రులకు ఫోన్ చేసేవాడని పోలీస్ విచారణలో చెప్పినట్లు సమాచారం..తాజాగా ఆదివారం ఉదయం హైదరాబాద్ నుంచి ఇంటికి చేరుకున్న యశ్వంత్ వచ్చిన వెంటనే తాను అడిగిన డబ్బు ఎందుకు పంపించలేదని, తాను ఒక దేవుడునని తాను అడిగినప్పుడు డబ్బు పంపించాలంటూ తల్లితో గొడవపడినట్లు సమాచారం. ఇంట్లోనే పక్క గదిలో స్నానం చేస్తున్న తండ్రి భాస్కర్ ఎందుకు గొడవ పడుతున్నావు అంటూ పక్క గదిలో నుండి బయటకు వస్తున్న క్రమంలో తండ్రిని లోపలికి నెట్టి బయట గడియ పెట్టేశాడు.. ఆ తర్వాత తల్లి లక్ష్మీదేవిని కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని వంట రూమ్ నుంచి ఈడ్చుకుంటూ బయట వరండాలో పడేసి తన గదిలోకి వెళ్లి యశ్వంత్ తలుపులు వేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఇంటి వద్దకు వచ్చి తలుపులు పగలగొట్టి యశ్వంత్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే, తాను ఒక దేవుడిని.. ఈ విషయం తన తల్లికి చెప్తే నమ్మడం లేదని, అందుకే దేవుడు వద్దకే పంపించాను అంటూ యశ్వంత్ కుమార్ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. యశ్వంత్ మానసిక స్థితిపై పోలీసులు విచారణ చేపట్టారు. హైదరాబాద్‌లో యశ్వంత్ పెరిగిన పరిస్థితులు.. గతంలో ఇతని మానసిక స్థితులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. లక్ష్మీదేవి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పజెప్పడంతో సోమవారం ఉదయం లక్ష్మీదేవి మృతదేహానికి బంధువులు అంత్యక్రియలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హంతకుడైన కొడుకును తలకొరువి పెట్టడానికి పంపించాలంటూ పోలీసులను తండ్రి భాస్కర్ కోరారు.

# ముంబై పర్యటనలో మంత్రి నారా లోకేశ్

**టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో భేటీ**

**టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ ఆహ్వానం**



**ముంబయి,అక్టోబర్ 6(నినాదం):** విశాఖ సిఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించ దంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఏపి ఐటి శాఖ మంత్రి లోకేశ్ ముంబైలో పర్య టించారు. ఈ క్రమంలో టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నంలో త్వరలో నిర్వహించ నున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని టాటా గ్రూపు ప్రతిని ధులను ఆహ్వానించారు. అలాగే, ఏపీలో జరుగు తోన్న అభివృద్ధిలో టాటా గ్రూపు భాగస్వామ్యం కావాలని, అన్ని రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈవీల ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాల ని, రూఫ్‌టాప్ సోలార్ అభివృద్ధిలో కలిసి పనిచే యాలని, సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటును పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖలో టాటా ఎలక్సీ సెంటర్ ఏర్పాటు చేయా లని, పలు రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఏర్పాటు ఈ సందర్భంగా కోరారు. శ్రీసిటీలో ఈవీ భాగాలు తయారీ యూనిట్లు స్థాపించాలని కోరారు. భూమి, ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, ప్రత్యేక ప్రోత్సాహకాలను సైతం ఇస్తుందని భరోసా ఇచ్చారు.శ్రీసిటీలో ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కూడా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో ఉత్పత్తి యూనిట్లు ప్రారంభించాలని కోరిన ఆయన.. టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో ఓఎస్ఏటీ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

ముంబయిలో జరిగిన ఈ భేటీలో టాటా పవర్ రెన్యూవబుల్స్ సీఈవో సంజయ్ కుమార్ బంగా, ఇండియా హోటల్స్ ఎండీ పునీత్ ఛత్వాల్, టాటా ఎలక్సి సీఈవో మనోజ్ రాఘవన్, టాటా ఆటో కాంప్ సీఈవో మనోజ్ కోలాత్కర్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సీఈవో సుకరన్ సింగ్, టాటా ఎలక్ట్రానిక్స్ ఎండీ రణధీర్ ఠాకూర్, టాటా కెమికల్స్ ఎండీ ఆర్.ముకుందన్, టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సీఈవో వినాయక్ పాయ్, ఎస్టీటీ టెలివిరీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ సీఈవో బిమల్ ఖండేల్వాల్ పాల్గొన్నారు. అలాగే, గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫాం ఈఎస్ఆర్ గ్రూప్ ఇండియా ఇన్వెస్ట్‌మెంట్స్ అధిపతి సాదత్ షా, డైరెక్టర్ (లీజింగ్) ప్రకృత్ మెహతాతోనూ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ముంబయిలోని తాజ్ ల్యాండ్స్ హోటల్‌లో జరిగిన ఈ భేటీలో ఏపీ సముద్ర ఎగుమతుల కోసం కంటైనర్ స్టేషన్లు, గిడ్డంగుల నిర్మాణం, పోర్టు ఆధారిత లాజిస్టిక్స్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారికి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# వర్షాల వల్లనే టమోటా ధరలపై ప్రభావం

**రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్న**



**అమరావతి,అక్టోబర్ 6(నినాదం):** టమోటా రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాప్తాడు మార్కెట్ లో ఆదివారం టమోటా ధరలు గరిష్టంగా రూ.18, కనిష్టంగా రూ.9, మోడల్ ధర రూ.12 గా ఉన్నాయి. టమోటా రేటు భారీగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వారిని ఆదుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. వర్షాల కారణంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలకు టమోటా ఎగుమతి తగ్గిందని, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని అచ్చెన్న పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్‌కు 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి టమోటా రాదని, దసరా సెలవులు కావడంతో మరొక 10 టన్నులు అదనంగా వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించా మన్నారు. పత్తికొండ మార్కెట్‌లో టమోటాలు సేకరించి చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కి 10 మెట్రిక్ టన్నులు, రైతు బజార్లకు 15 మెట్రిక్ టన్నులు పంపిస్తామన్నారు. టమోటాలకు ట్రెండింగ్ ధరను బట్టి ప్రస్తుతం మంచి ధర లభిస్తోందన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే అన్ని విధాలుగా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాప్తాడు మార్కెట్‌లో నిన్న టమాటా ధరలు గరిష్టం రూ.18 కాగా.. కనిష్టం రూ.9గా ఉందన్నారు. 30 నుంచి 40 మెట్రిక్ టన్నులకు మించి కర్నూలు జిల్లాలోని పత్తికొండ మార్కెట్‌కు సరకు రాదన్నారు. దసరా సెలవుల దృష్ట్యా మరో 10 టన్నుల టమాటా అదనంగా చేరిందని తెలిపారు. రోడ్లపై రెండో గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించారన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు వర్షాల వల్ల ఎగుమతి తగ్గిందన్న ఆయన.. ఎడతెరిపిలేని వర్షాలతో టమాటా అమ్మకాలు మందగించాయని తెలిపారు.

## ఎనికేపాడులో అగ్నిప్రమాదం

**-ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి**

**-సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం**

**విజయవాడ,అక్టోబర్ 6(నినాదం):** విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఎనికేపాడులోని ఓ ప్రముఖ కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలు నిల్వచేసే గోదాంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంటలు ఎగిసిపడితుండటంతో విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు అగ్నికి ఆహుతి అయినట్లు తెలుస్తోంది. భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రాంతాలను పొగ కమ్మేసింది. పొగ ధాటికి స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. స్థానికులను ప్రమాదం జరిగిన ప్రాంతం నుంచి దూరంగా పంపించివేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. వెంటనే నిర్వాహకులు అగ్నిమాపక అధికారులకు, పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం అందటంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు ఫైర్ సిబ్బంది. ఈ అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.5 కోట్లకు పైగా ఆస్తినష్టం జరిగి ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

## కురుపాం గిరిజన పాఠశాలను పరిశీలించిన మంత్రి

**-బాలికల అస్వస్థతపై నివేదిక ఇవ్వాలని అచ్చన్న ఆదేశం**

**కురుపాం,అక్టోబర్ 6(నినాదం):** పార్వతీపురం మన్యం జిల్లాలో ఇన్‌ఛార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. కురుపాం గిరిజన పాఠశాలను సందర్శించారు. విద్యార్థినుల అస్వస్థతకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ ఘటనపై వైద్య, గిరిజన, సంక్షేమ శాఖ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. బాలికల అస్వస్థతకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఘటనను సీఎం పర్యవేక్షిస్తున్నారని.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విశాఖపట్నం కేజీహెచ్, పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## సంతపేట మార్కెట్‌ను సందర్శించిన మంత్రి నారాయణ



**నెల్లూరు,అక్టోబర్ 6(నినాదం):** నెల్లూరులోని సంతపేట మార్కెట్‌ను మంత్రి నారాయణ పరిశీలించారు. వ్యాపారులను పరా మర్శించి వారికి భరోసా ఇచ్చారు. అగ్నిప్రమాదం గురించి తనకు తెలియగానే అధి కార యంత్రాం గాన్ని అప్ర మత్తం చేశానన్నారు. ప్రమాదా నికి గురైన దుకాణాలను పరిశీ లించినట్లు ఆయన తెలిపారు. బాధితులకు పరిహారం కూడా త్వరలోనే అంద జేస్తామని వెల్లడించారు. మార్కె ట్‌లో వ్యాపారులకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

## కంచరపాలెంలో దొంగల బీభత్సం

**-బంగారం,నగదు దోచుకున్న దొంగలు**



**విశాఖపట్నం,అక్టోబర్ 6 (నినాదం):** విశాఖపట్నంలో భారీ చోరీ జరిగింది. నగరంలోని రెడ్డి కంచరపాలెంలో దొంగలు బీభత్సం సృష్టించారు. జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఇంట్లోకి దుండగులు చొరబడి 12 తులాల బంగారం, రూ.3లక్షల నగదు, కారుతో పరారయ్యారు. ఆది వారం అర్ధరాత్రి దాటాక ఒంటి గంట సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న వృదు రాలు, ఆమె మనవడి కాళ్లు, చేతులు కట్టేసి దోపి డీకి పాల్పడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. దొంగలు తీసుకెళ్లిన కారును మారికవలస వద్ద గుర్తించారు. దుండగల ఆచూకీ కోసం చోరీ జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## ఏపీఈడబ్ల్యూఐడీసీ వీజేఏ సంస్థ

# అభివృద్ధి దిశగా నిర్ణయాత్మక ముందడుగులు!




**హైదరాబాద్,(నినాదం):** ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్‌గా ఎస్. రాజశేఖర్ అధ్యక్షతన మేనేజింగ్ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘ చర్చ జరిపినట్లు రాజశేఖర్ తెలిపారు. సంస్థ అభివృద్ధి, సిబ్బంది సంక్షేమం, పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగు పరచే కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సమగ్ర శిక్ష ఇంజనీరింగ్ విభాగాన్ని ఏపీఈడబ్ల్యూఐడీసీలో విలీనం, సిబ్బందికి వేతన వృద్ధి ,కాంట్రాక్ట నియామకాలకు ఆమోదం, సైట్ ఇంజనీర్లకు స్థిర ప్రయాణ భత్యం (ఎఫ్‌టీఏ) మంజూరుతోపాటు, టెక్నికల్ అడ్వైజర్లు, కన్సల్టెంట్లు , రిటైర్డ్ సిబ్బందిని నియామకానికి అంగీకారం. అలాగే ఈపీఎఫ్ వడ్డీ, జరిమానా రద్దు ధృవీకరణ, సర్వీస్ రూల్స్‌లో సవరణలు, చీఫ్ ఇంజనీర్ పోస్టును నేరుగా భర్తీ చేయడం, రిటైర్డ్ ఉద్యోగులకు రికార్డ్ అధికారాల మంజూరు, ఎంబీవంటీ ఫేజ్-2 పనులకు పీఎస్ చార్జీలను 7%కి పెంపుపై మొదలైన నిర్ణయాలు ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాలు ఏపీఈడబ్ల్యూఐడీసీ స్థాయిని మరింతగా పెంచుతూ, ఉద్యోగుల నిబద్ధతను బలోపేతం చేస్తాయన్నారు.

# కార్యరూపం దాల్చేలా పోలవరం పనుల నిర్వహణ

**రూ. 900 కోట్లతో నిర్వాసితులకు పునరావాసం**

**వచ్చే మే నెల చివరి వరకు 28,946 మందికి లబ్ధి**

**కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో మంత్రి నిమ్మల చర్చలు**




**న్యూఢల్లీ,అక్టోబర్ 6(నినాదం):** పడకేసిన పోలవరం పనులను కార్యరూపం దాల్చేలా పనిచేస్తున్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుఅన్నారు. 2026 మే నెల చివరి వరకు 28,946 మందికి రూ. 900 కోట్లతో పునరావాసం కల్పిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. 2027 మార్చి వరకు పోలవరం నిర్వాసితులను పునరావాసం పూర్తి చేస్తామని తెలిపారు. తాజాగా ఢల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో భేటీ అయ్యారు. పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పెండిరగ్ డిజైన్స్ అనుమతులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. పోలవరం పనులు జరుగుతున్న తీరు పట్ల కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కేంద్రం పోలవరం నిర్మాణానికి ఇచ్చే ప్రతి రూపాయిను సద్వినియోగం చేస్తున్నామని తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి ప్రధాని చేతుల మీదుగా పోలవరాన్ని జాతికి అంకితం చేసేందుకు ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పర్యవేక్షించడానికి కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను ఆహ్వానించినట్లు చెప్పారు. బీహార్ ఎన్నికల తర్వాత ఆయన వస్తానని చెప్పారన్నారు. 7.2లక్షల ఎకరాలకు కొత్తగా నీరు అందించే ప్రాజెక్టు పోలవరం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.

25.03 లక్షల ఎకరాలకు స్థిరీకరణ అందించే ప్రాజెక్టు పోలవరం అన్నారు. 960 మెగావాట్ల విద్యుత్ అందించే ప్రాజెక్టు పోలవరంను గత ప్రభుత్వం హయాంలో అనిశ్చితిలోకి నెట్టివేసింది. కూటమి ప్రభుత్వం లో పోలవరానికి అమితమైన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఏపి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ వల్ల పనులు తిరిగి వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఏపి సీఎం నిర్దేశించిన 2027 లక్ష్యానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. వర్షాకాలంలో కూడా డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. చిత్తశుద్ధి తో పనులు పూర్తి చేస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం 2019లో కూడా కొనసాగినట్లయితే ఇప్పటికే పోలవరం పనులు పూర్తయ్యేయి. గత ప్రభుత్వ హయాంలో 17 నెలల పాటు పోలవరం పనులు జరగలేదు. డయాఫ్రం వాల్ దెబ్బ తినడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణం. రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేశారు. కేంద్రం హెచ్చరికలను పట్టించుకోకుండా జగన్ సర్కార్ పోలవరం ప్రాజెక్టును రివర్స్ టెండరింగ్ పేరుతో అడ్డుకుంది. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే మా ప్రభుత్వం చేసిన పనులను ప్రజలు గుర్తించాలి. 900 కోట్ల వ్యయంతో డయాఫ్రం వాల్ నిర్మాణం కొత్తగా చేపట్టాల్సిరావడానికి కారణం జగన్ సర్కార్ నిర్వాకం! గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని మంత్రి వ్యాఖ్యానించారు.

ఎడిటోరియల్

రాష్ట్రాలను మింగేస్తున్న

# ఉచిత పథకాలు !

ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా.. తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఏపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి. ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్లడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఏపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఏపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్దీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనికీ డబ్బులు లేకుండా వడ్డలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.



# కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

## కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి

## ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి

### పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్

**విజయవాడ,అక్టోబర్6 (నినాదం):** కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాం గాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందా మని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభు త్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. గురుకులాల పేరు చెబి తేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్,అక్టోబర్6(నినాదం):** అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలుసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రశేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుంబంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్టు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్టు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.

# కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

## మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు

### పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన




కడప,అక్టోబర్6 (ఆర్ఎన్ఎ): మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారు జాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడు తున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గతవారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు.

సోమవారం తెల్లవా రుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సల వరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకా నగరం, జడ్జీగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గతవారం రోజులుగా సాగు చేసిన పం టలు నేలపాలయ్యాయి.సాగుఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతు దని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభు త్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఆదికవి మహర్షి వాల్మీకి

(07 అక్టోబర్ "వాల్మీకి జయంతి" సందర్భంగా)



సంస్కృత సాహిత్యంలో తొలి కవి, రామాయణ మహా కావ్య సృష్టి కర్త అయిన మహర్షి వాల్మీకి గొప్ప రచయిత, ప్రఖ్యాత ఋషి. శ్రీ రామచంద్రస్వామి కథను సంస్కృతంలో ఏడు కాండాలుగా విభజించి 24,000 శ్లోకాలలో వర్ణించినా దైవ సమానుడు వాల్మీకి జయం తిని 07 అక్టోబర్ 2025న భక్తి శ్రద్ధలతో పర్వదినం వలె జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. హిందు కాలపట్టిక ప్రకారం, వాల్మీకి జన్మదినం అశ్విని మాసం లోని పూర్ణిమ తిథి నాడు వస్తుంది. ఈ రోజున "శరద్? పూర్ణిమ"లేదా "పర్గత్ దివస్"గా కూడా జరుపుకుంటాం. ప్రచేతస అనే మునికి జన్మించిన వాల్మీకి తొలినాళ్లలో రత్నాకర్ అనబడే దారి దోపిడీదారుగా జీవించే వాడు. ఒకసారి వాల్మీకి ప్రేమలో ఉన్న జంట పక్షులను వేట గాడు బాణం వేసి చంపడం చూసాడు. ఈ హృదయవి దారక ఘటన వాల్మీకి మనసును మార్చి వేసి, బాధతో ఒక శ్లోకం ఉచ్చరించాడు. అదే సంస్కృతంలో తొలి శ్లోకంగా పరిగణిస్తారు. తన పాపాలకు పశ్చాత్తాపపడి, వాల్మీకి పేరుతో రచయితగా ఉద్భవించాడు.

**లవకుశలకు రామాయణ బోధన:**

హిందూ పురాణాల ప్రకారం వాల్మీకి ఒక భగవంతుడి రూపం. తొలి మహా కావ్యంగా రామాయణానికి పేరు ఉన్నది. శ్రీ రాముడి కుమారులైన కుశ లవులు వాల్మీకి మొదటి శిష్యులు. సాధువు వాల్మీకి ఈ సోదర ద్వయానికి రామాయణాన్ని బోధించాడు. నారదుడి బోధనలతో రామ భక్తుడిగా మారి తపస్సు చేయడం, ఆయన శరీరం చీమల పుట్టతో కప్పి వేయబడడం, అనంతరం మహర్షిగా మారి రామాయణ ఇతిహాస కావ్యం రాయడం జరిగింది. చీమల పుట్టలోంచి జన్మించిన కారణంగా వాల్మీకి అను పేరుతో పిలవడం ప్రారంభమైంది. వాల్మీకి జయంతి సందర్భంగా శోభ యాత్రలు, వాల్మీకి చిత్రపటానికి పూజలు, భక్తిగీతాలతో ఊరేగింపులు, రామాయణ శ్లోక పఠనాలు, దానధర్మాలు లాంటి కార్యక్రమాలను చేయడం పరిపాటిగా వస్తున్నది.

శ్లోకమనే ప్రక్రియను కనుగొన్న భారతీయ ఋషి వాల్మీకి. సీతను తన ఆశ్రమంలో ఆశ్రయం కల్పించడం, లవకుశలకు రామాయణాన్ని బోధించడం జరిగింది. కాలానికి మించిన శక్తివంతమైన దేవత లేదని, ఏది అతిగా చేసినా దుఃఖానికి హేతువు అవుతుందని బోధించిన వాల్మీకి మహర్షి జీవితం, ఆయన కలం నుంచి జాలువారిన రామాయణ మహా కావ్యం మనకు సన్మార్గాలను చూపాలని కోరుకుందాం, వాల్మీకి రచించిన రామాయణ శ్లోకాలను నిత్యం పఠిద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

## విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం...

# పైడితల్లి సిరిమానోత్సవం

### నేడు విజయనగరంలో పైడితల్లి ఉత్సవాలు



విజయనగరం సిరిమానోత్సవం అతిపెద్ద వేడుక. సిరిమానోత్సవం రాష్ట్ర పండుగ. విజయనగర రాజుల ఆధ్యాత్మిక వైభవం... పైడితల్లి ఉత్సవాలకు తలమానికం. రెండున్నర శతాబ్దాలకు పైబడి నిరంతరాయంగా సిరిమానోత్సవం జరుగుతోంది. ఏటికేడాది పైడితల్లిని దర్శించువచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఉత్తరాంధ్రుల కల్పవల్లి, విజయనగరం ప్రజల ఇలవేలుపు శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు తలమానికం సిరిమానోత్సవం. ప్రధానంగా ఈ ఏడు అక్టోబర్ 7న మంగళ వారం సిరిమానోత్సవం జరుపుకుంటారు.

268 ఏళ్ల క్రితం విజయనగరం సంస్థానానికి నాటి రాజు పెద విజయరామరాజు చెల్లెల్నే పైడిమాంబగా చెబుతారు. తాను దేవతగా అవతరించానని, తన ప్రతిమ పెద్ద చెరువులో వెలసి ఉందని, ఆ విగ్రహాన్ని బయటకు తీసి ప్రతిష్ఠించి పూజలు చేయాలని చెప్పి అదృశ్యమయినట్టు, ఆ విగ్రహాన్ని బయటకు తీసి ఆ పెద్ద చెరువు ఒడ్డునే వనం గుడిగా ఆలయం నిర్మించి ప్రతిష్ఠించి పూజలు చేసినట్లు చరిత్ర చెపుతోంది. ప్రస్తుతం ఉన్న మూడు లాంతర్ల సెంటర్ దగ్గర మరో ఆలయం కట్టారు. దీనినే చదురుగుడి అంటారు. ఇలా పైడిమాంబ నిత్యపూజలు అందుకునే పైడితల్లిగా అవతరించారు. రెండు ఆలయాలైన వనం గుడి, చదురు గుడిలో ధ్వజ స్తంభాలుండవు. పైడితల్లి అమ్మవారు ధ్వజ స్తంభాన్నే సిరిమాను రూపంలో ప్రజల దగ్గరికి తీసుకుని వెళ్తారు. పైడి తల్లి పూజరిని అవహించి ప్రజలకు, రాజ కుటుంబీకులకు ఆశీర్వాదం అందిస్తారు.

పైడితల్లి ఉత్తరాంధ్రుల కల్పవల్లిగా పూసపాటి రాజుల ఇలవేల్పుగా భాసిల్లుతోంది.పైడితల్లి అమ్మవారి దేవాలయం విజయనగరం మూడు లాంతర్లు కూడలి వద్ద 1757లో నిర్మించారు. 1758లో ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు నేటివరకూ సుమారు శతాబ్దాలుగా నిరాటంకంగా కొనసాగుతున్నాయి. క్రీ.శ. 1757 ధాత నామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగళవారం విజయనగరం పెద్ద చెరువులోంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పలస్వామీ నాయుడు అనే వ్యక్తి పైకి తీశారు. ఆయనే అమ్మవారికి తొలిపూజారి అయ్యాడు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ కుటుంబానికి చెందినవారే వంశపారం పర్యంగా పూజారులుగా ఉంటున్నారు. ప్రస్తుత పూజారి ఏడో తరంవాడు. ఈపూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆశీర్వదిస్తారు. అమ్మవారుగా కొల వబడుతున్న పైడితల్లి విజయనగరం పూసపాటి రాజవం శీయులు పెదవిజయరామరాజు చెల్లెలు.పసిప్రాయం నుండి అధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది. అన్న పొరుగు రాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమెను కలతపెట్టింది. బుస్సీకుట్రకు లొంగిపోయిన విజయరామరాజు చెల్లెలి యుద్ధ నివారణ ప్రయత్నాల్ని లెక్క చేయలేదు.

1757 వరకు బొబ్బిలి, విజయనగరం రాజుల మధ్య స్నేహం కొనసాగింది. ఆ సమయంలో బొబ్బిలి రాజుగా రాజా గోపాలకృష్ణ రంగారావు, విజయనగరం రాజుగా పూసపాటి పెద విజయరామరాజు ఉండేవారు. ఈ రెండు రాజ్యాల సరిహద్దు వాగుల్లోని నీటి వాడకం విషయంలో వివాదం తలెత్తింది. అది యుద్ధానికి దారి తీసింది. అదే బొబ్బిలి యుద్ధం. ఆ యుద్ధంలో వెలమ వీరులు తమ పౌరుష ప్రతాపాల్ని పణంగా పెట్టి విజయమో వీర స్వర్గమో అన్నట్లు పోరాడారు. విజయం విజయ రామరాజునే వరించింది. పెద విజయరామరాజు చెల్లెలు పైడిమాంబ మరణమే సిరిమానోత్సవానికి నాంది పలికినట్లుగా చెపుతారు. పైడిమాంబ చిన్నతనం నుంచి అమ్మవారి భక్తురాలు. యుద్ధం ఇరు వంశాలకు మంచిది కాదని అపాలని ఆమె చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. తన అన్న పెద విజయ రామరాజును హతమార్చేందుకు జరుగుతున్న కుట్రను తెలియ చేసేందుకు బయలుదేరిన పైడిమాంబకు తాండ్ర పాపారాయుని చేతిలో పెద విజయరామరాజు మరణించారనే వార్త తెలుస్తుంది.




యుద్ధం ఆపేందుకు తాను చేసిన ప్రయత్నాలు వృథా కావడం, ఆ యుద్ధంలోనే తన సోదరుడు మరణించడం ఆమె తట్టుకోలేక పోతుంది. తన మరణంతో నైనా యుద్ధానికి ముగింపు పలికి సామరస్యంగా ఉండాలని కోరుకుంటూ%ొ%తాను విగ్రహంగా మారి%ొ%దేవిలో ఐక్యమై పోతున్నానని చెప్పి ఆమె పెద్ద చెరువులో దూకి మరణిస్తుంది. ఇదే సిరిమానోత్సవం జరగడానికి కారణమైన తొలి సంఘటనగా భావిస్తారు. అప్పటినుండి ఆమెను అమ్మవారిగా కొలుస్తూ ప్రతి ఏటా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాన్ని తిలకిస్తే కోరిన కోర్కెలు ఈడేరు తాయని భక్తుల నమ్మకం. అందువల్లనే దూర ప్రాంతాల భక్తులు సైతం ఆ రోజున పట్టణానికి చేరుకుంటారు. సిరిమానోత్సవం రోజున ఆలయ పూజారిలోకి అమ్మవారు ప్రవేశించి ఊరేగుతారని భక్తుల నమ్మకం. సిరిమాను ఉత్సవంలో అమ్మవారిని దర్శించిన వారికి కోరిన కోర్కెలు తప్పక నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.సిరిమానోత్సవం ప్రధానంగా రైతుల పండుగ. రైతులు పాడిపంటలు బాగా ఉండాలని కోరుకుంటూ భూమి పూజ చేస్తుంటారు.ఉత్సవం ముగిసిన తర్వాత సిరిమానును చిన్నచిన్న ముక్కలుగా చేస్తారు. దానిని రైతులు తీసుకుని వాటిని ఇంట్లో ఉంచుకుని పూజలు చేస్తారు. కొందరు తమ పొలంలో పూజించే చోట ఉంచుతారు. అలాగే విత్తనాలతో పాటు పొలంలో వీటిని విసురుతారు. అలా చేస్తే మంచి పంటలు పండుతాయని నమ్మకం. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉత్సవాన్ని చూసేందుకు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీస్‌ఘడ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్ నుంచి కూడా భక్తులు తరలి వస్తారు.

ప్రధానంగా, మంగళ, బుధవారం నాడు ప్రధాన ఘట్టాలైన తొలేళ్లు, సిరిమాను ఉత్సవాలు జరగనున్నాయి. లక్షల మంది భక్తులు వచ్చే ఈ ఉత్సవాల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. పైడితల్లి అమ్మవారి జాతర ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు శాఖ సమాయత్తమైంది. సిరిమానోత్సవ నిర్వహణకు వేలాది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించ నున్నారు. విజయనగరంలో కొలువైన ఉన్న శ్రీపైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సెప్టెంబరు 12 , చదురు, వనంగుడి వద్ద పందిరిరాటతో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అక్టోబరు 22 వరకు మండల దీక్షలు ఉంటాయి. అక్టోబర్ 6తోలేళ్ల ఉత్సవం, అక్టోబర్ 7 మంగళవారం అమ్మవారి సిరిమానోత్సవం జరుగుతుంది. అక్టోబరు 14 మంగళవారం తెప్పోత్సవం, ఉయ్యాల కంబోత్సవం నిర్వహిస్తారు. చివరి రోజు వనంగుడిలో చండీహోమం, పూర్ణాహుతితో దీక్షలు ముగుస్తాయి. 6న అమ్మవారి తొలేళ్ల ఉత్సవం జరగగా, మంగళవారం (7న) నాడు ప్రధాన ఘట్టమైన సిరిమాను సంబరం జరగనుంది. సిరిమాను ఉత్సవం కోసం అవసరమైన చింతచెట్టును గుర్తించారు. ఈ చెట్టుకు శాస్త్రోక్తంగా పూజలు చేసి, విజయనగరం తీసుకొచ్చారు. ఇప్పటికే గుర్తించిన చెట్టును విజయనగరం హుకుం పేటలో సంప్రదాయబద్ధ రీతిలో సిరిమానుగా మలిచారు.

అమ్మవారి ఉత్సవాలలో ప్రధాన ఘట్టాలైన తొలెళ్లోత్సవం, సిరిమాను ఉత్సవం తర్వాత తెప్పోత్సవం జరగనుంది. చివరిగా అమ్మవారి ఉయ్యాల కంబాల ఉత్సవంలో ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలు ముగియనున్నాయి. పూసపాటి రాజుల ఆడపడచు అయిన పైడితల్లి అమ్మవారి జాతరను ప్రతీ ఏడాది అంగరంగవైభవంగా నిర్వహిస్తుంటారు. ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తలైన పూసపాటి రాజవంశీయులు అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## స్థానిక సమరం

# శీతల వాతావరణం

### రిజర్వేషన్ల చిచ్చుతో నేతల ఉత్సాహం మాయం!

### ఓ వర్గానికి రిజర్వేషన్ల పెంపుతో ఇతరుల్లో నిరాశ


తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు గడువు తేదీలు ప్రకటించినప్పటికీ, రాజకీయ వాతావరణం గతంలో మాదిరిగా కాకుండా నిశ్శబ్దంగా, కళావిహీనంగా మారింది. ప్రతి పల్లెటూరు, పట్టణ ప్రాంతం పండుగ వాతావరణాన్ని తలపించేలా ఉండే స్థానిక ఎన్నికల హడావుడి ఈసారి పూర్తిగా కరువయ్యింది. ఎన్నికలు వస్తున్నాయంటే రోజుల ముందు నుంచే ఊరూవాడా పార్టీ జెండాలు, గెట్టు గజాలతో (ప్రచార అలంకరణలతో) సందడిగా మారే వాతావరణం ఎక్కడా కనిపించడం లేదు. ఈ ఉత్సాహం లేమి వెనుక దాగి ఉన్న అసలు కారణం, ఒక ప్రత్యేక వర్గానికి (ఉదా: బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి వర్గాల స్థానాలు కాకుండా కొత్తగా పెంచిన వర్గానికి) రిజర్వేషన్లు అనూహ్యంగా పెరగడంతో, మిగిలిన కులాల వర్గాల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తి అని రాజకీయ విశ్లేషకులు ఘాటుగా చెబుతున్నారు.

**రిజర్వేషన్ల ప్రభావం.. ఆశావహుల ఆశలు ఆవిరి**

స్థానిక సంస్థల ఎన్నికలు అంటేనే, దశాబ్ద కాలంగా అధికార ఆశలు పెంచుకున్న నాయకులకు రాజకీయ పునాది. ఒక వర్గానికి రిజర్వేషన్లు పెరగడంతో, తాము ఎన్నో ఏళ్లుగా కష్టపడి బలోపేతం చేసిన గ్రామాల్లోని మండల, జిల్లా పరిషత్తుల స్థానాలు చేజారిపోయాయి. ఈ ఇతర వర్గాలకు చెందిన నాయకులు తమ కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందని, భవిష్యత్తులో శాసనసభ సభ్యుని టికెట్‌కు మార్గం సుగమం అవుతుందని ఆశించినా, ఈ మార్పుతో వారి కలలు ఒక్కసారిగా కల్లలయ్యాయి. తమ స్థానాలు వేరే వర్గానికి కేటాయించబడటంతో,పోటీ చేయాలని గట్టిగా నిర్ణయించుకున్న నాయకులు నిస్సత్తువకు లోనయ్యారు. రిజర్వేషన్ల శాతంమారడంతో, ఎన్నికల్లో గెలిచి తమ బలాన్ని నిరూపించుకోవాలనుకున్న బలమైన పోటీదారులు ఇప్పుడు అటువైపు మొగ్గు చూపడం లేదు. తమకు పోటీ చేసే అవకాశం లేనప్పుడు, వేరొకరి కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి, ప్రాణం పెట్టి ప్రచారం చేయాలనే ఉద్దేశం క్షేత్రస్థాయి కార్యకర్తల్లో సన్నగిల్లింది. గతంలో ఎన్నికల నియమావళి అమలు కాకముందే మందు-బిర్యానీ విందులు ఏర్పాటు చేసుకునే సంస్కృతి కూడా ఇప్పుడు కనిపించడం లేదు.

**న్యాయ వివాదాలు- ప్రచారానికి అడ్డుకట్ట"**


ఈ నిరాసక్తతకు, రిజర్వేషన్లపై రాష్ట్రవ్యాప్తంగా సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు), ఉన్నత న్యాయస్థానాలలో (హైకోర్టులలో) దాఖలైన విజ్ఞప్తులు మరింత ఆజ్యం పోశాయి. రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలు, మూడు అంచెల పరిశీలన (ట్రిపుల్ టెస్ట్) వంటి నిబంధనలను పాటించడంలో చేసిన లోపాలే ఈ న్యాయపరమైన వివాదాలకు దారితీశాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "ఇప్పటికిప్పుడు డబ్బు ఖర్చు చేసి ప్రచారం మొదలుపెట్టినా, న్యాయస్థానం తీర్పుతో ఎన్నికలు నిలిచిపోతే లేదా రిజర్వేషన్లు మళ్లీ మారితే పరిస్థితి ఏంటి?" అనే భయం గెలుపుపై ఆశలు పెట్టుకున్న కొద్దిమంది నాయకులను కూడా వేధిస్తోంది. ఈ న్యాయపరమైన చిక్కులే, ఎన్నికల తేదీలు ప్రకటించినా, నేతలందరినీ సంబరాలు చేసుకోకుండా, ప్రచారంలోకి దూకకుండా నిలువరిస్తున్నాయి.



**నాయకత్వ వైఫల్యం- డీలా పడిన వాతావరణం**

ఈ పట్టు సడలిన వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకత్వం పూర్తిగా విఫలమైందనే విమర్శలు బలంగా ఉన్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ 'ఆరు హామీల' ప్రచారంతో ప్రజల దృష్టిని మళ్లించాలనుకున్నా, తమకు పోటీ చేసే అవకాశం లేని చోట, స్థానిక నాయకులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఉత్సాహం చూపడం లేదు. మరోవైపు, రిజర్వేషన్ల అంశాన్ని ప్రతిపక్షాలు ప్రధాన ఆయుధంగా మార్చుకోలేకపోతున్నాయి. అసంతృప్తితో ఉన్న బలమైన ఇతర వర్గాల నాయకులను తమ వైపు తిప్పుకోవడంలో ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా వెనుకబడటంతో, క్షేత్రస్థాయి రాజకీయం పూర్తిగా గందరగోళంలో పడింది. ఈ 'ఉత్సాహం లేని' వాతావరణం పరోక్షంగా ఓటర్లపైనా ప్రభావం చూపుతోంది. గతంలో మాదిరిగా ఓటుహక్కు వినియోగంపై ఉండే తీవ్రమైన ఆసక్తి, చర్చా సంస్కృతి ఈసారి మందగించాయి. ఇది కేవలం ఎన్నికల నిస్సత్తువ మాత్రమే కాదు, ఇది రాష్ట్ర రాజకీయ చరిత్రలో అధికార, ప్రతిపక్షాలు తమ పట్టు కోల్పోతున్న కీలకమైన పరిణామంగా చూడాలి.

ఈ పరిణామాలు కేవలం నాయకుల అసంతృప్తికి సంబంధించినవి మాత్రమే కాకుండా, ఇది స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి, నిధులు, అభివృద్ధి సక్రమంగా ప్రజలకు చేరడానికి సంబంధించిన అంశంగా మారింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా గుంభనంగా, ఉత్సాహం లేకుండా సాగుతున్న ఈ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ... రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే ఒక కీలకమైన మలుపు కాబోతోందని, ఈ నిశ్శబ్దం రేపటి రోజున పెద్ద రాజకీయ తుఫానుకు సంకేతం కావచ్చని రాజకీయ విశ్లేషకులు ఘాటుగా హెచ్చరిస్తున్నారు.



వెంకగారి భూమయ్య
సీనియర్
జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

## తలకట్టుతో తలెత్తి నిలిచిన
## భాష తెలుగు భాష




మల్లెల పరిమళం నా మాతృభాష
తేనె తీయదనం నా తెలుగు భాష
పాల కమ్మదనం గల కమ్మనైన భాష
అమృతం కన్నా మధురమైన భాష
తలకట్టుతో తల ఎత్తి నిలిచిన భాష
రవితేజంతో తేజరిల్లిన భాష
పదం పలికితే అధరమే మధురమయ్యే భాష
పద పారిజాతాలతో పరిమళించిన భాష
తామరాకు మీది నీటి బొట్టులా తళుక్కు మన్న భాష
అజంతాల పదవీణతో సరిగమలు పలికిన భాష
యువతకు భవితనిచ్చే భాష
ఉషస్సుకి ఊపిరి నిచ్చే భాష
ప్రపంచంలోనే రెండవ ఉత్తమలిపిగా పేరొందిన భాష
త్రిమూర్తులు జ్ఞానపీఠలుగా వర్ధిల్లుతున్న భాష
ప్రాచీన హోదాతో మరపురాని
ఘట్టమైన భాష మన తెలుగు భాష.



డా. పి. విజయకుమార్
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ,
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం.

### కళ్లు ఆరోగ్యంగా ఉండి...
## కంటి చూపు మెరుగుపడాలంటే...



పూర్వం ఒకప్పుడు మనుషులకు వయస్సు మీద పడితేనే కంటి చూపు కాస్త మందగించేది. వృద్ధాప్యంలోనూ చాలా మందికి కంటి చూపు స్పష్టంగా ఉండేది. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులోనే చాలా మందికి కంటి చూపు మందగిస్తోంది. చిన్నారులు సైతం కళ్లద్దాలను ఉపయోగిస్తున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే కంటి చూపు మందగించడానికి ప్రధానంగా మనం తీసుకునే ఆహారమే ముఖ్య కారణమని వైద్యులు అంటున్నారు. మనం తీసుకునే ఆహారాల వల్ల కంటి చూపు దెబ్బ తింటుందని వారు చెబుతున్నారు. అనారోగ్య కరమైన కొవ్వులు ఉండే ఆహారాలను ప్రస్తుతం చాలా మంది తింటున్నారు. వేపుళ్లు, ప్రాసెస్ చేయబడిన ఆహారాలు, మాంసం వంటి వాటిని అధికంగా తింటున్నారు. వీటిల్లో ఉండే అనారోగ్యకరమైన కొవ్వులు రక్త నాళాల్లో పేరుకుపోతాయి. ఇవి కళ్లకు రక్త సరఫరాను తగ్గిస్తాయి. దీని వల్ల కళ్లకు కావల్సిన పోషకాలు లభించవు. దీంతో కంటి చూపు మందగిస్తుంది. ఇలా మనం తీసుకునే ఆహారాలు కంటి చూపు లోపించేందుకు కారణమవుతున్నాయి.


**ఈ ఆహారాలు మానేయాలి..** వైట్ బ్రెడ్, పాస్తా, చక్కెర పానీయాలు, బేకరీ ఆహారాలను తీసుకుంటే షుగర్ లెవల్స్ అమాంతం పెరుగుతాయి. దీర్ఘకాలంలో షుగర్ లెవల్స్ అధికంగా ఉంటే కళ్లలో ఉండే రెటీనాలోని చిన్నపాటి రక్తనాళాలు దెబ్బ తింటాయి. దీని వల్ల డయాబెటిక్ రెటినోపతి వస్తుంది. దీంతో క్రమంగా కంటి చూపు మందగిస్తుంది. కనుక ఈ ఆహారాలు కూడా కంటి చూపు దెబ్బ తినేందుకు కారణం అవుతున్నాయి. ప్రస్తుతం చాలా మంది ఉప్పును కూడా అధికంగా తీసుకుంటున్నారు. దీని వల్ల బీపీ పెరుగుతుంది. బీపీ పెరిగితే కంటి రెటీనాపై ప్రభావం పడుతుంది. దీర్ఘకాలంలో ఇది కళ్లలో ద్రవాలు పేరుకుపోయేలా చేస్తుంది. దీని కారణంగా కళ్ల చుట్టూ వాపులకు గురవుతాయి. ఇది కూడా కంటి చూపుపై ప్రభావం చూపిస్తుంది. మద్యం అధికంగా సేవించే వారు తరచూ డీహైడ్రేషన్ బారిన పడుతుంటారు. దీని వల్ల కళ్లు తరచూ పొడిబారుతుంటాయి. దీర్ఘకాలంలో ఇది కంటి చూపు మందగించేందుకు, కళ్లలో శుక్లాలు ఏర్పడేందుకు కారణం అవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కంటి చూపు మందగిస్తుంది.

**వీటిని తీసుకోవాలి..** కంటి చూపు పెరిగేలా చేసేందుకు కూడా మనం ఆహారాలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి ఉంటుంది. ముఖ్యంగా విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఇవి కంటి సమస్యలను తగ్గిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. పాలకూర, తోటకూర, పుదీనా, కొత్తిమీర వంటి ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకుంటే లుటీన్, జియాజాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి హానికర కిరణాల బారి నుంచి కళ్లను రక్షించడమే కాదు, కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. కళ్లలో శుక్లాలు రాకుండా చూస్తాయి. కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. నారింజ, క్యారెట్లు, చిలగడ దుంపలు, గుమ్మడికాయలను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది. మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీని వల్ల కంటి చూపు పెరుగుతుంది. ముఖ్యంగా కళ్లలోని కార్నియా సురక్షితంగా ఉంటుంది. రేచీకటి తగ్గుతుంది.

**ఇవి కూడా మేలు చేస్తాయి..** చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి కళ్ల రెటీనాను సంరక్షిస్తాయి. కళ్లు పొడిబారకుండా చూస్తాయి. కళ్లలో ఎప్పుడూ ద్రవాలు ఉండేలా చేస్తాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. ఇవి కళ్లలో ఉండే రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆయా రక్త నాళాలు వాపులకు గురికాకుండా చూస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటాయి. బాదంపప్పు, వాల్ నట్స్, అవిసె గింజలలో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. విటమిన్ ఇ వల్ల కళ్లలోని కణాలు సురక్షితంగా ఉంటాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. కళ్ల ఆరోగ్యానికి కోడిగుడ్లు, పప్పు దినుసులు, శనగలు వంటి ఆహారాలను కూడా తినవచ్చు. వీటిల్లో ఉండే ప్రోటీన్లు కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. ఇలా పలు రకాల ఆహారాలను రోజూ తీసుకుంటూ ఉంటే కళ్లకు జరిగే నష్టాన్ని నివారించవచ్చు. కంటి చూపు మెరుగు పడి కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే వన్య ప్రాణుల వారోత్సవాల ముఖ్యోద్దేశం. ఏటా అక్టోబర్ మొదటి వారంలో దినోత్సవాన్ని అంతర్జా తీయంగా నిర్వహిస్తున్నారు. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థక మవుతున్న నేపథ్యంలో.. వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతీ ఏటా అన్ని దేశాలు దీన్ని వన్య ప్రాణుల దినోత్సవాన్ని జరుపు తున్నాయి. వన్య ప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడుకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102. 1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది. ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా.. వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి. అంతర్జాతీయంగా పులి చర్మానికి, గోళ్లకు, ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో.. వేటగాళ్ల చేతిలో చిరుతల బలైపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకు పైగా ఉన్న పులులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడు వేలకు పడిపోయిందంటే.. అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంభించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకు ముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. కచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891 పులులు ఉండగా వాటిలో 2226 మన దేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశంలోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి. 2006లో పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను



ఏర్పాటు చేశారు. భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతో పాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ వన్య ప్రాణుల దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం.

రామకిష్టయ్య సంగన భట్ల...9440595494



## రాగి పాన్‌కేక్

**కావలసిన పదార్థాలు...**
రాగి పిండి: ఒక కప్పు, మైదా: అర కప్పు, కరిగించిన వెన్న: పావు కప్పు, బేకింగ్ పౌడర్: ఒక టీస్పూన్, బేకింగ్ సోడా: చిటికెడు, గుడ్లు: రెండు, చక్కెర: అర కప్పు, పాలు: అర కప్పు, ఉప్పు: చిటికెడు, వెనిలా ఎసెన్స్: నాలుగు చుక్కలు, తేనె: రెండు టేబుల్ స్పూన్లు.

**తయారీ విధానం...**
ఒక గిన్నెలో రాగిపిండి, చక్కెర, మైదా, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, గుడ్లు, పాలు, ఉప్పు, ఎసెన్స్ వేసి బాగా కలపాలి. కరిగించిన వెన్న కూడా జోడించి మరోసారి కలిపి పది నిమిషాలు పక్కన పెట్టాలి. స్టవ్‌మీద పాన్ పెట్టి కొద్దిగా వెన్నవేసి వేడయ్యాక పిండి మిశ్రమం వేసి సన్నని మంటపై రెండువైపులా కాల్చుకోవాలి. వాటి పైనుంచి తేనె వేసుకుంటే వేడివేడి రాగి పాన్ కేక్స్ సిద్ధం.

# మార్కెట్

### బంగారం పరుగులు..
## తులం రూ.1.23 లక్షలు

ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి కారణంగా బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. సంపన్నులకే దడ పుట్టించేలా ప్రస్తుతం బంగారం రేట్లు పెరుగుతూపోతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,23,420కి చేరింది. 22 క్యారెట్ల పసిడి ధర రూ. 1,10,700గా ఉంది. పసిడి ధరలు పెరగడానికి అనేక కరాణాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులకు తోడు అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ కూడా ఓ కారణంగా పేర్కొంటున్నాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర ఔన్సు 3,935 డాలర్లుగా నమోదైంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. దీపావళి నాటికి బంగారం ధర 10 గ్రాములు రూ.1.25 లక్షలకు చేరుకుంటుందని అంచనా. మరోవైపు వెండి ధర కూడా బంగారంతో పోటీపడి మరీ పెరిగిపోతోంది. కిలో వెండి ధర రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్‌లో కిలోవెండిరూ.1.54లక్షలుగా ఉందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

### అరట్టై యాప్ డౌన్‌లోడ్‌లు 75 లక్షలు

దేశీయ ఐటీ సంస్థ జోహో అభివృద్ధి చేసిన మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ అరట్టై కు ఆదరణ శరవేగంగా పెరుగుతోంది. గత శుక్రవారానికి ఈ యాప్ డౌన్‌లోడ్‌లు 75 లక్షలకు చేరాయి. ఇటీవలి కాలంలో ఒక దేశీయ యాప్ ఇంత వేగంగా ఈ స్థాయికి చేరడం ఇదే మొదటిసారి. అంతర్జాతీయంగా అత్యధికులు మెటా ఆధ్వర్యంలోని మెసేజింగ్ యాప్ వాట్సప్‌ను వినియోగిస్తున్నారు. ఇటీవలి పరిణామాల్లో.. భారత్‌లో అభివృద్ధి చేసిన మెసేజింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా పలువురు మంత్రులు, కంపెనీల సీఈఓలు, వ్యవస్థాపకులు పిలుపునిచ్చిన నేపథ్యంలో, అరట్టైకు విశేష ఆదరణ లభిస్తోంది. వాట్సప్ సహా పలు సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫామ్‌లలో అరట్టైకు సంబంధించిన ఆహ్వానాలు విస్తృతంగా వెళ్తున్నాయి. కంపెనీ గణాంకాల ప్రకారం.. గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌తో ఇతర లింకుల ద్వారా అరట్టై మొత్తం డౌన్‌లోడ్‌ల సంఖ్య ఈనెల 3కే 75 లక్షలకు చేరింది. అరట్టైను నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ బృంద వివరాలను 'ఎక్స్' పోస్ట్‌లో జోహో వ్యవస్థాపకుడు శ్రీధర్ వెంబు ఆదివారం వివరించారు. సరదాగా ముచ్చటించుకోవడాన్ని తమిళ భాషలో అరట్టై అంటారు. వాట్సప్‌కు పోటీగా తీసుకొచ్చిన ఈ యాప్‌నకు అదే పేరును జోహో పెట్టింది. కేంద్ర మంత్రులు ఆశ్వినీ వైష్ణవ్, పీయూశ్ గోయల్, ధర్మేంద్ర ప్రదాన్ ఈ యాప్‌నకు మద్దతు ప్రకటించారు. ఈ యాప్ గొప్ప విజయం సాధించాలని ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఆకాంక్షించారు.

## ఓలా ఎలక్ట్రిక్ 'అరుదైన' ఘనత

### రేర్ ఎర్త్‌ఫ్రీ మోటార్‌కు సర్టిఫికేషన్

ప్రముఖ విద్యుత్తు వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ అరుదైన ఘనత సాధించింది. భూఅయస్కాంతాలు అవసరం లేని ఫెర్రైట్ మోటార్‌ను ఆవిష్కరించింది. సొంతంగా అభివృద్ధి చేసిన ఈ మోటారులో రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ అవసరం లేదు. ఈ సర్టిఫికేషన్ అందుకున్న తొలి భారతీయ కంపెనీగా గుర్తింపు సాధించినట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. ఈ కొత్త మోటార్ల వల్ల అరుదైన భూఅయస్కాంతాల దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదని ఓలా ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ సరికొత్త మోటార్‌ను రూపొందించినందుకుగానూ ఓలాకు తమిళనాడులోని గ్లోబల్ ఆటోమోటివ్ రీసెర్చ్ సెంటర్ సర్టిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ నిర్దేశించిన ఏఐఎస్ 041 నియమాల ప్రకారం అన్ని పరీక్షలనూ ఓలా కొత్త మోటార్ విజయవంతంగా పూర్తి చేసిందని కంపెనీ పేర్కొంది. అరుదైన భూఅయస్కాంతాలతో తయారైన మోటార్లతో సమానమైన పనితీరును ఇదీ కనబరిచిందని తెలిపింది. పనితీరు, సామర్థ్యం, నాణ్యత.. ఇలా అన్ని విషయాల్లోనూ సమానంగా తులతూగిందని పేర్కొంది. దీంతో దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం తప్పడంతో ఆ మేర ఖర్చు కూడా తగ్గుతుందని ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. ఆగస్టులో నిర్వహించిన 'సంకల్ప్' ఈవెంట్‌లో ఈ ఫెర్రైట్ మోటార్‌ను ఓలా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. తాజాగా సర్టిఫికేషన్ పొందిన నేపథ్యంలో తమ ఉత్పత్తులకు ఓలా ఈ మోటార్‌ను జోడించనుంది. 17 లోహాలను అరుదైన భూఅయస్కాంతాలుగా పరిగణిస్తారు. స్కాండియమ్, ఎట్రియమ్, లాంథానమ్, సెరియమ్, ప్రసేడిమియమ్, నియోడైమియమ్.. తదితర లోహాలు ఇందులో ఉన్నాయి. ఎలక్ట్రిక్ మోటార్లు, విమానాలు, కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీలో వీటిని వినియోగిస్తారు. అయితే ఈ లోహాల కొరత ప్రస్తుతం ప్రపంచ దేశాలను కలవర పెడుతోంది. వీటిని ఉత్పత్తి చేయటంలో గుత్తాధిపత్యం ఉన్న చైనా సరఫరాలు నిలిపివేయడమే దీనికి కారణం. ఈ నేపథ్యంలో భూఅయస్కాంతాలు అవసరం లేని మోటార్ల తయారీపై దేశీయ కంపెనీలు దృష్టి సారించాయి. ఈ క్రమంలోనే ఓలా ఎలక్ట్రిక్ ముందుడుగు వేసింది.

## పర్యాటకానికి దీపావళి

వెలుగుల పండగ దీపావళిని సొంతూరిలోనో.. సన్నిహిత బంధు మిత్రులతోనో కలిసి సంబరంగా చేసుకునేందుకు ఎక్కువ మంది సన్నద్ధమవుతున్నారు. ఉద్యోగ, వ్యాపారాల రీత్యా దూరప్రాంతాల్లో ఉన్నవారు పిల్లలను స్వస్థలాలకు తీసుకెళ్లి.. వారు తమ పెద్దలు, బంధువులతో మమేకమయ్యేలా చూసేందుకు ఇదే మంచి తరుణంగా యోచిస్తున్నారు. నగరాల్లో మొబైల్‌తో గడిపేస్తున్న పిల్లలంతా టపాసులు కాల్చుతూ అందరితో సందడిగా కలిసిపోతారని భావిస్తున్నారు. దిల్లీ ప్రాంతంలో టపాసులపై ఆంక్షలు కూడా అక్కడి వారిని స్వస్థలాలకు వెళ్లేలా చేసేందుకు కారణమవుతున్నాయి. ఈసారి దీపావళి పండగ అక్టోబరు 20-21 తేదీల్లో వస్తోంది. ఇవి సోమ, మంగళవారాలు కావడంతో ముందుగా శుక్రవారమే బయల్దేరేందుకు అత్యధికులు సన్నాహాలు చేసుకుంటున్నట్లు ట్రావెల్ పోర్టళ్ల నిర్వాహకులు చెబుతున్నారు. తద్వారా నాలుగు రోజులు సన్నిహితులతో సంతోషంగా గడపవచ్చని యోచిస్తున్నారు. దూరప్రాంతాలకు వెళ్లాలనుకుంటున్న వారు.. విమాన టికెట్లు బుక్ చేసుకుంటున్నారు.

**3 విమానయాన సంస్థలు సిద్ధం...** దీపావళి ప్రయాణాలకు గిరాకీని గమనించిన పౌర విమానయానశాఖ విమాన టికెట్ల ధరలు అనూహ్యంగా పెరగకుండా చూస్తోంది. దేశీయంగా 100 మార్గాల్లో అదనపు సర్వీసులు నడపాలని విమానయాన సంస్థలకు సూచించింది. ఇండిగో 42 సెక్టార్ల పరిధిలో 730 సర్వీసులు, ఎయిర్ ఇండియా-ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు 20 సెక్టార్లలో 486, స్పైస్‌జెట్ 38 సెక్టార్లలో 546 అదనపు విమాన సర్వీసులు (మొత్తం 1,762) నిర్వహించేందుకు ప్రణాళిక చేశాయి. టికెట్ల ధరలపై నిరంతర నిఘా ఉంచుతున్నట్లు విమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ తెలిపింది.

**ఈ మెట్రో నగరాలకు డిమాండ్...**
విమాన టికెట్ల బుకింగ్‌ను పరిశీలిస్తే దిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాలకు ఎక్కువ గిరాకీ కనిపిస్తోంది. దిల్లీ నుంచి హైదరా బాద్‌కు సాధారణ రోజుల్లో ముందుగా టికెట్ బుక్ చేసుకుంటే రూ.4,000 వరకు ధర ఉండగా, దీపావళి సమీప తేదీల్లో రూ.5,500 వద్ద ఉంది. హైదరాబాద్-చెన్నై మధ్య తేడా లేకుండా రూ.3,400గానే ఉంది. ముంబయి-హైదరాబాద్ మధ్య మాత్రం రూ.4,200 నుంచి పెరిగి రూ.6,000 వరకు చూపిస్తోంది. దిల్లీ-బెంగళూరు మధ్య రూ.5,700గా ఉండే సగటు ధర.. రూ.6,700 దాకా పెరిగింది. ఆఖరి నిమిషంలో బుక్ చేసుకుంటే ఇంకా పెరగొచ్చని ఆయా సంస్థల నిర్వాహకులు చెబుతున్నారు.

టపాసులుపై ఆసక్తి లేనివారు సన్నిహితులతో కలిసి ఆనందంగా గడిపేందుకు కేరళ, రాజస్థాన్, ఉత్తరాఖండ్, గోవా, అండమాన్‌కు ఆధ్యాత్మిక ప్రదేశాలైన అయోధ్య-వారణాసికి ప్రయాణాలు బుక్ చేసుకుంటున్నారు. గతేడాది కంటే ప్రస్తుత పండగ సీజన్‌లో విమాన టికెట్లకు గిరాకీ 60-65% పెరిగిందని ట్రావెల్ పోర్టళ్ల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లోనూ 4-5 స్టార్ రేటింగ్ హోటళ్లకు గిరాకీ అధికమవుతున్నట్లు బుకింగ్ పోర్టల్ క్లియర్‌ట్రిప్ వెల్లడిస్తోంది.

## టిమ్ కుక్ తర్వాత ఎవరు?

### యాపిల్ సీఈవో గురించి జోరుగా చర్చ



ప్రముఖ టెక్ కంపెనీ యాపిల్‌కు తదుపరి సీఈవో ఎవరు? టిమ్ కుక్ వారుసడిగా ఎవరు రానున్నారు? ఈ అంశం గత కొంతకాలంగా టెక్ సర్కిళ్లలో చర్చ జరుగుతూనే ఉంది. ప్రస్తుత సీఈవో టిమ్ కుక్ వచ్చే నెలలో 65 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన వారసుడి అంశం మరోసారి చర్చకు వచ్చింది. ఈ క్రమంలోనే యాపిల్‌లో హార్డ్‌వేర్ ఇంజినీరింగ్ విభాగం బాధ్యతలు చూస్తున్న వైస్ ప్రెసిడెంట్ జాన్ టర్నస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. యాపిల్‌తో టర్నస్‌కు 24 ఏళ్లుగా అనుబంధం ఉంది. ప్రస్తుతం ఆయన వయసు 50 ఏళ్లు. (2011లో సీఈవోగా బాధ్యతలు చేపట్టినప్పుడు టిమ్ కుక్ వయసు కూడా 50 సంవత్సరాలే.) కేవలం హార్డ్‌వేర్ బాధ్యతలే కాదు.. యాపిల్ సంస్థలో కీలక నిర్ణయాల్లో తీసుకునే అతికొద్దిమంది వ్యక్తుల్లో టర్నస్ ఒకరు. ఇటీవల లండన్‌లో ఐఫోన్ 17 ఈవెంట్‌లో ఐఫోన్ ఎయిర్‌ను ఆయనే పరిచయం చేశారు. ప్రస్తుతం యాపిల్‌లో ఉన్న సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను పరిగణనలోకి తీసుకుంటే చాలా చిన్నవారున్నారు.. లేదంటే రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్నవారు ఉన్నారు. టర్నస్ మధ్య వయస్కుడు కావడం కలిసొచ్చే అంశం. కంపెనీలోని ఇతర వ్యక్తులతో పాటు టిమ్ కుక్ దగ్గరా టర్నస్‌కు మంచి పేరుంది. అత్యవసర పరిస్థితులు తలెత్తితే యాపిల్ సీవోవోగా ఉన్న సబిహ్ ఖాన్ లేదా రిటైల్ హెడ్ డీర్డ్రే ఓబ్రియిన్ తాత్కాలికంగా సీఈవో బాధ్యతలు చేపట్టొచ్చు. ప్రణాళిక ప్రకారమే ముందుకెళితే టర్నస్‌కే అవకాశాలు మెండుగా ఉన్నాయని టెక్ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే సీఈవో బాధ్యతల నుంచి వైదొలిగే అంశంపై ఇప్పటివరకు టిమ్ కుక్ తన మనసులో మాట బయటపెట్టలేదు. ఒకవేళ కొత్త సీఈవో వస్తే ఈ పోటీ ప్రపంచంలో యాపిల్‌ను అంతే సమర్థంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బృహత్తర బాధ్యత అతనిపై ఉంటుంది.

## ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్లు..

### 25 వేలు దాటిన నిఫ్టీ



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో వరుసగా మూడో ట్రేడింగ్ సెషన్‌లోనూ మన సూచీలు రాణించాయి. ఈ క్రమంలోనే నిఫ్టీ మళ్లీ 25 వేల మార్కును అందుకుంది. సెన్సెక్స్ ఉదయం 81,274.79 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,207.17) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,846.42 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 582.95 పాయింట్ల లాభంతో 81,790.12 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 183.40 పాయింట్ల లాభంతో 25,077.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టీసీఎస్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, ఎటెర్నల్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా స్టీల్, అదానీ పోర్ట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్, ట్రెంట్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆసియా మార్కెట్లలో జపాన్ నిక్కీ రాణించగా.. హాంకాంగ్ నష్టాల్లో ముగిసింది. చైనా, దక్షిణ కొరియా మార్కెట్లు పనిచేయలేదు. యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.52 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,943.57 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ఈస్ట్ ఆనంద్ బాబు డివిజన్‌ను..

# అన్నివిధాల అభివృద్ధి చేస్తా..

కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్



**అల్వాల్, అక్టోబర్ 6 (నినాదం):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. డివిజన్లోని తాళ్లబస్తి ఇక్రిసెట్ కాలనీ ఏరియా లలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు రోడ్డు డ్రైనేజీ చెట్ల కొమ్మలు తొలగించాలని కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే స్పందించి అధికారులను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి, వర్కింగ్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, అర్టికల్చర్ వెంకటేష్, ఉమేష్ సింగ్, కిషోర్, స్థానికులు వెంకటరత్నం, అనురాధ మైకేల్ కొండయ్య నారాయణ, రామకృష్ణ, ఓం ప్రకాష్, శైలజ, శశికళ, తదితరులు పాల్గొన్నారు


మున్సిపల్ అధికారులను తొలగించాలని

# బిజెపి నాయకుల నిరసన



**అల్వాల్, అక్టోబర్ 6 (నినాదం):** ఆల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష చేపట్టారు సర్వేనెంబర్ 573, 574 575 లో ఇల్లు నిర్మాణం లేకుండానే 80 ప్లాట్లకు ఇంటి నెంబర్లు కేటాయించడం వల్ల అధికార దుర్వినియోగం చేసిన మున్సిపల్ అధికారులను తక్షణమే తొలగించాలని పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ప్రజావాణిలో భాగంగా సర్కిల్లో గల పార్కులను అభివృద్ధి పరచాలని, ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి నాయకులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం):** విజయదశమి పర్వదినం సందర్భంగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ శంబిపూర్ రాజు ను జిహెచ్ఎంసి కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, జిహెచ్ఎంసి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, విజయరామిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజయదశమి పర్వదినం చెడు పై మంచి గెలుపుకు ప్రతీకగా నిలుస్తుందని, జిల్లా ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న శంబిపూర్ రాజు నాయకత్వం బిఆర్ఎస్ పార్టీకి బలాన్ని అందిస్తోందని అభిప్రాయపడ్డారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఆయన మార్గదర్శకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు నేతలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలతో కలిసి మరింత బలంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధం

కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, అక్టోబర్ 6(నినాదం):** వికారాబాద్ జిల్లాలో రెండవ సాధారణ ఎంపీటీసి, జడ్పిటీసి ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం రెండు రెవెన్యూ డివిజన్లు, 20 మండలాలు, 594 గ్రామ పంచాయతీలు, 5058 వార్డులు ఉన్నాయని తెలిపారు. మొత్తం 1,289 పోలింగ్ స్టేషన్లు, 614 పోలింగ్ లొకేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 6,98,472 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు - 3,43,668, మహిళలు - 3,54,788 ఇతరులు, 16 ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు రెండు దశల్లో దశల్లో జరగనున్నాయని, మొత్తం ఎంపీటీసి స్థానాల సంఖ్య 227, మొదటి దశలో 115, రెండవ దశలో 112 మండలాల వారీగా పోలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో కోడంగల్, దౌల్తాబాద్, బోమ్రాస్పేట్, దుద్యాల్, బంట్వారం, వికారాబాద్, ధారూర్, మార్పల్లి, మొమిన్పేట్, నవాబుపేట, కోట్‌పల్లి. రెండవ దశలో బషీరాబాద్, తాండూర్, యాలాల్, పెద్దేముల్, పూడూర్, పరిగి, దోమా, కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం నోడల్ అధికారులు 12, జడ్పిటీసి ఆర్వోలు 20,ఎఆర్వోలు 90, ఎంపీటీసి ఆర్ వోలు 90, ఎఆర్వోలు 90, లను నియమించినట్లు చెప్పారు. మొత్తం 51 జోన్లు, 51 జోనల్ ఆఫీసర్లు, 45ఎఫ్ ఎస్ టి, టీములు ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా 20 ఎఈసీవోలు,1547 పివోలు,7145 ఓపివోలు నియమించబడ్డారని చెప్పారు. పోలింగ్ సెంటర్ల భద్రతా విభజన చేసినట్లు చెప్పారు. హైపర్ సెన్సిటివ్ స్టేషన్లు 358, సెన్సిటివ్ స్టేషన్లు 289, నార్మల్ స్టేషన్లు 618 ఇతర ఏర్పాట్లు చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు 4,రిసెప్షన్ సెంటర్లు 4, స్ట్రాంగ్ రూములు 3, కౌంటింగ్ సెంటర్లు 3, ఎస్ ఏపీ కాలేజీ వికారాబాద్, ఉన్నత పాఠశాల, (బి ) పరిగి, సెంట్ మార్క్స్ హై స్కూల్ తాండూర్ లలో కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మొత్తం 1,490 బ్యాలెట్ బాక్సులు అవసరమని, అంతే సంఖ్యలో బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ ప్రతిక్ జైన్ తెలిపారు.


# ప్రజావాణిలో 61 ఫిర్యాదులు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి అక్టోబర్06 (నినాదం):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (61) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ.. సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండ..

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ హామీ మేరకు బోరబండ డివిజన్లోని ఎస్.ఆర్.టి నగర్ లో గల బిఆర్ఎస్ పార్టీ బోరబండ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు, దివంగత నేత సర్దార్ కుటుంబాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బిఆర్ఎస్ ఎల్పీ విప్, బోరబండ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటరీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి లతో కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇంటి నిర్మాణంలో భాగంగా మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోరబండ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడిన సర్దార్ ఇంటి నిర్మాణం చేపడుతుంటే కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఎదుగుదలను చూసి ఓర్వలేక కక్షపూరితంగా వ్యవహరించి ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయించడంతో తీవ్ర మనోవేదనకు గురైన సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డారని, సర్దార్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్



**అల్వాల్, అక్టోబర్ 6 (నినాదం):** అల్వాల్ డివిజన్ సమస్యలపై జలమండలి జిఎంను కలిసి పెండింగ్లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి. జిఎం కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా కాలనీలలో పెండింగ్లో ఉన్న మురుకు నీటి కాలువల నిర్మాణ పనులకు నిధులు మంజూరు గురించి జిఎం తో కార్పొరేటర్ చర్చించారు. లోతుకుంట బస్తీలలో నీటి సరఫరా తీవ్ర అంతరాయం జరుగుతుందన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్, యాదగిరి, సాజిత్ , పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను

# ప్రారంభించిన ఎమ్మెల్యే



**నాచారం, అక్టోబర్ 6 (నినాదం) :** మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో 52 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని డివిజన్ అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, మల్లారెడ్డి, ఇక్బాల్, అరిఫుద్దీన్, వీరభద్రరావు, మల్లేష్ గౌడ్, బోదాసు రవి, వెంకట్, మురళి, నరసింహ గౌడ్, కృష్ణ, చంద్రశేఖర్, రామకృష్ణ, చక్రవర్తి, దాసు, కిరణ్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమంపై కీలక సమావేశం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (నినాదం):** కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు “బాకీ కార్డు ఉద్యమం”ను మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆధ్వర్యంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మల్లా రెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణరావు, వివేకానంద గౌడ్, బండారి లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలతో పాటు జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా మోసం చేసిందని, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు.

# రైతులను అరెస్ట్ చేయడం సరికాదు

మండిపడిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**వికారాబాద్, అక్టోబర్ 6(నినాదం):** జిల్లా పరిధిలోని ఆయా మండలాల మీదుగా నిర్మించాలని భావిస్తున్న ప్రభుత్వం ఇటీవల తుది అలైన్ మెంట్ ఖారారు చేస్తూ సర్వే నెంబర్లను సహితం ప్రకటించడంతో భూములు కోల్పోతున్న రైతులు గత కొన్ని రోజులుగా నిరసనలు తెలియజేస్తూ వినతిపత్రాలు అందిస్తూ వారి అభిప్రాయాలు తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం హుడా కార్యాలయం వద్ద నిరసన తెలియజేయాలని నవాబుపేట రైతులు భావించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రైతులను ముందస్తు అరెస్ట్ చేశారు. దీంతో అగ్రహించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పోలీసులతో ఫోన్లో మాట్లాడారు. రైతులను బేషరతుగా వదిలేయాలని డిమాండ్ చేయడంతో వ్యక్తి గత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, సీనియర్ నాయకుడు మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ తదితరులు నవాబుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకుని రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడా నాయకులకు ప్రయోజనం చేకూరాలని ట్రిపుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన రైతులను దోషులను చేసి అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కలని చూస్తే రెట్టింపు నిరసనను ప్రభుత్వం ఎదుర్కోవడానికి సిసద్ధంగా ఉండాలని వారు హెచ్చరించారు. ఉన్న కాస్త భూమిని ప్రభుత్వం తీసుకుని నామమాత్రపు పరిహారం ఇవ్వడం సమచితం కాదని అన్నారు. బి ఆర్ ఎస్ ఆయంలో నిర్ణహించిన పాత అలైన్ మెంట్ కాదని ఉద్దేశపూర్వకంగా బడా నాయకులకు అనుకూలంగా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్టంలో అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని వాటి నిర్మూలన కోసం పాటుపడాల్సిన పోలీసులను ఇలాంటి అక్రమ అరెస్ట్ లకు వినియోగించుకుంటూ ప్రభుత్వం పోలీసుల విలువైన సమయాన్ని ప్రభుత్వం వృధాచేస్తోందని వారు అన్నారు. అనవసరమైన వాటికి పోలీసులను ఉపయోగించకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలో రైతులతో పాటు గీతా కార్మికులను వేదిస్తున్న తీరు కొనసాగుతోందని వారు అన్నారు. గీతా కార్మికుల లైసెన్స్ లను బడా కాంట్రాక్ట్ లకు పప్పగించాలని వారిపై వత్తిడి తీసుకు వస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బి ఆర్ ఎస్ ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని నిలదీస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు భరత్ రెడ్డి, పురుషోత్తం, విజయకుమార్, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో పనిచేయడం ఓ గొప్ప అనుభూతి





పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ

**సిద్దిపేట(నినాదం):** బదిలీపై వెళుతున్న పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ కి కమిషనర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా వీడ్కోల కార్యక్రమం నిర్వహించారు పోలీస్ అధికారులు సిబ్బంది ఈ సందర్భంగా అధికారులు సిబ్బంది గజమాలతో మెమొంటో శాలువతో పోలీస్ కమిషనర్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి అనురాధ మాట్లాడుతూ సిద్దిపేటలో పనిచేయడం ఒక గొప్ప అనుభూతి అని ఎప్పుడు కూడా మరువను అని తెలిపారు, అధికారులు సిబ్బంది సమిష్టిగా పనిచేసే ఎలాంటి సమస్యలు లేకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. 21 నెలల పాటు తనతో సమన్వయంతో సమిష్టిగా ఒక టీమ్ వర్క్ గా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించారు.

## సిద్దిపేట సీపీ బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్



**సిద్దిపేట(నినాదం):** సోమవారం సిద్దిపేట నూతన పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు యస్. యం. విజయ్ కుమార్ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు రవీందర్ రెడ్డి, సదానందం, నరసింహులు, రవీందర్, సుమన్ కుమార్, శ్రీనివాస్, మరియు ఇన్స్పెక్టర్లు, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వం డబల్ బెడ్ రూములు అందజేస్తే..

# ప్రస్తుత ప్రభుత్వం డబ్బులు గుంజుతుంది

మేడ్చల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బాధితులు



**జవహర్‌నగర్, అక్టోబర్ 6 (నినాదం):** కెసిఆర్ ప్రభుత్వం రూపాయి తీసుకోకుండా పేదలకు డబుల్ బెడ్ రూములు అందజేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డబ్ల్యూఏ పేరుతో ఆర్థిక భారం మోపడం దారుణమని ప్రజాపాలన ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని డబుల్ బెడ్ రూమ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు హెచ్చరించారు. డబుల్ బెడ్ రూములలో ఆర్డబ్ల్యూఏ పేరుతో ప్రభుత్వం అదనపు చార్జీలు వసూలు చేయడానికి నిరసిస్తూ జవహర్ నగర్, అహమ్మద్ గూడా డబుల్ బెడ్ రూమ్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధి సందీప్ ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ పన్నులు కడుతున్నాం ప్రభుత్వమే పట్టించుకోక మౌలిక వసతులు కల్పించాల్సింది పోయి ప్రతి నెల 3000 వరకు అదరపు చార్జీలు వసూలు చేయడంతో పేదలు కష్టాల్లో కూరుకుపోతున్నారని పేదలు కూలి నాలి చేస్తేనే పొట్ట గడిచే స్థితిలో ఉన్నారని ప్రభుత్వం ఆర్డబ్ల్యూ ఎ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేదల గృహాలు భారంగా కాకుండా సంక్షేమ స్థలాలుగా చూడాలని అన్నారు. ప్రభుత్వం పునరా ఆలోచన చేయకుంటే డబుల్ బెడ్ రూమ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంతవరకు అయినా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్తి సంతోష్, నర్సింగ్ రావు, శ్రీహరి గౌడ్, విజయలక్ష్మి, నాగమణి, రజని తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి బండారం త్వరలో బయటపడుతుంది

సిద్ధిపేట నియోజకవర్గం ఇంచార్జ్

పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్




**సిద్దిపేట(నినాదం):** ప్రజలు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే వీలును రాజ్యాంగం కలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ మాత్రం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాడు అని సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మండిపడ్డారు. పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట పట్టణంలోని 43 వార్డులకు చేసిన వార్డు ఇంచార్జ్ లు కౌన్సిలర్లతో ఓట్ చోరీపై 100 మంది ప్రజల సంతకాల సేకరణ ప్రజలకు అవగాహన కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ పట్టణంలోని ఒక్కొక వార్డులో కనీసం వంద మందితో సంతకాలు చేయించాలి అని బిజెపి ఓట్ చోరీ ఎలా చేసిందో ప్రజలకు నాయకులు కార్యక్రమం చేపట్టాలి అన్నారు. ఈ నెల 15 వ తేదీ వరకు సంతకాల సేకరణ పూర్తి చేసి అధిష్టానానికి అందిస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి మార్క సతీష్ గౌడ్, దాసా అంజయ్యవహీద్ ఖాన్ కలిముద్దీన్ చాంద్ మియా మార్క పద్మ గయాజుద్దీన్ వహాబ్ హర్షద్ బాబా అజ్మత్ కావేరి పద్మా రెడ్డి భవాని రజిని సన తదితరులు పాల్గొన్నారు.

# జింక మాంసం వండిన వ్యక్తి అరెస్ట్



**మహాముత్తారం, అక్టోబర్ 6 (నినాదం):** చుక్కల జింక మాంసం వండుకున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లికి చెందిన అంగోతు భద్రయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పెగడపల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు భద్రయ్య నివాసంలో దాదాపు ఒక కిలో చుక్కల జింక మాంసం ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సంఘటనపై జరిగిన విచారణలో నిందితుడు భద్రయ్య తన మేకలు, పెంపుడు కుక్కలతో పాటు అటవీ ప్రాంతానికి క్రమం తప్పకుండా వెళ్తాడని వెల్లడైందని, దాడి తర్వాత గుర్తు తెలియని జంతువులు వదిలివేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంత మాంసాన్ని ఒక పొదలో కనుగొన్నానని, దానిని తన ఇంటికి తీసుకెళ్లి వండుకున్నానని నిందితుడు విచారణలో తన నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. ఈ మేరకు అటవీ నేరానికి పాల్పడినట్లు అంగీకరించడంతో అతన్ని అరెస్టు చేసి తదుపరి చట్టపరమైన చర్యల కోసం భూపాలపల్లిలోని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అస్సాం ఖాన్, బీట్ ఆఫీసర్ అఖిల్ రెడ్డి బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాకోసం కష్టపడ్డారు....
# ఇప్పుడు మీకోసం కష్టపడతా

**యూరియా అందించని ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కు లేదు**

**కమలాపూర్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తాం**

**ఈనెల 9 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం**

**కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం):** అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకోసం కష్టపడి గెలిపించిన కార్యకర్తలు, నాయకులకు ఇప్పుడు తాను అండగా నిలబడి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని గెలిపించేందుకు కష్టపడతానని హామీ ఇచ్చారు. సోమవారం కమలాపూర్ పట్టణంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ గారు వందల కోట్లు వెచ్చించారని గుర్తుచేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కదాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు. రైతులు యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతుండగా, యూరియా అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కే లేదని స్పష్టం చేశారు.ప్రజలతో మమేకమై, వారి విశ్వాసం గెలుచుకున్న వారికి మాత్రమే టికెట్లు కేటాయిస్తామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగానే ఉందని, హుజురాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక సీట్లు గెలిపించి కేసీఆర్ గారికి కానుకగా అందిస్తామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లో వర్గ రాజకీయాలు ముదిరిపోయాయని, కానీ బీఆర్ఎస్‌లో మాత్రం ఒక్కటే వర్గం ౧ "కేసీఆర్ వర్గం" అని స్పష్టం చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం మీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 9 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు.అదే సమయంలో, ఉప్పల్ గ్రామం రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పూర్తిచేసినా, మధ్యలో కేంద్ర ప్రభుత్వం పనులు నిలిపివేసిందని విమర్శించారు. ప్రస్తుత రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ సంపత్ రావు, వైస్ ఛైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పీటీసీలు లక్ష్మణరావు, నవీన్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రావు, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణ చైతన్య, సమన్వయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సేవకు దక్కిన అరుదైన గౌరవం

**రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు**

వేములవాడ, అక్టోబర్ 06(నినాదం): నేషనల్ సర్వీస్ స్కీమ్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సమాజానికి సేవ చేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లికి చెందిన వంగపల్లి మణిసాయివర్మకు మై భారత్ ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు దక్కింది. సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గ్రామానికి చెందిన వంగపల్లి మల్లేశం-భాగ్య దంపతుల కుమారుడు మణిసాయివర్మ సిఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు. చిన్నప్పటి నుండే సమాజ సేవకు అంకితమై ఎన్ఎస్ఎస్లో చేరినట్లు తల్లిదండ్రులు తెలిపారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మణిసాయివర్మ ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు అభినందించారు.



## కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా బండి పవన్

**నియామక పత్రం అందించిన ప్రణవ్**

**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం):** కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దల జితేందర్ ఆదేశాల మేరకు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ బాబు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు పత్తి మధు బాబు సూచనలతో హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా బండి పవన్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంలో బండి పవన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆలోచనలు ప్రజలకు చేరవేయడానికి, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. యువత, కార్యకర్తలం దరినీ కాంగ్రెస్ సేవాదళ్ బాటలో నడిపించి పార్టీని మరింత శక్తివంతం చేయడం లక్ష్యమని అన్నారు.పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు బండి పవన్ కి శుభాకాంక్షలు తెలిపారు.



## అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**రేకుర్తిలోని లక్ష్మీ నరసింహ కాలనీ లబ్ధిదారుడి ఇంటికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన సుడా ఛైర్మన్ కోమిటి రెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం):** అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.రేకుర్తి లోని లక్ష్మి నరసింహ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుడు మహమ్మద్ అబ్దుల్లా ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని రానివారు ఎవ్వరు ఆందోళన చెందవద్దని రెండో విడతలో అవకాశం వస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.భూమి లేని నిరుపేదలకు గాంధీ నగర్ లోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి చేసి కొంతమందికైనా ఇచ్చి ఆదుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు. నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు మొదలు పెట్టిన మహమ్మద్ అబ్దుల్లాకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆస్తాపురం రమేష్,ఎండి చాంద్,ఊరడి లత,అస్తపురం తిరుమల,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పర్వతం మల్లేశం,ఆవూరి లత,వారాల నర్సింగం,లక్కెపెల్లి మల్లేశం,మ్యాక శ్రీనివాస్,దుబ్బుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం):** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠ శాలలోని ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జిల్లా ఎస్జిఎఫ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఎస్జిఎఫ్ అండర్ 17 బాలబాలికల బాక్సింగ్ చాంపియన్షిప్ పోటీలలో పారమిత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న ఎమ్. తనుశ్రీ 54-57 కిలోల విభాగంలో మరియు పదవ తరగతి చదువుతున్న పి.స్రమిత రెడ్డి 75-80 కిలోల విభాగంలో, జి. సాకేత్ రెడ్డి 75-80 కిలోల విభాగంలో బంగారు పథకాలను గెలుపొంది రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనారు. రాష్ట్ర స్థాయి పాఠశాలల క్రీడా బాక్సింగ్ సమాఖ్య వారి ఆధ్వర్యంలో హన్మకొండ పట్టణంలోని జె.ఎన్ స్టేడియంలోని బాక్సింగ్ హాల్ లో అక్టోబర్ 10.11.12 తేదీలలో నిర్వ హించనున్న 69వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొ ననున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు . ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వియు ఎం. ప్రసాద్ , హనుమంతరావు. ప్రధానో పాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను, బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ ను అభినందించారు.



## జమ్మికుంట మార్కెట్లో పెరుగుతున్న పత్తి విక్రయాలు

**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం):** ఉత్తర తెలంగాణలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట పత్తి మార్కెట్లో ఈ సంవత్సరం పండించిన పత్తి క్రమక్రమంగా పెరుగుతూ విక్రయాలకు తీసుకొని వస్తున్నారు. తొమ్మిది రోజుల విరామం అనంతరం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో సోమవారం 190 క్వింటాళ్ల విడిపత్తి రాగ గరిష్ట ధర రూ. 6500, మాడల్ ధర 6100, కనిష్టదర 5500 చొప్పున వ్యాపారులు బహిరంగ వేలం ద్వారా కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు పండించిన పంటను నేరుగా మార్కెట్కు తరలించాలని, మధ్య దళారులను నమ్మి మోసపోకూడదని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటను ఇంటి వద్దనే ఆరబెట్టుకొని మార్కెట్కు తీసుకుని వచ్చి గరిష్ట ధరలు పొందాలని ఆమె సూచించారు.

## ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం):** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. ఇక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు.

**బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలి**

అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన తప్పని సరిగా అమలు చేయాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పాఠశాలలోని రీడింగ్ రూమ్ ఆకట్టుకుంటుందని, మరిన్ని పాఠశాలల్లో ఇదే మాదిరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.



## ప్రధాన ఆస్పత్రిలో న్యాయ సహాయ కేంద్రం

**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం):** జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ప్రవేశపెట్టిన మాదకద్రవ్యాల అవగాహన, వెల్నెస్ నావిగేషన్ పథకంలో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ కే వెంకటేష్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో న్యాయ సహాయ కేంద్రం ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ మాదకద్రవ్యాల బాధితులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి న్యాయ సహాయమైన అందించడానికి ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా న్యాయ సహాయ కేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలియజేశారు ఇట్టి న్యాయ సహాయ కేంద్రంలో ఎటువంటి న్యాయ సలహా అయినా లేదా న్యాయ సహాయమైనా అందించడానికి ఒక న్యాయవాదిని మరియు ఒక పారా లీగల్ వాలంటీర్ ను నియమించినట్టు తెలియజేశారు, మద్యానికి మరియు మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు అని, మద్యానికి బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని ఆసుపత్రికి వచ్చిన రోగులకు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో వెంకటేష్ గారితో పాటు హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వీరారెడ్డి, లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్, మానసిక రోగుల విభాగ అధిపతి అజయ్ కుమార్ మరియు ఇతర వైద్యులు పాల్గొన్నారు

## నేత్రదానంపై అపోహలు వద్దు

**కంభంపాటి శ్రీనివాస్ చూపు సజీవం....**

**సంస్మరణ సభలో సదాసయ్య ఫౌండేషన్ సభ్యులు**





**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం):** నేత్రదానం చేయడంవల్ల మరో ఇద్దరికి చూపు వస్తుందని నేత్రదానంపై ఎలాంటి అపోలో అవసరం లేదని సదాశియ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణానికి చెందిన కంభంపాటి శ్రీనివాస్ వారు మాట్లాడుతూ, శ్రీనివాస్ మృతి చెందిన ఆయన చూపు సజీవంగా ఉందని మనం మరణించిన తర్వాత మన కండ్లను మరొకరికి దానం చేయడం వల్ల వారి జీవితాల్లో వెలుగులు నింపుతాయని నేత్రదానంపై అపోహలు అవసరం లేదని వారు ఈ సందర్భంగా అన్నారు. సోమవారం నిర్వహించిన శ్రీనివాస్ సంస్కరణ సభలో నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వారికి ప్రశంసా పత్రం తోపాటు మేమేంటో ను అందించారు. ఈ కార్యక్రమంలో నేత్రదాత శ్రీనివాస్ కుమారులు కంభంపాటి నీరజ్, యశ్వంత్ తాటిపల్లి వెంకటేశ్వర్లు గర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్, ,చిటికేశి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సమస్యలు లేని సామాజిక తెలంగాణ సాధనే జాగృతి లక్ష్యం

**కరీంనగర్ జాగృతిలో చేరికలు**

**42 శాతం బిసి రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలి**

**జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్**

**కరీంనగర్, అక్టోబర్ 6(నినాదం):** జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతిలో బిసి కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, గర్షకుర్తి విద్యాసాగర్, కోత్వాల అంజనేయులు తదితరులు సోమవారం రోజున జాగృతిలో చేరినారు. వారికి జిల్లా జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ కండువ కప్పి జాగృతిలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, కవిత నాయకత్వంలో తెలంగాణ జాగృతిని కరీంనగర్ జిల్లాలో బలోపేతం చేయడం జరుగుతుందని మన సంస్కృతి, సంప్రదాయాలు, మన అస్తిత్వాన్ని కాపాడటం కోసం నిరంతరం జాగృతి కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజలకు సేవా చేయటమే లక్ష్యంగా కవిత జాగృతిని స్థాపించిందని ఇప్పుడు జాగృతిని అనుబంధ సంఘాలను బలోపేతం చెయ్యాటమే లక్ష్యంగా పని చేస్తాం అన్నారు.42 శాతం రిజర్వేషన్ తోనే ఎన్నికలు జరపాలి కోర్టు బిల్ ను కొట్టివేస్తే మా దగ్గర ప్లాన్ బి సిద్ధంగా ఉంది అని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు రిజర్వేషన్ విషయంలో మోసం చేస్తే ప్రజలు కూడ కాంగ్రెస్ పార్టీని కతంచేసే చేసే ప్లాన్ తోనే ఉన్నారు.తెలంగాణ ప్రజలు కవిత నాయకత్వాన్ని కోరుకుంటున్నారని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఇప్పుడు అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. సమస్యలు లేని సామాజిక తెలంగాణను సాధించాటమే కవిత లక్ష్యం అని హరిప్రసాద్ అన్నారు.

## స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**కాంగ్రెస్ పార్టీ, ప్రణవ్ నాయకత్వమే మాకు ప్రాధాన్యం**

**వీణవంక మండలంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్థాం**



**జమ్మికుంట, అక్టోబర్ 6 (నినాదం):** స్థానిక సంస్థల నోటిఫికేషన్ దగ్గరికొస్తున్న కొద్దీ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ కనిపిస్తుంది.ఓ వైపు ఎన్నికలకు క్యాడర్ ను సమాయత్తం చేస్తూనే,క్యాడర్ లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు.వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామం నుండి బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి పెద్ద ఎత్తున పలువురు నాయకులు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు,రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని వీణవంక మండలం నుండి ఎక్కువ మెజారిటీ స్థానాలు అందిస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో హాకీ క్రీడాకారిణి



**వేములవాడ,అక్టోబర్ 6 (నినాదం):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిం చిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం నిజామాబాద్ జిల్లాకు చెందిన అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి యేండాల సౌందర్య దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సౌందర్య మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం తాను ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు.

# గురుకులాల్లో మెరుగైన విద్య అందిస్తున్నాం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి అక్టోబర్ 6(నినాదం):** నల్గొండ జిల్లా, త్రిపురారంలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. సోమవారం గిరిజన బాలికల సంక్షేమ మినీ గురుకులాన్ని తనిఖీ చేసి సెలవుల తర్వాత పాఠశాలకు వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. వారి పేర్లు, వివరాలు ,ఇష్టం ఉన్న సబ్జెక్టులు ,తదితర అంశాలను ముచ్చటించారు. బాగా చదువుకోవాలని విద్యార్థులకు చెప్పారు. పిల్లలకు చాక్లెట్లు పంపిణీ చేశారు.విద్యార్థులు తరగతి గదిలో చదువుకోవడమే కాకుండా అక్కడే నెల పై పడుకుంటున్నారని తెలుసుకుని తక్షణమే 100 పరుపులను నల్గొండ నుండి పంపిస్తానని కలెక్టర్ చెప్పారు.మినీ గురుకులంలో నిర్మాణంలో ఉన్న ఆదనపు తరగతి గదులను ఆమె తనిఖీ చేశారు .సాధ్యమైనంత త్వరగా అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మినీ గురుకులం గ్రౌండ్ లోతుగా ఉందని, మట్టి కావాలని ప్రిన్సిపల్ భారతి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడారు.

అంతేకాక ఫార్మసీలో స్టాక్ లో ఉన్న మందులు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వస్తున్న పేషెంట్లు, వారికి అందిస్తున్న చికిత్స, రిజిస్టర్లు, రిపోర్టులు తదితర వివరాలను పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,మినీ గురుకులం ప్రిన్సిపల్ భారతి, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్, తహసిల్దార్ ప్రమీల, ఎంపీడీవో విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.





## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు లావూరి సురేష్

**మిర్యాలగూడ అక్టోబర్ 6 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలలో విజయం కైవసం చేసుకోవాలని మండల పరిధిలోని కొండ్రపోల్ గ్రామానికి చెందిన లావురి సురేష్ సోమవారం నాడు వాడపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,గిరిజన ముద్దుబిడ్డ స్కైలాబ్ నాయక్ ల పేరు మీద ప్రత్యేక అభిషేకాలు మరియు పూజలు నిర్వహించడం జరిగిందనీ కనుక వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలలో విజయం సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారివెంట ధరావత్ రాము నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 90వ వసంతంలోకి దేవరకొండ ఆర్టీసీ డిపో

### మేనేజర్ రమేష్ బాబు




**చింతపల్లి, అక్టోబర్ 6( నినాదం) :** దేవరకొండ ఆర్టీసీ డిపో 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90వ సంవత్సరంలో అడుగిడుతున్న శుభసందర్భంగా డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ఆర్టీసీ డిపో 1936 అక్టోబర్ 6న నిజాం స్టేట్ సర్కార్ కాలంలో ఏర్పడిన రెండవ డిపో అని అన్నారు. నాటినుంచి దేవరకొండ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ 90వ వసంతంలోకి అడుగుపెట్టడం సంతోషకరమని అన్నారు. ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది సమిష్టి కృషితో దేవరకొండ డిపో ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందిస్తూ, రీజియన్ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు సాధించినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా ఆక్యుపెన్సీ రేషియోలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ ఘనత సాధించినందుకు డిపో ఉద్యోగులకు, కార్మికులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చరిత్రకారుడు యూనూస్ ఫర్హాన్ డిపో ఏర్పాటుకు సంబంధించిన పాత ఫోటోలను సేకరించి డిపో అధికారుల సమక్షంలో ప్రదర్శించారు. డిపో అధికారులు యూనూస్ ఫర్హాన్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అసిస్టెంట్ మేనేజర్ సైదులు మాట్లాడుతూ దేవరకొండ చరిత్రలోనే ఒక వారసత్వ సంపదగా, సజీవ సాక్ష్యంగా దేవరకొండ ఆర్టీసీ డిపో నిలుస్తుందని అన్నారు. ఇక ముందు కూడా ఇదే స్ఫూర్తితో వారసత్వ సంపదను కాపాడుకుంటూ,డిపోను అన్ని రంగాలలో ముందు ఉంచాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏం. ఎఫ్ వెలుగు కృష్ణయ్య, టి.ఐ దీపలాల్ ,వెల్ఫేర్ బోర్డు మెంబర్లు పాపరాజు, సమద్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

## అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 6(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార పోస్టర్లు, కరపత్రాల ముద్రణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్ ప్రింటింగ్ ప్రెస్ యజమానులను ఆదేశించారు.స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో జారీకానున్న నేపథ్యంలో సోమవారం వనపర్తి జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశం నిర్వహించి ప్రచార సందర్భంగా కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు.ప్రచార సామాగ్రి అయిన పోస్టర్లు, కరపత్రల్లో ఎక్కడ కులం, మతపరమైన అంశాలను ప్రస్తావించరాదని, అదేవిధంగా వ్యక్తిగత విమర్శలు లేకుండా చూసుకోవాలని సూచించారు. పబ్లిషర్ నుండి ఫారం- ఎ లో డిక్లరేషన్ తీసుకోవాలని, ఫారం ఎ,బి తో పాటు ముద్రించిన 4 కర పత్రాలను జతపరచి మండల కార్యాలయానికి లేదా కలెక్టరేట్ కు పంపించాలని సూచించారు. ముద్రించిన కరపత్రం లేదా గోడ పత్రికపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా ఖచ్చితంగా పేర్కొనాలని, ఎన్ని పేజీలు ముద్రించారు, అందుకు తీసుకున్న పైకం ఎంత అనే వివరాలు ఫారం-బి లో చూపెట్టాలని సూచించారు.ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమగ్ర నిర్వహణపై అవగాహన ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలు, ఎంపీడీవోలు ఆల్ నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్స్పరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, ఆడిట్ అధికారి మానస, డిఆర్డిఓ బాలకృష్ణ, డిఈఓ రాజేందర్, సిపిఓ బాబురావు, మత్స్యశాఖ అధికారి విజయకుమార్, అన్ని మండలాల ఎంపీడీవోలు మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవత పండుగ



**డోర్నకల్/ దంతాలపల్లి అక్టోబర్ 06(నినాదం):** మహబూబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బిరిసెట్టి గూడెం గ్రామం పంతులు తండాలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి,పోతరాజు స్వామి గ్రామ దేవతల నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవమును తండావాసులు ఎంతో ఘనంగా నిర్వహించుకున్నారు.గ్రామ దేవతకు బోనాలు సమర్పించి, పాడిపంటలు సమృద్ధిగా పండే విధంగా,ఆయు ఆరోగ్యాలతో ఉండాలని గ్రామస్తులందరినీ సుభిక్షంగా చూడాలని మొక్కుకున్నారు..తండాలో జరిగే పండుగకు సిఆర్పిఎఫ్ జవాన్ ధరావత్ నిర్మల రాజు దంపతులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.ఆ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలోని యువకులు మంచి ఉద్యోగాలు సాధించి,దేశ భద్రతలో తమ వంతు పాత్ర నిర్వహించాలని,ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నారు..వారితో పాటుగా గ్రామస్తులు,కుటుంబ సభ్యులు మొక్కుకున్నారు.

## బీసీ రిజర్వేషన్లపై అగ్రవర్ణాలకు ఎందుకు కడుపుమంట



**మిర్యాలగూడ అక్టోబర్ 6( నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లపై కొంతమంది అగ్రవర్ణాలు కోర్టుల ద్వారా అడ్డుకోవాలని చూడడం నీచమైన చర్య అన్ని మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా లో అత్యధికంగా 62% బీసీలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించుటకు అంగీకరించిన కొంతమంది కడుపు మంటతో కోర్టుల ద్వారా బీసీ రిజర్వేషన్లు అడ్డుకునే కుట్ర చేయడం మీ నీచ రాజకీయం అని ఆయన హెచ్చరించారు జనాభాలో 6 శాతం లేని అగ్రవర్ణాలకు ఏలాంటి సర్వే లేకుండానే 10 శాతం రిజర్వేషన్లు ఏలా కల్పించారని ఆయన హెచ్చరించారు అగ్రవర్ణాలకు ఒక న్యాయం బీసీలకు ఒక న్యాయమా బడుగు బలహీన వర్గాలు మీకు బానిసలుగా మాత్రమే పనికొస్తారా చిన్న,చిన్న సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తుంటే మీకెందుకు ఇంత కళ్ల మంట అంటే బీసీలు చిన్న చిన్న పదవుల కూడా అనర్హుల. జీవితాంతం మీ వెనకాల ఉంటూ మీకు జిందాబాద్ లు కొడుతూ జీవనం కొనసాగించాలా బీసీ లరా ఇకనైనా మేల్కోండి ఈ నీచ రాజకీయ నాయకుల నుండి నుండి బీసీలకు విముక్తి కావాలి అంటే అగ్రవర్ణాల లో ఉన్నటువంటి నీచుల భరతం పడితే తప్ప మన బ్రతుకులు మారవు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని చూస్తున్నా కొంతమంది అగ్రవర్ణ నాయకుల భరతం పట్టే రోజులు ముందున్నాయని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో.. గంగాధర్, ఉపేందర్, మహేష్, కుమార్, రాజేందర్, సాయి, ప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

## దసరా క్రికెట్ లీగ్ చాంపియన్ విజేతగా క్లియో జట్టు




**మిర్యాలగూడ అక్టోబర్ 6( నినాదం):** స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని క్లియో స్పోర్ట్స్ నందు వారం రోజుల పాటుగా జరుగుతున్న "దసరా క్రికెట్ లీగ్" టోర్నమెంట్ లో క్లియో జట్టు విజేతగా నిలిచింది.చేతన్ క్రికెట్ అకాడమీ సూర్య పేట మరియు క్లియో క్రికెట్ అకాడమీ మిర్యాలగూడ మధ్య ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరు నందు క్లియో జట్టు 16 పరుగులతో విజయం సాధించిందని టోర్నమెంట్ నిర్వాహకులు కోచ్ కావలి వెంకన్న తెలిపారు.టోర్నమెంట్ లో ఆల్ రౌండర్ ప్రతిభను కనబరిచిన ధీరజ్ రామస్వామి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఎంపికయ్యాడు.బెస్ట్ బ్యాట్స్ మన్ గా మంజునాథ్, బెస్ట్ బౌలర్ గా ఈశ్వర్, బెస్ట్ ఫీల్డర్ గా సాధిక్ పాషా మరియు ఫైనల్స్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా డోలా కృష్ణలు ఎంపికయ్యారు.ఇంకా ఈ కార్యక్రమంలో కోచ్ లు రామకృష్ణ,రాజు,అనుదీప్, మస్తాన్ అతిథులు సాయి కృష్ణ, జవహర్ లాల్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా బాక్సింగ్ పోటీలు ప్రారంభం

**మిర్యాలగూడ అక్టోబర్ 6 (నినాదం):** గేమ్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ నల్గొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బాక్సింగ్ సెలక్షన్స్ ను స్థానిక మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపులో బాక్సింగ్ కోచింగ్ సెంటర్ లో 14, 17 సంవత్సరాల బాలబాలికల సెలక్షన్ ను స్థానిక ఎంఈఓ బాలు నాయక్ గారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ జిల్లా నుంచి వచ్చినటువంటి క్రీడాకారులు తమ ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని కోరారు.చిన్న తనం నుండే బాక్సింగ్ ను ఎంపిక చేసుకొని ప్రదర్శించడం అనేది ఉత్తమ లక్షణంగా భావిస్తున్నాను.గెలుపు ఓటములు సహజం బాధపడకుండా మళ్లీ, మళ్లీ ప్రయత్నించాలని కోరారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా బాక్సింగ్ సెలక్షన్ ను మిర్యాలగూడ బాక్సింగ్ కోచ్ రవీందర్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు వెయిట్ విభాగాల వారీగా సెలక్షన్స్ చేసి ఈనెల 10 నుండి జరిగే స్గఫ్ స్టేట్ బాక్సింగ్ కాంపిటీషన్లో పాల్గొనడానికి ఈరోజు ఎంపికలు చేయడం జరుగుతుందనీ , హాజరైన క్రీడాకారులందరూ ఉత్తమ ప్రదర్శన ద్వారా స్టేట్ కు ఎంపిక కావాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ శోభారాణి, సీనియర్ ఉపాధ్యాయులు నామిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంగా సైదులు బాల్తి వెంకటరత్నం శమీమ్ అక్తర్, నాగలక్ష్మి,రవీందర్, సురేందర్ రెడ్డి సావిత్రి ,జనార్దన్ రెడ్డి, అశ్రఫ్ అహ్మద్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ విద్యార్థికి మాజీ మంత్రి సన్మానం

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం):** వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల కేంద్రానికి చెందిన దాసరి రాజు కుమారుడు దాసరి శివశంకర్ ఎంబీబీఎస్ సీటు మంచిర్యాల గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో సాధించాడు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వారి నివాసంలో విద్యార్థికి శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ అభినందించారు.మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి.బాలరాజు, మాజీ వైఎస్ ఎంపిపి ఆర్.చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, శరత్ బాబు, సురేందర్, రామోజీ, కాజా, శంకర్, స్వామి, మూర్తి, ఏ.గోపాల్, బాబు మేస్త్రి, వెంకటస్వామి, మన్యం నాయక్, కాశీనాథ్, వెంకటేష్, రాజేష్ గౌడ్, శ్రీశైలం, రాములు తదితరులు పాల్గొన్నారు.



## అనగనగా ఒక రాజు ఒక రాణి చిత్రం షూటింగ్ ప్రారంభం

**కోదాడ, అక్టోబర్ 6(నినాదం):** ప్రముఖ లఘు చిత్ర దర్శక నిర్మాత తిరుప్ ఏర్పుల దర్శకత్వంలో నిర్మిస్తున్న అనగనగా ఒక రాజు ఒక రాణి లఘు చిత్రం ను తెర సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల వెంకటేశ్వర్లు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షులు పంది తిరపయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చింతాబాబు, కాంగ్రెస్ నాయకులు గంధ పాండు ల చేతుల మీదగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడకు చెందిన డైరెక్టర్ తిరుప్ ఏర్పుల ఎన్నో సందేశాత్మకమైన చిత్రాలను నిర్మించి ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందుతున్నారని అంతేకాకుండా కోదాడ నుండి అనేకమంది కళాకారులను తయారు చేశారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనగనగా ఒక రాజు ఒక రాణి లఘు చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు కోదాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో చిత్ర బృందం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నటీనటులు చిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ అథ్లెటిక్స్ టెక్నికల్ రెఫర్ క్రీడాకారులు ఎంపిక



**మహాముత్తారం అక్టోబర్06 (నినాదం):** తెలంగాణా అథ్లెటిక్స్ టెక్నికల్ రెఫెర్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నుండి నాగవత్ జితేందర్ నాయక్, పసుల రవికుమార్, హట్కర్ రఘువీర్‌లు ఎంపికయ్యారు. హనుమకొండలో ఈనెల అక్టోబర్ 5, 6 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెమినార్ క్లాస్‌లకు పార ఓలంపిక్ రెఫెర్ డా" కె. విజయ ముఖ్యఅతిథిగా హాజరైనట్లు తెలిపారు. అథ్లెటిక్స్ లో రన్నింగ్, లాంగ్ జంప్, జావలింగ్‌త్రో, హడిల్స్, హై జంప్, రెస్ వాక్, డిస్క్ త్రో, కిడ్స్ జావిలింగ్ , గేమ్స్ కోసం హర్ష కన్వెన్షన్ హాల్ బస్టాండ్ సర్కిల్ హన్మకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ప్రాక్టికల్స్ కోసం ప్రసంగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనరల్ సెక్రెటరీ సారంగపాణి, తెలంగాణ టా వాసు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తా..

## జిల్లా అధ్యక్షులు రేగా


### కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతి ఓటర్‌కు అందజేస్తాం



**గుండాల, అక్టోబర్ 6 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు పరచడంలో విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బాకీపడ్డ ఆరు గ్యారెంటీల గ్యారెంటీ కార్డును ప్రతి ఓటరుకు అందజేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలు చెబుతూ కాలం వెళ్ళబుచుతుందని ఆయన అన్నారు గడిచిన 20 నెలలోనే రెండున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ఏ అభివృద్ధి చేసారో చూపాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన ఏ సంక్షేమ పథకం ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరిగితే బాకీ పడ్డ సంక్షేమ పథకాలను ఇవ్వాలని ప్రతి ఓటరు అడగాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పినపాక నియోజకవర్గం కోట్ల రూపాయల నిధులను తీసుకువస్తే ప్రస్తుత ఎమ్మెల్యే వాటిని క్యాన్సిల్ చేయించారు కానీ కొత్త నిధులను రాబట్టడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి మళ్ళీ ఓట్లు దండుకోవడానికి చూస్తున్నారని ప్రజలు వాళ్ళ మాయమాటల్లో పడి మళ్లీ ఇబ్బందులకు గురి కావద్దని ఆయన అన్నారు. రైతులకు యూరియా బస్తా ఇవ్వలేని ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని అనడం ఎంతో ఆశయాస్పదమని ఆయన అన్నారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ రైతు సమన్వ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ రాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, పార్టీ సీనియర్ నాయకులు రవి, గడ్డం వీరన్న, ఏడూర్ల బుచ్చి రాములు, కుంజ నాగేశ్వరరావు, తాటి కృష్ణ, మల్లయ్య, జాడి ప్రభాకర్, కుంజ సుధాకర్, పొంబోయిన సుధాకర్, రామటంకి అనిల్, గొగ్గల రాంబాబు, సాయం శ్రీను, సుతారి సత్యం, సిహెచ్ వీరన్న, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, గుగులోత్ వీరు, ఈసం సుధాకర్,బుఖ్య శ్రీను, జనగం లక్ష్మయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు.. అంకితభావంతో పనిచేయాలి

## జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునంద



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం):** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి పౌరుడు అంకితభావంతో పనిచేయాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునంద అన్నారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి చాంబర్ లో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన హోర్డింగ్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి సునంద మాట్లాడుతూ సమాజంలోని అన్ని వైపుల నుంచి బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, దీన్ని అతిక్రమించిన వారికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా, లేదా రెండు విధించే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని 50 గ్రామాల్లో దేవాలయాలు, మజీదులు, చర్చిల్లో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన హోర్డింగ్స్ ను ఏర్పాటు చేస్తున్నామని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కొమ్ము చంద్రశేఖర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, లీగల్ ఆఫీసర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహణ

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



పెద్దపల్లి ప్రతినిధి,అక్టోబర్ 06 (నినాదం): జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8 న బుధవారం రోజున ఎం.పీ.డీ.వో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కంటెంట్ మోడరేటర్,అసిస్టెంట్ పోస్టుల ఖాళీలు ఉన్నాయని,ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పి.జీ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, 18 పురుషులు దరఖాస్తు తీసుకువచ్చిన,అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు అక్టోబర్ 8 న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాటు రెజుమ్ తీసుకొని పాత ఎం.పీ.డీ.వో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## బిజెపి అన్ని స్థానాలలో గెలవాలి

### స్థానికంలో కార్యకర్తలు కలిసికట్టుగా నడవాలి

### దిశా నిర్దేశం చేసిన జిల్లా ఉపాధ్యక్షులు



ధర్మారం అక్టోబర్ 6 నినాదం: మండల స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల బిజెపి మండల అధ్యక్షులు దీకొండ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ధర్మారంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా, మండలంలో ఎంపీపీ ,జడ్పీటీసి స్థానాలను గెలిపించు కుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి సమావేశంలో బిజెపి ఎంపిటిసి స్థానాల కోసం అభ్యర్థుల నుంచి అభ్యర్థనలు స్వీకరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయ కులు మెడవేణి శ్రీనివాస్, సంధినేని లక్ష్మణ్, వేల్పుల తిరుపతి, దేవి కొమురేష్, కొలిపాక మణికంఠ ,మామిడి చందు,గోనె సాయి, కర్రే లక్ష్మణ్ ,జంగిలి రాజయ్య, రేండ్ల శ్రీనివాస్, పల్లె లక్ష్మణ్, , రజనీకాంత్, గుమ్ముల తిరుపతి, బత్తుల కుమారు, కాల్వ కుమార్, రాజు ,దొంత రాజన్న మేడి రమేష్, అత్తిపత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కడం పోలీసుల చొరవ

### డా.జి. జానకి షర్మిల అభినందన



నిర్మల్ ప్రతినిధి, కడం అక్టోబర్ 6(నినాదం): కడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మాజీపేట మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీ సులు చేపట్టిన చర్యలను నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జాన కి షర్మిల ఐపీఎస్ అభినందిం చారు. ఇటీవల ధర్మాజీపేట మూలమలుపు వద్ద రహదారిపై చెట్లు ఏపుగా పెరిగడం వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక, ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి ప్రాణం కోల్పోయిన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కడెం పోలీసులు అప్రమత్తమయ్యారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కడెం పోలీసులు గ్రామస్తులకు అవగాహన కల్పించి, వారి సహకారంతో రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను తొలగించారు. దీంతో వాహనదారులకు దృశ్యమా నత మెరుగుపడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మాట్లా డుతూ…"రోడ్డు భద్రత అందరి బాధ్యత. ప్రజల సహకారంతో ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయి. కడెం పోలీసులు చూపిన చొరవ ప్రశంసనీయం," అని తెలిపారు.ప్రమాదాల నివారణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## నిర్మల్‌లో జిల్లాస్థాయి బాక్సింగ్ జట్ల ఎంపిక

### జోనల్ స్థాయి పోటీల కోసం క్రీడాకారుల ఎంపిక పూర్తి



నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం): నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మినీ స్టేడ యం నందు జిల్లాస్థాయి బాక్సిం గ్ -17 బాలురు, బాలికలుజట్ల ఎంపిక కార్యక్రమం జరిగింది. ఎంపికైన క్రీడా కారులు త్వరలో జరగబోయే జోనల్ స్థాయి పోటీ లలో పాల్గొంటారు. ఈ జోనల్ పోటీలతో ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా జట్టుకు క్రీడాకారుల తుది ఎంపిక జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎన్. సత్తయ్య (పీడీ), బాక్సింగ్ కోచ్ చందుల స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు,ఏ. రవీందర్ గౌడ్, ఎస్.జి.ఎఫ్. సెక్రెటరీ, నిర్మల్ తదితరులు పాల్గొన్నారు

## యువ బాక్సర్లు జోనల్ స్థాయికి ఎంపిక



కాగజ్‌నగర్ నినాదం అక్టోబర్ 6 : కొమరం భీం జిల్లా డి ఈ ఓ, దీపక్ తివారీ సెక్రటరీ బి. వెంకటేష్ ఆద్వర్యంలో తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాయ్స్ గర్ల్స్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఎంపిక పోటీలు నిర్వహించారు. బాక్సింగ్ ఎంపిక పోటీల్లో అద్భు త ప్రతిభ కనబరిచిన బాలురు బాలికలు జోనల్ స్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ చాంపియన్ షిప్ కు ఎంపికయ్యారు.అండర్-17 బాలురు విభాగంలో బాబ్జీ ఫరాన్ ఖాన్ పి.సాయి గౌడ్ షేక్ అబ్దుల్ ఇలియాజ్ అండర్-17 బాలికలు విభాగంలోటి.సంజన వీరందరూ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాను ప్రతినిధ్యం వహిస్తూ రాబోయే జోనల్ స్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్మల్ జిల్లాలో జరిగే జోనల్ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు అధ్యక్షుడు వి. మధు, కార్యదర్శి ఎం శేఖర్ చైర్మన్ శివనాయర్, కోశాధికారి రామకాంత్ యాదవ్ జిల్లా బాక్సింగ్ ప్రెసిడెంట్ వేమూర్ల.మధు తెలిపారు.

# ఏకాభిప్రాయంతో అభ్యర్థుల ఎంపిక గెలుపే లక్ష్యం

### మంత్రి జూపల్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పని చేయాలి





నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశం హైదరా బాద్‌లో సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో స్థానిక సంస్థల అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆదిలా బాద్, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల ముఖ్య నేతలు హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీ నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవా లనీ, జిల్లా ల్లోని ముఖ్య నాయకులతో సంప్రదించి, ఏకాభిప్రాయంతో అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ - అన్ని స్థానాలనూ కాంగ్రెస్ కైవసం చేసుకునే విధంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

**ప్రభుత్వ పథకాల ప్రచారంపై సూచనలు:** ఎన్నికల ప్రచారం కోసం క్షేత్రస్థాయిలో నేతలు చేపట్టాల్సిన కార్యక్రమాలను, ప్రజ లకు వివరించాల్సిన పథకాలు, అభివృద్ధి పనుల గురించి మంత్రి వివరిం చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల్లో ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్లా లని సూచించారు. ముఖ్యంగా, సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ఆరు గ్యారంటీలు అమలుపై విస్తృతంగా ప్రచారం చేయా లని ఆయన నాయకులను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి జూపల్లి కృష్ణారావు నేతలకు సూచించారు. ఈ సమావేశంలో ఆయా నియోజకవర్గ, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జులు, ఉమ్మడి జిల్లాకు చెందిన ముఖ్య నాయ కులు పాల్గొన్నారు.

## నెల చివరి వరకు యూరియా పంపిణీపై అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

### యూరియా పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్ష



పెద్దపల్లి ప్రతినిధి, నినాదం : వ్యవసాయ కోసం రైతులకు యూరియా పంపిణీ పై అక్టోబర్ నెలాఖరు వరకు అధి కారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సం బంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ, శ్రీనాథ్,మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్ 6 :** బెజ్జూర్ మండలంలోని మర్తిడి గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి కోనేరు కోనప్ప గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు,మాజీ కోప్షన్ మెంబర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వరుసగా దొంగతనం చేస్తున్న ముఠా అరెస్ట్





**కాగజ్ నగర్ నినాదం అక్టోబర్ 6:** కాగజ్ నగర్ లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు డి.ఎస్.పి వహీదుద్దీన్ మాట్లాడుతూ కాగజ్ నగర్ పట్టణం ఓల్డ్ కాలనీకి చెందిన గాలోత్ కుషాల్ ఇతడు.జుదం అలవాటు పడి, తన వృత్తి ద్వా రా వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో, తనతో కలిసి పనిచేస్తున్న ఓర్పు అనిల్ ఎన్జీవోస్ కాలనీ, కాగజ్ నగర్ తన బంధువు జై కుమార్ మధ్యప్రదేశ్ కు చెందినఅతనితో తో కలసి వరస దొంగతనాలకు పాల్పడుతున్నారు అన్నారు వారి వద్ద నుండి 18 తులాల బంగారం పదివేల రూపాయల నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ ఎస్సై సుధాకర్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే సంకల్పం

### నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### జిల్లా పర్యటనలో మంత్రి సీతక్క



**వేములవాడ, అక్టోబర్ 06(నినాదం) :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సంకల్పంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నేత కార్మికులు నేసిన చీరలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి తో కలసి మంత్రి సీతక్క పరిశీలించారు. చీరలు నేసే విధానం దగ్గరుండి పరిశీలించి కార్మికుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్ ఆదేశాలతో నేతన్నలకు 64 లక్షల చీరలు ఆర్డర్ చేయడం జరిగింది అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. నేతన్నలకు ఉపయోగ పడే యరన్ డిపో 50 కోట్లతో వేములవాడలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం పెట్టిన నేతన్న బకాయిలు ప్రజా ప్రభుత్వంలో తీర్చడం జరిగింది అన్నారు. మహిళలకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ ,ఆర్టీసీ బస్సులు, బస్సులో ఉచిత ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. వారికి ఆదాయాన్ని సమకూర్చడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. వారికి నిరంతరం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు,ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

## అత్తను హత్య చేసిన కోడలు అరెస్టు

### వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం)** అత్త అమ్మతో సమానం అన్నారు.. ఓకోడలు ఆ నానుడిని మరిచి వృద్ధాప్యంలో అన్ని తానై చూసుకోవాల్సింది పోయికర్కోటకంగా మారి విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచి చంపిన సంఘటనవనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్ గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకుసంబంధించిన పూర్తి వివరాలు వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు సోమవారంవెల్లడించారు.అక్టోబర్ 4, 2025 మధ్యాహ్నం సుమారు1:00 గంటల సమయంలో నిందితురాలు దొడ్డిబొగురమ్మ తన అత్త దొడ్డి ఎల్లమ్మ (75) గోలీలకు, తిండికి, ఖర్చులకు పైసలుఇయ్యమని ఒకటే పోరు పెడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తుందని, నిన్న కూడాఆమెతో పైసల కోసం గొడవ పెట్టుకోగా ఆమెను చంపి పీడ వదిలించుకోవాలని అనుకుంది. ఆమె ఇంట్లో, చుట్టుప్రక్కల ఎవ్వరు లేనిది చూసి ఆమె ఇంట్లోకిపోయి తన అత్తా చేతి కట్టెతో నడుము భాగంలో కొట్టి, ఇంట్లో ఉన్న ఇనుప పెంకుతీసుకొని ఆమె తలపై వీపుపై తొడల భాగంలో పెంకు కొన భాగంతో భలంగా కొట్టింది.దీంతో బలమైన రక్త గాయాలతో మంచం మీద వెల్లకిల పడి మాట్లాడకుండా పడిపోయింది. తరువాత ఆమె చనిపోయిందని నిర్ధారించుకొని ఈ విషయం నా మొగుడికితెలిస్తే నన్ను చంపుతాడని భయపడి ఎవరికీ తెలియకుండా మంచంపై, భూమిపై పడినరక్తం మరకలు తుడిచి ఏమి తెలియనట్టు ఉంది. మొదట ఆమె కుటుంబ సభ్యులు ఆమెఅత్తా మృతిని ముసలి వయస్సు కారణంగా చానిపోయి ఉండవచ్చని అనుకున్నారు. అయితే 5.10.2025న మృతురాలి అంత్యక్రియలకు సిద్ధమయ్యే సమయంలో వెన్నుపూస,తొడలపై గల రక్త గాయాలను గమనించి నిందితురాలు బొగురమ్మను నిలదీయగా ఆమెచేసిన హత్యను ఒప్పుకున్నది. తర్వాత బొగురమ్మ బిజినేపల్లి మండలం గుడ్లనర్వగ్రామంలోని తన తల్లిదండ్రుల ఇంటికి పారిపోయింది. సోమవారం రేవల్లిపోలీసులు బొగురమ్మను గుడ్లనర్వ గ్రామంలో గుర్తించి అదుపులోకితీసుకున్నారు. ఆమె యొక్క నేరం ఒప్పుకోలు ఆధారంగా రక్తం మరకలు ఉన్న ఇనుపపెనం, మృతురాలి చేతి కర్ర, రక్తపు మరకలు తుడిచిన బట్టలు వంటి సాక్ష్యాలనుసీజ్ చేసి పంచనామా చేశామని డిఎస్పీ వివరించారు. ఈ కేసును చేదించడంలోకీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ కృష్ణయ్య, రేవల్లి ఎస్సై రజిత, పోలీసుకానిస్టేబుళ్లు అంజనేయు లు, రామకృష్ణ, మౌలానలను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో వనపర్తి సిఐ కృష్ణయ్య, రేవల్లి ఎస్సై రజిత, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

## పార్టీ సంస్థాగత కమిటీలపై సమీక్షా సమావేశం

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** శేరిలింగం పల్లి నియోజకవర్గంలోని మసీదు బండ కార్యా లయంలో సోమవారం డివిజన్ కమిటీలు, మోర్చా కమిటీలు, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల ఏర్పాటు, పూర్తి స్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో శేరిలింగం పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికు మార్ యాదవ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ సంస్థాగత కమిటీలపై దృష్టి సాధించాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపుపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతం దిశగా ప్రతి బూత్ స్థాయిలో కమిటీ లు ఏర్పాటు చేయడం అత్యంత ప్రాధాన్యతతో జరగాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని, శక్తి కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న కేంద్ర పథ కాల సమాచారాన్ని చేరవేయడం, కొత్త ఓటర్లను ఆకర్షించడం అలాగే ప్రతి డివిజన్‌లో సక్రమమైన సమన్వయంతో పని చేయడం ఎంతో అవసర మని అన్నారు. ప్రతి బాధ్యతదారుడు సమయానికి లక్ష్యాలను చేరుకోవాలన్నారు.

# జిల్లాలో కల్తీ కల్లు కల్లోలం

### విషపు మత్తులో ఎక్సైజ్ అధికారులు



నిర్మల్ ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం): నిర్మల్ జిల్లా కేంద్రంలోనే కల్తీ కల్లు మాఫియా విషపు కోరలు చాస్తోంది. సహజ తాటి కల్లు పేరుతో అత్యంత ప్రమాదకరమైన కృత్రిమ మద్యంను పట్టణ ప్రాంతాల్లో అడ్డూఅదుపు లేకుండా విక్రయిస్తున్నారు. ఈ ప్రాణాంతక దందా వెనుక సాక్షాత్తు ఎక్సైజ్ శాఖ అధికారుల లోపాయి కారి ఒప్పందాలు ఉన్నాయనే సంచ లన ఆరోపణలు స్థానిక ప్రజలను భయాందో ళనకు గురిచేస్తున్నాయి. నిర్మల్ పట్టణంలోని నడిబొడ్డునే విషపు కాక్టెయిల్ తయారీ కేంద్రాలు వెలిశాయి. తాటిచెట్లు లేని ప్రాంతా లలోనూ 'కల్లు దుకాణాలు' బోర్డులు దర్శనమిస్తున్నాయి. అధిక లాభాల కోసం ఈ మాఫియా, కల్తీ కల్లు తయారీలో ఇండస్ట్రియల్ కెమికల్స్, క్లోరల్ హైడ్రేట్ వంటి హానికర రసాయనాలను, చివరకు యాసిడ్ను కలుపుతున్నారు. ఈ విషపు మిశ్రమం కొద్ది మోతాదులో తీసుకు న్నా కాలేయం, మూత్రపిం డాలు తీవ్రంగా దెబ్బతింటాయని, అధిక మోతా దులో తీసుకుంటే తక్షణ మరణం సంభవించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. మత్తు కోసం అమాయక ప్రజలు తమ ఆరోగ్యం, జీవితాలను పణంగా పెడుతున్నారు. ఈ మాఫియా కార్యకలాపాలు పట్టణం నడిబొడ్డునే బహిరంగంగా సాగుతున్నా, ఎక్సైజ్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తు న్నారు. తమ కార్యాలయాల కనుసన్నల్లోనే జరుగుతున్న ఈ అక్రమాలను అరిక ట్టడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ప్రజలు మండ పడుతున్నారు. మాఫియాతో కుమ్మ క్కై, ప్రతి నెలా ముడుపులు అందు కుంటూ, తనిఖీలను పక్కన పెట్టా రని, అందుకే ఫిర్యాదులు వచ్చినా కేసులు మూసివేస్తూ, మాఫియాకు రక్షణ వల యంగా వ్యవహరిస్తున్నా రని స్థానికులు ఆరోపిస్తు న్నారు. ప్రజారోగ్యం కంటే లంచాలే ముఖ్య మయ్యాయి అనే విమర్శలు అధికా రుల విశ్వసనీయ తను ప్రశ్నార్థకం చేస్తున్నాయి.నిర్మల్ పట్టణ ప్రజారో గ్యాన్ని బలితీసుకుంటున్న ఈ కల్తీ కల్లు మాఫియా-అధికారుల కూట మిని బద్దలు కొట్ట డానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని, తక్షణ ఆపరేషన్ చేపట్టి కల్తీ తయారీ కేంద్రాలను ధ్వంసం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ అక్రమాలకు సహకరిస్తున్న ఎక్సైజ్ ఉన్నతాధి కారులపై విచారణ జరిపి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకో వాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, నిర్మల్ పట్టణంలో ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్థానిక ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోనే ఈ ప్రాణాంతక వ్యాపా రం సాగుతున్న తీరుపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాలి





### టిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా గులాబీ సైనికులు పనిచేయాలి

### మాజీ ఎమ్మెల్యే , పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

**గోదావరిఖని అక్టోబర్ 06 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాలనీ,బిఆర్ఎస్ పార్టీ, అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలనీ,కాంగ్రెస్ మోసాలను ప్రజలందరికి అందరికీ వివరించాలని,కాంగ్రెస్ బాకి కార్డు ప్రతి ఇంటికి అందించాలనీ ,రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు.సోమవారం బిఆర్ఎస్ పార్టీ అంతర్గాం మండల ముఖ్య నాయకుల ,కార్యకర్తల విస్తుత స్థాయి సమావేశం రామగుండం పట్టణంలోని ఎ.వి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని మాట్లాడుతూ… అంతర్గాం మండల బిఆర్ఎస్ జడ్పీటిసి అభ్యర్థి కౌశిక లత గెలుపు కోసం మండల ప్రతి బీఆర్ఎస్ సైనికుడు కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల్లో ప్రజలు అరిగోస పడుతున్నారనీ అన్నారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రైతులను రాజుగా మార్చితే… కాంగ్రెస్ పాలనలో రైతులను రోడ్డుమీదికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కెసిఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్కు దక్కుతుందన్నారు. అంతర్గాం ను మండలంగా, ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం భవనాల నిర్మాణం చేసింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రామగుండం నియోజకవర్గంలో పాలకుర్తి అంతర్గాం మండలం రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు లక్ష్యంతో 60 కోట్లతో మూర్మూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసింది కేసీఆర్ అని గుర్తు చేశారు. లిఫ్ట్ ద్వారా 27 ఎల్ 17 ఎల్ ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించే ఆలోచన కేసీఆర్ హయాంలోనే జరిగిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను గ్రామంలోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ కార్యకర్తలు అందించాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలు సైనికుల్లా పని చేసింది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి అని కోరారు. మాజీ కార్పొరేటర్ కౌశిక లత మాట్లాడుతూ… ఆడ బిడ్డను ఆశీర్వదించాలని రాబోవు ఎన్నికల్లో అంతర్గాం జడ్పీటీసీగా గెలిపించాలని అన్నారు. అంతర్గాం మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల అండ దండలతో ముందుకు సాగుతానని బిఆర్ఎస్ శ్రేణులను తాము కాపాడుకుంటామని అన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని, ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులు అందించాలన్నారు. బి.ఆర్.ఎస్ నాయకులు కౌశిక హరి మాట్లాడుతూ …బిఆర్ఎస్ శ్రేణులకు అండగా నిలుస్త?మని, వారికి ధైర్యంగా ఉంటామని అన్నారు. కేసీఆర్ పాలనలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ మోసాలను విసిగిపోయారని, కేసీఆర్ పాలనను కోరుతున్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు.బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు పాల్గొన్నారు.

# పోలీసు తప్పుడు కేసుల సాంప్రదాయం కొనసాగుతుంది!

## రాష్ట్ర పోలీస్ శాఖపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**జగిత్యాల, అక్టోబర్ 6 (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలపై పోలీసులు ఇంకా తప్పుడు కేసులు పెట్టే సాంప్రదాయం కొనసాగుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన నిర్బంధం తీవ్రతరం కావడం, టీ ఆర్ ఎస్ నియంతృత్వ పోకడతో ప్రజలు మార్పు కోరుకొని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం తో రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుత వాతావరణం నెలకొన్నప్పాటికి జగిత్యాల లో మాత్రం బీఆర్ ఎస్ పోకడ కొనసాగుతోందన్నారు పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్ కార్యకర్తల పై తప్పుడు కేసులు నమోదు చేసిన పోకడ ఇంకా కొనసాగుతోందన్నారు బాలేపల్లి లో బిల్లు చెల్లింపు విషయంలో జాయింట్ పవర్ అంశంలో సర్పంచ్ భూపతి రెడ్డి పై దాడి తో అతడి కాలు విరిగినా విషయం తెలిసిందేఅన్నారు . బాలేపల్లి ఉప సర్పంచ్ బొక్కల గంగారెడ్డి సర్పంచ్ భూపతి రెడ్డితోపాటు రేవంత్ రెడ్డి పై దాడి చేసిన మాట వాస్తవం అని మేజిస్ట్రేట్ ఎదుట అంగీకరించడంతో 10 వేల జరిమానా విధించారు. జరిమానా సైతం చెల్లించారన్నారు. బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తల పై దౌర్జన్యం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే దౌర్జన్యం కొనసాగుతోందన్నారు.

బాలేపల్లి రేవంత్ రెడ్డిపై గంగా రెడ్డి అనుచరులు బండల తో దాడి చేశారు. దీంతో కార్తీక్ అనే మధ్య వర్తి తగిలిందన్నారు. రేవంత్ రెడ్డి పై పారతో దాడి చేసే ప్రయత్నం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి పై దాడి చేస్తున్నారని గ్రామం లో శాంతి నెలకొల్పాలని డయల్ 100కు గ్రామస్థుడు మల్లేశం అనే వ్యక్తి కాల్ చేశాడరన్నారు. పోలీసులకు సంచారం ఇచ్చిన తొందరీ మల్లేశంను, మధ్యవర్తిగా ఉన్న తిరుపతి రెడ్డి నీ నేరస్థుడిగా కేసు నమోదు చేశారన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీ పంపించారన్నారు. గంగా రెడ్డి తనను భూపతి రెడ్డి రేవంత్ రెడ్డి బండ రాయితో కొట్టాడని కుట్రపూరితంగా ఫిర్యాదు చేస్తే ఎటువంటి విచారణ చేపట్టకుండా కేసు పెట్టడం తో 307 కింద కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ ఎవిడెన్స్ లో క్లియర్ సాధారణ గాయంగా పేర్కొన్నప్పటికీ హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. బీ ఆర్ ఎస్ పాలనలో 2023 లో గ్రామ పంచాయతీ ఆవరణలో ఇద్దరు బండ రాళ్లతో కొట్టుకున్నారని కాంగ్రెస్ కార్యకర్త పై 307, బీ ఆర్ ఎస్ 324 కేసు నమోదు చేశారు . రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజ్యం నడుస్తుందా... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ లేకపోతే ఎవరికి రక్షణ కల్పిస్తుంది. 2023 లో గంగా రెడ్డి పై కేసు నమోదు చేసిన ఎస్సై అదే ఎస్సై ప్రస్తుతం ఉండి కూడా పూర్వపు కేసు పై పూర్తి అవగాహన ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి పై కేసు పై కేసు నమోదు చేసి, జ్యుడీషియల్ కస్టడీ పంపించారు. అసలు ఏం జరుగుతోంది.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందా.. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఉందా. నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డీఎస్పీ, సీ ఐ, ఎస్సై కి దృష్టికి తీసుకెళ్లిన.. జగిత్యాలలో సంఘటన లను డీజిపి దృష్టికి తీసుకెళ్లాను.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాను.. జైలులో వ్యక్తి కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారు. రాయికల్ లో కాంగ్రెస్ కార్యకర్త పై దాడి చేసి, అతడి పైనే కేసు నమోదు చేశారు. అనాడు బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై దౌర్జన్యం కొనసాగుతోంది. రేవంత్ రెడ్డి ప్రాణ రక్షణ కోసం పోలీస్ స్టేషన్ కు వస్తె అరెస్ట్ చేస్తారా.. ఈ విషయాన్ని రాష్ట్ర డీ జీ పి, గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తాను...అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



### జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణలో

# రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

## జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్

**సిద్దిపేట అక్టోబర్ 6 (నినాదం):** జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణ లో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనది అన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు జోనల్ అధికారులకు చివరి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కావడానికి ఇంకా మూడు రోజుల సమయం మాత్రమే ఉందని నామినేషన్ల స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఎన్నికల రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ టర్నింగ్ అధికారులు నిర్వహించవలసిన బాధ్యతలు చాలా ముఖ్యమైనవి అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే రెండు విడుతలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈరోజు నిర్వహిస్తున్న ఈ చివరి విడత శిక్షణలో ఎలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకొని, రిటర్నింగ్ అధికారుల కరదీపికను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకుని నామినేషన్ల ప్రక్రియను మొదలుకొని కౌంటింగ్ వరకు ఏ చిన్న తప్పు కూడా జరగకుండా సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా మనమంతా స్టేట్ ఎలక్షన్ కమిషన్ కంట్రోల్లో పనిచేయాల్సి ఉంటది కాబట్టి వారి ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. నామినేషన్ల సందర్భంగా పోలింగ్ కేంద్రంలోకి అభ్యర్థితో కలిపి ముగ్గురు మాత్రమే రావడానికి అవకాశం ఉందని, ఒక వాహనం మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి పోలీస్ బందోబస్తును సరి చూసుకోవాలని అన్నారు. అలాగే ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నిబంధనలను తెలియజేయాలని సూచించారు. ఎన్నికలను సాఫ్ట్ గా నిర్వహించేందుకు నియమించిన నిఘా బృందాలతో సమన్వయం చేసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో రమేష్, డిపిఓ దేవకిదేవి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, అక్టోబర్ 6(నినాదం):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా రాజన్నను దర్శించుకున్నారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కు తో పాటు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. రద్దీ నేప థ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ ఈవో రమాదేవి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.



# పేదింటి వైష్ణవికి గోల్డ్ మెడల్

## హర్షం వ్యక్తం చేస్తున్న అజ్జకొల్లు గ్రామస్తులు

**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 6 (నినాదం):** యువత తలుచుకుంటే ఎంతటి సాహసానికైనా సిద్ధపడతారు.. పేద, ధనిక, ఆడ, మగ అనే భేదాలు లేకుండా కష్టపడితే సాధించలేనిది ఏమి ఉండదు. పేద కుటుంబానికి చెందిన యువతి ఇండియా స్థాయిలోనే పేరు తీసుకొచ్చింది. గ్రామస్థులు ఆ యువతి పేరు చెబుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మొదటి బంగారు పతకం అందుకొని అందరిచేత శెభాష్ అనిపించుకుంటుంది. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకోల్లు గ్రామానికి చెందిన కరిక పద్మ, నాగేష్ యాదవ్ దంపతుల కుమార్తె వైష్ణవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లాక్ రాజ్ ఛాంపియన్ ఫస్ట్ సీనియర్ సౌత్ జోన్ -2025 ఆంధ్రప్రదేశ్‌లో గోల్డ్ మెడల్ సాధించింది. పేదింటి బిడ్డ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్జకొల్లు గ్రామానికి చెందిన



వైష్ణవి గోల్డ్ మెడల్ సాధించడం పట్ల సోమవారం ఆమెను శాలువాలతో సన్మానించి అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సాయిబాబా, మాజీ సర్పంచ్ సత్యం, రాజిరెడ్డి, కుర్వ నరసింహ, మహేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు



# మహానటిలో ఏఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.

### చాలాకాలం తరవాత

# మళ్లీ తెర మీదకు సమంత

## మా ఇంటి బంగారంతో ఫ్యాన్స్ ముందుకు

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రోడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.



NINADAM CINEMA

# గృహిణి అని గర్వంగా చెప్పండి

## నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్

బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు.



అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.

### నాగశౌర్య కొత్త సినిమా

# బ్యాడ్ బాయ్ కార్తీక్

## టీజర్ విడుదల చేసిన మేకర్స్

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్‌ను రిలీజ్ చేసారు.





# ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ

## బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్

న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఆయన డెడికేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. మరోవైపు నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కి దసరా తర్వాత మరోసారి బ్లాక్‌బస్టర్ హిట్టు ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి.

